# లోకల్ గైడ్

జాతీయ దినపత్రిక

LOCAL NEWS GOBAL FOCUS

LGTV

తెలంగాణ www.localguidenews.com RNI No:APBIL/2013/50718 ఆంధ్రప్రదేశ్

ప్రచురణ : , తెలంగాణ | సంపుటి 12, | సంచిక 295, | పేజీలు -12 | ఆదివారం - 31 - ఆగష్టు - 2025 | వెల రూ.2/-

PUBILSHED FROM RANGAREDDY, HYDERABAD, circulated by Adilabad,Bhadradri Kothagudem,Hanumakonda. Jagtial,,Jangoan,Jayashankar Bhupalapally,Jogulamba Gadwal, Kamareddy,Karimnagar,Khammam, Kumuram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak ,Medchal Malkajgiri, Mulugu, Nagarkurnool,Nalgonda, Narayanpet, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal,




## క్లాస్‌గా కనిపించే మాస్ లీడర్
## అంటూ కొనియాడిన సీఎం

టీడీపీ నుంచి గోపీనాథ్ రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించారు..

నాకు ఆత్మీయుడు

ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మృతికి శాసనసభ సంతాపం

నివాళులర్పిస్తూ సీఎం రేవంత్ రెడ్డి భావోద్వేగ ప్రసంగం

హైదరాబాద్: దివంగత బీఆర్ఎస్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్‌కు తెలంగాణ శాసనసభ నివాళి అర్పించింది. జూబ్లీహిల్స్ శాసనసభ్యుడు గోపీనాథ్ మృతి పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంతాప తీర్మానం ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా పలువురు నేతలు గోపీనాథ్ తో తమకున్న అనుబంధాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతూ మాగంటి గోపీనాథ్‌తో మిగతా..2లో



## ఎస్‌సీవో సదస్సు కోసం చైనాలో అడుగుపెట్టిన ప్రధాని మోదీ

ఎస్‌సీవో శిఖరాగ్ర సదస్సు కోసం చైనాకు ప్రధాని మోదీ



2లో

టియాన్జిన్ నగరానికి చేరుకున్న భారత ప్రధాని

చైనా అధ్యక్షుడు జీ జిన్‌పింగ్‌తో ప్రత్యేకంగా భేటీ

రష్యా అధ్యక్షుడు పుతిన్‌తోనూ చర్చలు జరపనున్న మోదీ

అమెరికా సుంకాల నేపథ్యంలో పర్యటనకు పెరిగిన ప్రాధాన్యం

## చైనా ఎంబసీ ఆసక్తికర పోస్ట్..

మోదీ చైనా పర్యటనపై ఇటు రాజ్ నాథ్, అటు చైనా ఎంబసీ స్పందన



2లో

శాశ్వత మిత్రులు, శాశ్వత శత్రువులు ఉండరన్న రక్షణ మంత్రి

దేశానికి ఉపయోగపడే శాశ్వత ప్రయోజనాలే ముఖ్యమని వ్యాఖ్య

గణేశుడి ప్రతిమల చిత్రాలను పోస్ట్ చేసిన చైనా ఎంబసీ

# సురవరం సిద్ధాంతాలు
# ప్రజలకు అర్థమయ్యేలా చేస్తాం

తను నమ్మిన సిద్ధాంతాలను చివరి వరకు ఆచరించిన అవిశ్రాంత యోధుడు

★పేదల జీవితాలలో మార్పు రావాలని.. వారి కోసం నిరంతరం శ్రమించిన గొప్ప నాయకుడు సురవరం సుధాకర్‌రెడ్డి

★"మొదటితరంలో సురవరం ప్రతాపరెడ్డి, బూర్గుల రామకృష్ణారావు వంటి వారు పాలమూరు జిల్లాకు వన్నెతెచ్చారు

★రెండో తరంలో జైపాల్‌రెడ్డి, సురవరం సుధాకర్‌రెడ్డి వంటివారు రాజకీయాల్లో రాణించారు



హైదరాబాద్: పేదల జీవితాలలో మార్పు రావాలని.. వారి కోసం నిరంతరం శ్రమించిన గొప్ప నాయకుడు సురవరం సుధాకర్‌రెడ్డి అని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. తను నమ్మిన సిద్ధాంతాలను చివరి వరకు ఆచరించిన అవిశ్రాంత యోధుడని కొనియాడారు. సమాజంలో అనాగరికాలు రూపుమాపేలా ఆయన ఎన్నో చైతన్య కార్యక్రమాలు చేపట్టారన్నారు. రవీంద్రభారతిలో నిర్వహించిన సురవరం సుధాకర్‌రెడ్డి సంస్మరణ సభకు సీఎం హాజరయ్యారు. "మొదటితరంలో సురవరం ప్రతాపరెడ్డి, బూర్గుల రామకృష్ణారావు వంటి వారు పాలమూరు జిల్లాకు వన్నెతెచ్చారు. రెండో తరంలో జైపాల్‌రెడ్డి, సురవరం సుధాకర్‌రెడ్డి వంటివారు రాజకీయాల్లో రాణించారు. జైపాల్‌రెడ్డి దక్షిణ భారత్ నుంచి ఉత్తమ పార్లమెంటేరియన్‌గా ఎన్నికైన యంగెస్ట్ ఎంపీ. సురవరం సుధాకర్‌రెడ్డి గుర్తింపు, ఆయన సిద్ధాంతాలు ప్రజలకు అర్థమయ్యేలా చేస్తాం. ప్రజలకు సురవరం సుధాకర్‌రెడ్డి ఎప్పుడూ గుర్తుండేలా మంత్రివర్గంలో చర్చించి నిర్ణయం తీసుకుంటాం. రాజకీయం అంటేనే అధికారం అన్నట్టుగా కొందరు వ్యవహరిస్తున్నారు. అధికారంలో ఉంటాం కానీ, ప్రతిపక్షంగా ఉండలేమన్నట్టుగా వ్యవహరిస్తున్నారు. ఐదేళ్లు కూడా ప్రతిపక్షంగా మిగతా..2లో






2లో

## పీసీ ఘోష్ కాదు.. అది పీసీసీ ఘోష్ కమిషన్: కేటీఆర్

- ఎరువుల సంక్షోభంపై గన్ పార్క్ వద్ద బీఆర్ఎస్ నిరసన
- ప్రభుత్వంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర విమర్శలు
- కనీసం 15 రోజులపాటు అసెంబ్లీని నడపాలని డిమాండ్
- కాళేశ్వరం సహా అన్ని అంశాలపై చర్చకు సిద్ధమని ప్రకటన
- రైతుల సమస్యలను ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆరోపణ

## మిత్రులు, శత్రువులు శాశ్వతం కాదు..
## దేశ ప్రయోజనాలే ముఖ్యం: అమెరికాకు రాజ్‌నాథ్ కౌంటర్

అమెరికా సుంకాల బెదిరింపులపై రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఘాటు వ్యాఖ్యలు




2లో

అంతర్జాతీయ సంబంధాల్లో శాశ్వత మిత్రులు, శత్రువులు ఉండరన్న రాజ్‌నాథ్

దేశ ప్రయోజనాలే తమకు ముఖ్యమని స్పష్టీకరణ

రైతులు, వ్యాపారుల సంక్షేమం విషయంలో రాజీపడేది లేదని వెల్లడి



## బీహార్ తరహాలో ఇక్కడ కూడా ఓట్ల చోరీకి పాల్పడే అవకాశం ఉంది..

అప్రమత్తంగా ఉండాలి: స్టాలిన్

- కేంద్ర ఎన్నికల సంఘంపై సీఎం స్టాలిన్ తీవ్ర ఆరోపణలు
- ఓట్ల సవరణ పేరుతో చోరీకి పాల్పడే అవకాశం ఉందని వ్యాఖ్య
- బీహార్ తరహా పరిస్థితి రాకుండా చూడాలని పిలుపు

## విభిన్న ప్రతిభావంతుల సమస్యలను
## కేబినెట్ లో చర్చిస్తాం

విశాఖలో ఉప ముఖ్యమంత్రి పవన్‌ను కలిసిన దివ్యాంగులు

తమ సమస్యలపై వినతిపత్రం అందజేత

జీవో నంబర్ 2 సవరణ, వ్యక్తిగత రేషన్ కార్డుల మంజూరుపై విజ్ఞప్తి

సమస్యలను కేబినెట్‌లో చర్చిస్తానని పవన్ హామీ

ఆటో డ్రైవర్ల సమస్యలపైనా డిప్యూటీ సీఎంకు వినతి

స్త్రీ శక్తి పథకంతో తగ్గిన ఆదాయంపై ఆటో డ్రైవర్ల ఆవేదన



అమరావతి: ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, ప్రజా సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించారు. విశాఖపట్నం పర్యటనలో భాగంగా తనను కలిసిన విభిన్న ప్రతిభావంతులు, ఆటో డ్రైవర్ల నుంచి వినతులు స్వీకరించారు. వారి సమస్యలను మంత్రివర్గ సమావేశంలో చర్చించి, పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన భరోసా ఇచ్చారు. విశాఖలో విజువల్లీ ఛాలెంజ్డ్ యూత్ అసోసియేషన్ సభ్యులు ఉప ముఖ్యమంత్రి మిగతా..2లో



2లో

## పర్యాటకులకు చంద్రబాబు గుడ్ న్యూస్ వైజాగ్ తీరంలో డబుల్ డెక్కర్ సందడి..

- విశాఖ బీచ్ రోడ్డులో రెండు డబుల్ డెక్కర్ బస్సుల ప్రారంభం
- జెండా ఊపి బస్సులను ప్రారంభించిన ముఖ్యమంత్రి చంద్రబాబు
- రూ. 500 టికెట్ ధరను సగానికి తగ్గిస్తున్నట్లు ప్రకటన
- మిగిలిన మొత్తాన్ని ప్రభుత్వమే భరిస్తుందని వెల్లడి
- మంత్రులు, ఎమ్మెల్యేలతో కలిసి బస్సులో ప్రయాణించిన సీఎం
- మహిళలకు సురక్షిత నగరంగా విశాఖ ఎంపిక కావడంపై హర్షం

## తొక్కిసలాట బాధితులకు ఆర్సీబీ అండ..
## ఒక్కో కుటుంబానికి రూ. 25 లక్షల పరిహారం

చిన్నస్వామి స్టేడియం తొక్కిసలాట ఘటనలో 11 మంది మృతి



2లో

బాధిత కుటుంబాలకు రూ. 25 లక్షల చొప్పున ఆర్థిక సాయం

విషాదం జరిగిన మూడు నెలల తర్వాత ఆర్సీబీ ప్రకటన

యాజమాన్యం ఆలస్యంపై వెల్లువెత్తిన తీవ్ర విమర్శలు

## ముగ్గురు పిల్లలంటూ మహిళలపై భారం మోపొద్దు..
## భాగవత్‌పై ఒవైసీ ఫైర్

ఇది మహిళలపై భారం మోపడమేనని తీవ్ర విమర్శ



2లో

ప్రజల వ్యక్తిగత జీవితాల్లో జోక్యమెందుకని నిలదీత

మోదీ ప్రభుత్వంలో ముస్లింలపై శత్రుత్వం స్థిరపడిందని ఆరోపణ

జనాభా పెరుగుదలపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఫైర్

# వెంకన్నపై భారం వేసి
# బుల్లెట్‌లా దూసుకెళతా

★కుప్పం నియోజకవర్గానికి చేరిన కృష్ణా జలాలు.. పరమసముద్రం వద్ద జలహారతి

★రాయలసీమను రత్నాల సీమగా మార్చే బాధ్యత తనదేనని చంద్రబాబు స్పష్టీకరణ

★వైసీపీ హయాంలో ప్రాజెక్టులపై కేవలం రూ. 2 వేల కోట్లే ఖర్చు చేశారని విమర్శ

★వచ్చే ఏడాదికల్లా చిత్తూరుకు కూడా హంద్రీనీవా నీళ్లు అందిస్తామని హామీ



అమరావతి: పవిత్రమైన సంకల్పంతో ఏ పని మొదలుపెట్టినా విజయం తథ్యమని, ఆ తిరుమల వెంకన్నపై పూర్తి భారం వేసి రాష్ట్రాభివృద్ధి కోసం బుల్లెట్‌లా ముందుకు దూసుకెళతానని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు ధీమా వ్యక్తం చేశారు. కరవుతో అల్లాడే రాయలసీమను రతనాల సీమగా మార్చే పూర్తి బాధ్యత తనదేనని ఆయన ఉద్ఘాటించారు. చిత్తూరు జిల్లా కుప్పం నియోజకవర్గంలోని పరమసముద్రం వద్దకు కృష్ణా జలాలు చేరుకున్న చారిత్రక సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి ముందు ఆయన కృష్ణా నదికి జలహారతి ఇచ్చి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సభలో చంద్రబాబు మిగతా..2లో

## జపాన్ ప్రధాని షిగెరు ఇషిబాతో కలిసి బుల్లెట్ ట్రైన్‌లో ప్రయాణించిన మోదీ

బుల్లెట్ ట్రైన్‌లో సెండాయ్ నగరానికి ప్రయాణించిన ఇరువురు నేతలు



2లో

★సెండాయ్ నగరంలో ప్రధాని మోదీకి ఘన స్వాగతం పలికిన ప్రవాస భారతీయులు

★భారత రాష్ట్రాలు, జపాన్ ప్రిఫెక్చర్ల మధ్య సహకారానికి ప్రత్యేక చొరవ

★16 మంది జపాన్ గవర్నర్లతో టోక్యోలో ప్రధాని మోదీ సమావేశం

## తొక్కిసలాట బాధితులకు ఆర్సీబీ అండ..
# ఒక్కో కుటుంబానికి రూ. 25 లక్షల పరిహారం

ఢిల్లీ: ఐపీఎల్ 2025 టైటిల్ గెలిచిన సంబరాల్లో జరిగిన ఘోర విషాదంపై దాదాపు మూడు నెలల మౌనం తర్వాత రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్సీబీ) యాజమాన్యం ఎట్టకేలకు స్పందించింది. తీవ్ర విమర్శల నేపథ్యంలో తొక్కిసలాటలో ప్రాణాలు కోల్పోయిన 11 మంది అభిమానుల కుటుంబాలకు అండగా నిలుస్తున్నట్లు ప్రకటించింది. ఒక్కో కుటుంబానికి రూ. 25 లక్షల చొప్పున ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు శనివారం అధికారికంగా వెల్లడించింది. ఈ మేరకు 'ఆర్సీబీ కేర్స్' అనే కొత్త కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నట్లు సోషల్ మీడియాలో ఒక పోస్ట్ ద్వారా తెలిపింది. "జూన్ 4న మా హృదయాలు ముక్కలయ్యాయి. మా ఆర్సీబీ కుటుంబంలోని 11 మంది సభ్యులను కోల్పోయాం. వారి లేని లోటును ఏ సాయమూ పూడ్చలేదు. కానీ ఒక తొలి అడుగుగా, వారి కుటుంబాలకు రూ. 25 లక్షల చొప్పున అందిస్తున్నాం. ఇది కేవలం ఆర్థిక సాయం మాత్రమే కాదు. కరుణ, ఐక్యత, నిరంతర సంరక్షణకు ఇదొక వాగ్దానం" అని ఆర్సీబీ యాజమాన్యం పేర్కొంది. జూన్ 3న అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియంలో పంజాబ్ కింగ్స్‌పై ఆర్సీబీ విజయం సాధించి తొలిసారి ఐపీఎల్ టైటిల్ కైవసం చేసుకుంది. అయితే, ఆ విజయం తెచ్చిన ఆనందం 24 గంటలు కూడా నిలవలేదు. జూన్ 4న బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియం వెలుపల ఏర్పాటు చేసిన విజయోత్సవ వేడుకల్లో తీవ్ర గందరగోళం చోటుచేసుకుంది. అభిమానులు భారీ సంఖ్యలో తరలిరావడంతో జరిగిన తొక్కిసలాటలో 11 మంది మరణించగా, 50 మందికి పైగా గాయపడ్డారు. ఈ విషాదం జరిగి 84 రోజులు గడిచిపోయినా ఆర్సీబీ యాజమాన్యం స్పందించకపోవడంపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తాయి. ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేకత, పలు ఫిర్యాదులు, అరెస్టుల తర్వాత ఇప్పుడు ఈ ఆర్థిక సాయం ప్రకటించడాన్ని చాలామంది ఆలస్యంగా జరిగిన నష్ట నివారణ చర్యగానే చూస్తున్నారు. ఈ దుర్ఘటనకు యాజమాన్యం భద్రతా లోపాలే కారణమని కర్ణాటక ప్రభుత్వం కూడా ఆరోపించింది. ఘటన జరిగిన వెంటనే ఒక చిన్న సంతాప సందేశం ఇచ్చి చేతులు దులుపుకున్న ఆర్సీబీ, ఇన్ని రోజులు మౌనంగా ఉండటం అభిమానులను తీవ్ర నిరాశకు గురిచేసింది. గాయపడిన వారికి కూడా తమవంతు మద్దతు అందిస్తామని ఫ్రాంచైజీ హామీ ఇచ్చింది.

## ముగ్గురు పిల్లలంటూ మహిళలపై
# భారం మోపొద్దు.. భాగవత్‌పై ఒవైసీ ఫైర్

హైదరాబాద్: ముగ్గురు పిల్లలను కనాలంటూ ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భాగవత్ చేసిన వ్యాఖ్యలపై ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీ తీవ్రంగా స్పందించారు. ఈ సూచన భారతీయ మహిళలపై అనవసర భారం మోపడమేనని, ప్రజల వ్యక్తిగత జీవితాల గురించి మాట్లాడటానికి మీరెవరని భాగవత్‌ను ఆయన సూటిగా ప్రశ్నించారు. దారుసలాంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. కుటుంబంలో ముగ్గురు పిల్లలుంటే వారి మధ్య అనుబంధాలు బలపడతాయన్న మోహన్ భాగవత్ మాటల్లో ద్వంద్వార్థాలున్నాయని అసదుద్దీన్ ఆరోపించారు. "భారతీయ మహిళలపై ముగ్గురు పిల్లల భారాన్ని ఎందుకు మోపాలని చూస్తున్నారు?" అని ఆయన నిలదీశారు. ప్రధాని నరేంద్ర మోదీ పాలనలో దేశంలో ముస్లింలపై శత్రుత్వం స్థిరపడిపోయిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్ఎస్ఎస్, దాని అనుబంధ సంస్థలు మైనారిటీలను లక్ష్యంగా చేసుకుని జనాభా పెరుగుదలపై నిరంతరం తప్పుడు సమాచారాన్ని ప్రచారం చేస్తున్నాయని ఒవైసీ మండిపడ్డారు. వాస్తవాలు అందుకు పూర్తి భిన్నంగా ఉన్నాయని స్పష్టం చేశారు. 2011 జనాభా లెక్కలనే ఇందుకు ఉదాహరణగా చూపుతూ దేశ జనాభాలో హిందువులు 80 శాతం ఉండగా, ముస్లింలు కేవలం 14.23 శాతం మాత్రమే ఉన్నారని ఆయన గుర్తుచేశారు. ప్రజల వ్యక్తిగత, కుటుంబ జీవితాల్లో జోక్యం చేసుకునే హక్కు ఎవరికీ లేదని ఆయన తేల్చిచెప్పారు.

# పర్యాటకులకు చంద్రబాబు గుడ్ న్యూస్
# వైజాగ్ తీరంలో డబుల్ డెక్కర్ సందడి..

విశాఖ: పర్యాటక కేంద్రమైన విశాఖపట్నంలో సందర్శకులకు సరికొత్త అనుభూతిని అందించేందుకు 'హాప్ ఆన్ హాప్ ఆఫ్' డబుల్ డెక్కర్ బస్సులు అందుబాటులోకి వచ్చాయి. బీచ్ రోడ్డులో ఏర్పాటు చేసిన ఈ రెండు బస్సులను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిన్న జెండా ఊపి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా పర్యాటకులకు ఆయన ఓ శుభవార్త అందించారు. బస్సు టికెట్ ధరను అక్కడికక్కడే సగానికి తగ్గిస్తున్నట్లు ప్రకటించి అందరినీ ఆశ్చర్యపరిచారు. పర్యాటక శాఖ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో 24 గంటల పాటు ప్రయాణించేందుకు వీలుగా టికెట్ ధరను అధికారులు రూ. 500గా నిర్ణయించారు. ఈ విషయం తెలుసుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు వెంటనే స్పందిస్తూ పర్యాటకులపై భారం తగ్గించే ఉద్దేశంతో ధరను సగానికి తగ్గిస్తున్నట్లు వెల్లడించారు. మిగిలిన సగం మొత్తాన్ని ప్రభుత్వమే భరిస్తుందని స్పష్టం చేశారు. దీంతో పర్యాటకులు కేవలం రూ. 250తో రోజంతా డబుల్ డెక్కర్ బస్సులో ప్రయాణించవచ్చు. అనంతరం చంద్రబాబు మాట్లాడుతూ.. 'నారి' సర్వేలో మహిళలకు అత్యంత సురక్షిత నగరంగా విశాఖ ఎంపిక కావడం సంతోషకరమని అన్నారు. కార్యక్రమం ముగిసిన తర్వాత మంత్రులు కందుల దుర్గేష్, అనిత, డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి, ఎంపీ శ్రీభరత్, ఎమ్మెల్యేలు పల్లా శ్రీనివాసరావు, వెలగపూడి రామకృష్ణబాబు, విష్ణుకుమార్ రాజు, కలెక్టర్ హరేంధిర ప్రసాద్‌తో కలిసి ఆయన బస్సులో పార్క్ హోటల్ వరకు ప్రయాణించారు. ప్రయాణంలో దారిపొడవునా ప్రజలకు చంద్రబాబు అభివాదం చేస్తూ కొందరిని తన పక్కన కూర్చోబెట్టుకుని ఆప్యాయంగా ముచ్చటించారు.

## జపాన్ ప్రధాని షిగెరు ఇషిబాతో కలిసి
## బుల్లెట్ ట్రైన్‌లో ప్రయాణించిన మోదీ

ఢిల్లీ: భారత ప్రధాని నరేంద్ర మోదీ తన జపాన్ పర్యటనలో భాగంగా శనివారం ఆ దేశ ప్రధాని షిగెరు ఇషిబాతో కలిసి ప్రఖ్యాత షింకన్‌సెన్ (బుల్లెట్ ట్రైన్)లో ప్రయాణించారు. ఇరువురు నేతలు సెండాయ్ నగరానికి చేరుకున్నారు. ఈ ప్రయాణానికి సంబంధించిన ఫొటోలను మోదీ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ఎక్స్'లో పంచుకున్నారు. సెండాయ్‌కు చేరుకున్న మోదీకి అక్కడి ప్రవాస భారతీయులు, స్థానికులు "మోదీ-సాన్, స్వాగతం!" అంటూ నినాదాలు చేస్తూ ఘన స్వాగతం పలికారు. జపాన్‌తో సంబంధాలను కేవలం జాతీయ స్థాయిలోనే కాకుండా, ప్రాంతీయ స్థాయికి కూడా విస్తరించే లక్ష్యంతో ప్రధాని మోదీ కీలక అడుగులు వేశారు. పర్యటనలో భాగంగా ఆయన టోక్యోలోని 16 జపాన్ ప్రిఫెక్చర్ల (రాష్ట్రాలు) గవర్నర్లతో సమావేశమయ్యారు. భారత్-జపాన్ స్నేహంలో రాష్ట్రాలు, ప్రిఫెక్చర్ల మధ్య సహకారం ఒక ముఖ్యమైన స్తంభం వంటిదని ఈ సందర్భంగా మోదీ అన్నారు. దీని కోసం 15వ భారత్-జపాన్ శిఖరాగ్ర సదస్సులో భాగంగా "రాష్ట్ర-ప్రిఫెక్చర్ భాగస్వామ్య కార్యక్రమాన్ని" ప్రారంభించినట్లు తెలిపారు. ఈ కొత్త కార్యక్రమం ద్వారా భారత రాష్ట్రాలు, జపాన్ ప్రిఫెక్చర్లు నేరుగా కలిసి పనిచేసేందుకు వీలు కలుగుతుంది. వాణిజ్యం, పెట్టుబడులు, నైపుణ్యాభివృద్ధి, స్టార్టప్‌లు, చిన్న, మధ్య తరహా పరిశ్రమలు వంటి రంగాల్లో కలిసి పనిచేయడానికి అపారమైన అవకాశాలు ఉన్నాయని ప్రధాని మోదీ వివరించారు. ముఖ్యంగా స్టార్టప్‌లు, టెక్నాలజీ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) వంటి ఆధునిక రంగాల్లో ఈ భాగస్వామ్యం ఇరు దేశాలకు ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందని ఆయన పేర్కొన్నారు. ఈ పర్యటనలో భాగంగా భారత్, జపాన్ మధ్య ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), డిజిటల్ పార్ట్‌నర్‌షిప్ 2.0 వంటి కీలక రంగాల్లోనూ అవగాహన ఒప్పందాలు కుదిరాయి. ఈ ఒప్పందాలు టెక్నాలజీ, వ్యాపార రంగాల్లో ఇరు దేశాల మధ్య సహకారాన్ని మరింత బలోపేతం చేయనున్నాయి.

## క్లాస్‌గా కనిపించే మాస్ లీడర్
# అంటూ కొనియాడిన సీఎం

మొదటి పేజి తరువాయి

ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతూ మాగంటి గోపీనాథ్‌తో తనకున్న వ్యక్తిగత అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు. "రాజకీయంగా మా పార్టీలు వేరైనా, గోపీనాథ్ నాకు మంచి మిత్రుడు. ఆయన చూడటానికి చాలా క్లాస్‌గా కనిపించినా, జూబ్లీహిల్స్ నియోజకవర్గానికి ఆయనో అసలైన మాస్ లీడర్" అని సీఎం కొనియాడారు. వరుసగా మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన నేతగా ఆయనకు ప్రత్యేక గుర్తింపు ఉందని అన్నారు. ఆయన మరణం కుటుంబానికి తీరని లోటని, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. గోపీనాథ్ రాజకీయ, సినీ ప్రస్థానాన్ని రేవంత్ రెడ్డి సభకు వివరించారు. విద్యార్థి దశ నుంచే చురుగ్గా ఉన్న ఆయన, 1983లో తెలుగుదేశం పార్టీతో రాజకీయాల్లోకి వచ్చారని తెలిపారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 1985 నుంచి 1992 వరకు తెలుగు యువత అధ్యక్షుడిగా, హుడా డైరెక్టర్‌గా, జిల్లా వినియోగదారుల ఫోరం సభ్యుడిగా పలు పదవులు చేపట్టారని గుర్తుచేశారు. ఎన్టీఆర్‌కు వీరాభిమాని అయిన మాగంటి, సినీ రంగంలో నిర్మాతగా కూడా రాణించారని పేర్కొన్నారు. 'పాతబస్తీ', 'రవన్న', 'భద్రాద్రి రాముడు', 'నా స్టైలే వేరు' వంటి నాలుగు చిత్రాలను ఆయన నిర్మించారని వెల్లడించారు. మరోవైపు శాసనమండలిలో మంత్రి శ్రీధర్ బాబు, మాజీ ఎమ్మెల్సీ మాగం రంగారెడ్డి మృతి పట్ల సంతాప తీర్మానాన్ని ప్రవేశపెట్టి నివాళులర్పించారు. అనంతరం అసెంబ్లీని స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, మండలిని చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి రేపటికి వాయిదా వేస్తున్నట్లు ప్రకటించారు.

## విభిన్న ప్రతిభావంతుల సమస్యలను
# కేబినెట్ లో చర్చిస్తాం

మొదటి పేజి తరువాయి

విశాఖలో విజువల్లీ ఛాలెంజ్డ్ యూత్ అసోసియేషన్ సభ్యులు ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌ను కలిసి తమ ఇబ్బందులను విన్నవించారు. ప్రభుత్వం జారీ చేసిన జీవో నంబర్ 2ను సవరించి, రోస్టర్ పాయింట్ 6ను జనరల్ కేటగిరీకి మార్చాలని కోరారు. ఈ మార్పు వల్ల, అర్హులైన అంధ పురుష అభ్యర్థులకు కూడా ఉద్యోగావకాశాల్లో మేలు జరుగుతుందని వారు వివరించారు. దీనితో పాటు, విభిన్న ప్రతిభావంతులకు వ్యక్తిగత రేషన్ కార్డులు మంజూరు చేస్తే ప్రభుత్వ సంక్షేమ పథకాలు సక్రమంగా అందుతాయని విజ్ఞప్తి చేశారు. సామాజిక పింఛన్ల పంపిణీలో ఎదురవుతున్న సమస్యలను కూడా వారు పవన్ దృష్టికి తీసుకెళ్లారు. వారి సమస్యలను ఓపికగా విన్న పవన్, ఈ అంశాలన్నింటినీ కేబినెట్ సమావేశంలో ప్రస్తావించి, పరిష్కార దిశగా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. అదేవిధంగా, విశాఖపట్నానికి చెందిన పలువురు ఆటో డ్రైవర్లు కూడా వినతి పత్రం సమర్పించారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న 'స్త్రీ శక్తి' పథకం వల్ల ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం కల్పించడంతో తమ ఆదాయం గణనీయంగా తగ్గిపోయిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై స్పందించిన పవన్ కల్యాణ్, 'స్త్రీ శక్తి' పథకం అనేది సూపర్ సిక్స్ హామీలలో భాగమని, మహిళలకు ఆర్థికంగా అండగా నిలవాలన్నదే ప్రభుత్వ ఉద్దేశమని స్పష్టం చేశారు. అయితే, ఆటో డ్రైవర్లు ప్రత్యామ్నాయ ఆదాయ మార్గాలు పెంచుకునే అంశాన్ని, వారు ప్రస్తావించిన ఇతర సమస్యలను కూడా మంత్రివర్గం దృష్టికి తీసుకువెళతానని తెలిపారు.

# వెంకన్నపై భారం వేసి
# బుల్లెట్‌లా దూసుకెళతా

మొదటి పేజి తరువాయి

కృష్ణా నదికి జలహారతి ఇచ్చి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సభలో చంద్రబాబు మాట్లాడుతూ, "ఈ జలాలతో కుప్పానికి రెండేళ్ల ముందే కృష్ణా పుష్కరాలు వచ్చాయి. ఒకప్పుడు కరవు వస్తే పశువుల దాహం తీర్చడానికి రైళ్లలో నీళ్లు తెప్పించుకున్న దుస్థితి నుంచి, ఇవాళ 738 కిలోమీటర్ల దూరం నుంచి కృష్ణా జలాలను ఇక్కడికి తీసుకురాగలిగాం. ఇది తెలుగుదేశం ప్రభుత్వ ఘనత. మల్యాల నుంచి 27 లిఫ్ట్ ఇరిగేషన్ల ద్వారా నీటిని తరలించి అసాధ్యాన్ని సుసాధ్యం చేశాం. పలమనేరు, కుప్పం నియోజకవర్గాల్లోని 110 చెరువులను నింపే అవకాశం ఇప్పుడు కలిగింది" అని వివరించారు. రాష్ట్రంలోని ప్రతి ఎకరాకు సాగునీరు అందించగలిగితే తన జన్మ సార్థకమవుతుందని ఆయన భావోద్వేగంగా అన్నారు. గత వైసీపీ ప్రభుత్వంపై చంద్రబాబు తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. "2014-19 మధ్య కాలంలో రాయలసీమ ప్రాజెక్టుల కోసం మేము రూ.12,500 కోట్లు ఖర్చు చేస్తే, వైసీపీ ఐదేళ్ల పాలనలో కేవలం రూ.2 వేల కోట్లతో సరిపెట్టింది. వాళ్లు అసత్యాలు చెప్పడంలో దిట్టలు. గేట్లతో సెట్టింగ్‌లు చేసి నీళ్లు తెచ్చినట్లు నాటకాలాడటం తప్ప చేసిందేమీ లేదు. మేము కష్టపడి నీళ్లు తీసుకొస్తే ఇప్పుడు జీర్ణించుకోలేకపోతున్నారు" అని మండిపడ్డారు. మంచి పనులను అడ్డుకోవడమే పనిగా పెట్టుకున్న వైసీపీ ఒక విషవృక్షంగా మారిందని, దమ్ముంటే అభివృద్ధి, సంక్షేమంలో పోటీ పడాలని సవాల్ విసిరారు. భవిష్యత్ ప్రణాళికలను వివరిస్తూ, హంద్రీనీవా ఫేజ్-1, ఫేజ్-2 ప్రాజెక్టుల ద్వారా 6 లక్షల ఎకరాలకు సాగునీరు, 33 లక్షల మందికి తాగునీరు అందించడంతో పాటు పరిశ్రమలకు కూడా నీళ్లు ఇస్తామని తెలిపారు. "ఇప్పుడు కుప్పానికి నీళు వచ్చాయి. రాబోయే ఏడాది కాలంలోగా హంద్రీనీవా ద్వారా చిత్తూరుకు కూడా నీళ్లు ఇచ్చే బాధ్యత నేను తీసుకుంటున్నాను" అని హామీ ఇచ్చారు. పోలవరం-బనకచర్ల అనుసంధానం పూర్తి చేసి, వంశధార నుంచి పెన్నా నది వరకు నదులను అనుసంధానిస్తే రాష్ట్రంలో కరవు అనే మాటే వినిపించదని స్పష్టం చేశారు. నీళ్లు లేని పరిస్థితి వస్తేనే నీటి విలువ తెలుస్తుందని, భూమిని కూడా ఒక జలాశయంగా మార్చడం ఎంతో ముఖ్యమని ఆయన అభిప్రాయపడ్డారు. నదుల అనుసంధానం ప్రయోజనాలను తెలంగాణ నేతలు కూడా గ్రహించాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు.

## గత ప్రభుత్వంలో లేని పీపీటీ సంప్రదాయం..
## ఇప్పుడెందుకు?: భట్టి విక్రమార్క

హైదరాబాద్: ప్రతిపక్షాలకు అసెంబ్లీలో పవర్ పాయింట్ ప్రజంటేషన్(పీపీటీ) ఇచ్చే సంప్రదాయం లేదని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. భారత రాష్ట్ర సమితి హయాంలో తాము పీపీటీకి అవకాశం ఇవ్వాలని లేఖ ఇచ్చినట్లు గుర్తుచేశారు. అప్పుడు తమకు ఎందుకు అవకాశం ఇవ్వలేదని ప్రశ్నించారు. అప్పుడు లేని సంప్రదాయం ఇప్పుడు ఎలా ఉంటుందన్నారు. ప్రభుత్వం రూ.6,500 కోట్ల వడ్డీ కట్టట్లేదనే భారత రాష్ట్ర సమితి వాదన సరికాదని పేర్కొన్నారు. మరి వడ్డీలు ఆ పార్టీ నేతలు కడుతున్నారా అని ప్రశ్నించారు. మరోవైపు శాసనసభలో కాళేశ్వరంపై పీపీటీకి అవకాశం ఇవ్వాలని భారత రాష్ట్ర సమితి నేతలు డిమాండ్ చేస్తున్నారు

## ఎస్సీవో సదస్సు కోసం చైనాలో
# అడుగుపెట్టిన ప్రధాని మోదీ

ఢిల్లీ: అమెరికాతో వాణిజ్య సంబంధాలు కాస్త బెడిసికొట్టిన కీలక తరుణంలో, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చైనా పర్యటనకు వెళ్లారు. షాంఘై సహకార సంస్థ (ఎస్సీవో) శిఖరాగ్ర సదస్సులో పాల్గొనేందుకు ఆయన శనివారం చైనాలోని టియాన్జిన్ నగరానికి చేరుకున్నారు. ఏడేళ్ల విరామం తర్వాత చైనాలో అడుగుపెట్టిన ప్రధాని మోదీకి అక్కడి ప్రభుత్వం ఘన స్వాగతం పలికింది. ఇటీవల భారత్‌పై అమెరికా 50 శాతం మేర వాణిజ్య సుంకాలను విధించిన సంగతి తెలిసిందే. ముఖ్యంగా రష్యా నుంచి ముడి చమురు కొనుగోలు చేస్తున్నందుకు గానూ ఇందులో 25 శాతం సుంకాన్ని విధించింది. ఈ పరిణామాల నేపథ్యంలో మోదీ చైనా పర్యటనకు అంతర్జాతీయంగా ప్రాధాన్యం ఏర్పడింది. ప్రపంచ దేశాలన్నీ ఈ పర్యటనను ఆసక్తిగా గమనిస్తున్నాయి. చైనా అధ్యక్షుడు జీ జిన్‌పింగ్ ప్రత్యేక ఆహ్వానం మేరకు మోదీ ఈ పర్యటన చేపట్టారు. సదస్సు సందర్భంగా ఆయన జీ జిన్‌పింగ్‌తో పాటు, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌తోనూ విడిగా సమావేశం కానున్నారు. ఇతర దేశాల నేతలతోనూ ప్రధాని చర్చలు జరిపే అవకాశం ఉంది. జపాన్ పర్యటనను ముగించుకున్న వెంటనే ప్రధాని మోదీ నేరుగా చైనాకు బయల్దేరి వెళ్లారు.

## మిత్రులు, శత్రువులు శాశ్వతం కాదు..
## దేశ ప్రయోజనాలే ముఖ్యం: అమెరికాకు రాజ్‌నాథ్ కౌంటర్

ఢిల్లీ: అంతర్జాతీయ సంబంధాలలో శాశ్వత మిత్రులు గానీ, శాశ్వత శత్రువులు గానీ ఉండరని, కేవలం దేశ శాశ్వత ప్రయోజనాలు మాత్రమే ఉంటాయని కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ స్పష్టం చేశారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సుంకాల పెంపు బెదిరింపుల నేపథ్యంలో ఆయన చేసిన ఈ వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. ఎంతటి ఒత్తిడి ఎదురైనా దేశ ప్రజలు, రైతుల ప్రయోజనాల విషయంలో వెనక్కి తగ్గే ప్రసక్తే లేదని ఆయన తేల్చిచెప్పారు. శనివారం జరిగిన ఎన్డీటీవీ డిఫెన్స్ సమ్మిట్ 2025లో రాజ్‌నాథ్ సింగ్ ప్రసంగించారు. రష్యా నుంచి ముడి చమురు దిగుమతులు ఆపాలంటూ, ట్రంప్ భారతీయ వస్తువులపై 50 శాతం సుంకాన్ని విధిస్తూ ఇటీవల హెచ్చరించిన విషయం తెలిసిందే. ఈ బెదిరింపులను ఉద్దేశించి రాజ్‌నాథ్ పరోక్షంగా స్పందించారు. "ప్రపంచం వేగంగా మారుతోంది. అభివృద్ధి చెందిన దేశాలు కూడా రక్షణాత్మక విధానాలను అనుసరిస్తున్నాయి. వాణిజ్య, సుంకాల యుద్ధం తీవ్రమవుతోంది" అని ఆయన అన్నారు. ఈ పరిస్థితుల్లో భారత్ తన సొంత ప్రయోజనాలకు కట్టుబడి ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. "మా దేశ రైతులు, చిన్న వ్యాపారులు, పౌరుల ప్రయోజనాలే మాకు ప్రథమ ప్రాధాన్యం. వారి సంక్షేమం విషయంలో ఎలాంటి పరిస్థితుల్లోనూ రాజీపడబోం. మాపై ఎంత ఒత్తిడి పెంచినా మా విధానాలు మారవు" అని రాజ్‌నాథ్ సింగ్ తెలిపారు. ఒత్తిళ్లు పెరిగేకొద్దీ భారత్ మరింత బలపడుతుందని, ఆత్మనిర్భరత లక్ష్యంతో ముందుకు సాగుతుందని ఆయన పేర్కొన్నారు. తమ సిద్ధాంతాలు, నైతిక విలువల విషయంలో ప్రధాని మోదీ ఎన్నడూ రాజీపడరని ఆయన గుర్తుచేశారు. భారత్ ఎవరినీ శత్రువుగా చూడదని, కానీ దేశ ప్రయోజనాలకు ఎవరు అడ్డువచ్చినా ఉపేక్షించేది లేదని ఆయన పరోక్షంగా హెచ్చరించారు.

# చైనా ఎంబసీ ఆసక్తికర పోస్ట్..

ఢిల్లీ: భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ చైనాలో పర్యటించనున్న విషయం తెలిసిందే. ఈ పర్యటనపై ఇరు దేశాల్లో ఆసక్తి నెలకొనగా.. భారత రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్ కీలక వ్యాఖ్యలు చేశారు. దేశాల మధ్య శాశ్వత శత్రుత్వం ఉండదని చెప్పారు. దేశ ప్రయోజనాలే శాశ్వతమని స్పష్టం చేశారు. 'శాశ్వత మిత్రులు కానీ, శత్రువులు కానీ ఉండరు. దేశాల మధ్య శాశ్వత శత్రుత్వం ఉండదు. కేవలం ఆ దేశానికి ఉపయోగపడే శాశ్వత ప్రయోజనాలే ఉంటాయి' అని ఆయన వ్యాఖ్యానించారు. ఓ జాతీయ మీడియా సదస్సులో పాల్గొన్న రక్షణ మంత్రి ఈ వ్యాఖ్యలు చేశారు.

చైనా ఎంబసీ ఆసక్తికర పోస్ట్..

తమ దేశంలో మోదీ పర్యటన నేపథ్యంలో చైనా ఎంబసీ సోషల్ మీడియాలో చేసిన పోస్ట్ వైరల్ గా మారింది. భారత్, చైనాల మధ్య సాంస్కృతిక సంబంధాలను చాటిచెప్పే చిత్రాన్ని పోస్ట్ చేసింది. 'టాంగ్ రాజవంశం కాలంలో, మొగావో గుహలలో కనిపించిన గణేశుడి ప్రతిమలు ఇవి. శతాబ్దాల కాలం నుంచే ఇరుదేశాల మధ్య సాంస్కృతిక సంబంధాలు ఉన్నాయనే దానికి ఇదొక అందమైన ప్రతీక' అని ఆ ఫొటోకు క్యాప్షన్ జత చేసింది.

## పీసీ ఘోష్ కాదు.. అది పీసీసీ ఘోష్ కమిషన్: కేటీఆర్

హైదరాబాద్: రాష్ట్రంలో ఎరువుల కొరత తీవ్రంగా ఉందని ఆరోపిస్తూ భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) గన్‌పార్క్ వద్ద నిరసనకు దిగింది. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నేతృత్వంలో ఎమ్మెల్యేలు ఖాళీ యూరియా బస్తాలతో అమరవీరుల స్థూపం వద్ద తమ నిరసనను తెలియజేశారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ, ప్రభుత్వం కనీసం 15 రోజుల పాటు శాసనసభ సమావేశాలు నిర్వహించాలని, ఏ అంశంపైనైనా చర్చకు తాము సిద్ధంగా ఉన్నామని సవాల్ విసిరారు. ప్రభుత్వం సభను ఏకపక్షంగా నడిపించాలని చూస్తోందని, రైతుల సమస్యలపై చర్చ జరపకుండా తప్పించుకుంటోందని కేటీఆర్ ఆరోపించారు. "గత 10 ఏళ్లలో కేసీఆర్ పాలనలో ఎన్నడూ ఎరువుల కొరత రాలేదు. రైతులు క్యూ లైన్లలో నిలబడాల్సిన దుస్థితి లేదు. కానీ కాంగ్రెస్ అధికారంలోకి రాగానే రైతులు చెప్పులను, ఆధార్ కార్డులను లైన్లలో పెట్టే పరిస్థితి ఎందుకొచ్చింది?" అని ఆయన ప్రశ్నించారు. పండుగ రోజున కూడా రైతులు వర్షంలో తడుస్తూ ఎరువుల కోసం ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వ్యవసాయ సంక్షోభం, పంట నష్టపోయిన రైతుల సమస్యలపై అసెంబ్లీలో సుదీర్ఘంగా చర్చించాలని ఆయన డిమాండ్ చేశారు. "రాష్ట్రంలో 600 మందికి పైగా రైతులు ఆత్మహత్య చేసుకున్నారు. 75 లక్షల మంది రైతులు ఇబ్బందుల్లో ఉన్నారు. ఆరు గ్యారెంటీల నుంచి 420 హామీల అమలు వైఫల్యం వరకు అన్నింటిపై చర్చిద్దాం" అని కేటీఆర్ స్పష్టం చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించి పీసీ ఘోష్ కమిషన్‌పై స్పందిస్తూ, "అది పీసీ ఘోష్ కమిషన్ కాదు, కాంగ్రెస్ పార్టీ వేసుకున్న పీసీసీ ఘోష్ కమిషన్" అని కేటీఆర్ ఎద్దేవా చేశారు. ఆ కమిషన్ విషయంలోనూ కాంగ్రెస్ పార్టీకి సమాధానం చెప్పడానికి తాము సిద్ధంగా ఉన్నామని తెలిపారు. అసమ్మతి ఎమ్మెల్యేల అంశంపై స్పీకర్ నిర్ణయం కోసం ఎదురుచూస్తున్నామని ఆయన పేర్కొన్నారు. ప్రజల సమస్యలపై చర్చించేందుకు అసెంబ్లీ వేదిక కావాలని, అందుకు అనుగుణంగా సమావేశాల సమయాన్ని పెంచాలని కేటీఆర్ డిమాండ్ చేశారు.

# బీహార్ తరహాలో ఇక్కడ కూడా ఓట్ల చోరీకి పాల్పడే అవకాశం ఉంది..
## అప్రమత్తంగా ఉండాలి: స్టాలిన్

తమిళనాడు : తమిళనాడు ముఖ్యమంత్రి, డీఎంకే అధినేత స్టాలిన్ కేంద్ర ఎన్నికల సంఘంపై సంచలన ఆరోపణలు చేశారు. 'ప్రత్యేక సమగ్ర సవరణ' (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) పేరుతో రాష్ట్రంలో ఓట్లను అక్రమంగా తొలగించే కుట్ర జరగవచ్చని ఆయన అనుమానం వ్యక్తం చేశారు. బిహార్‌లో జరిగిన తరహాలోనే ఇక్కడ కూడా ఓట్ల చోరీకి పాల్పడే అవకాశాలు ఉన్నాయని, పార్టీ శ్రేణులు, ముఖ్యంగా బూత్ స్థాయి ఇన్‌ఛార్జులు అత్యంత అప్రమత్తంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. డీఎంకే న్యాయవిభాగం కార్యదర్శి, ఎంపీ ఎన్ఆర్ ఇళంగో కుమార్తె వివాహ వేడుకలో స్టాలిన్ తన భార్య దుర్గా స్టాలిన్‌తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దేశం ప్రస్తుతం అత్యంత క్లిష్టమైన పరిస్థితిని ఎదుర్కొంటోందని అన్నారు. నిష్పక్షపాతంగా వ్యవహరించాల్సిన ఎన్నికల సంఘం, కేంద్రంలోని పాలకపక్షానికి అనుకూలంగా పనిచేస్తోందని ఆయన ఆరోపించారు. బీహార్‌లో జరిగిన ఓట్ల చోరీ ఎంతటి తీవ్ర ప్రభావం చూపిస్తోందో అందరికీ తెలుసని అన్నారు. బీహార్‌లో ఓట్ల తొలగింపునకు వ్యతిరేకంగా కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ నిర్వహించిన నిరసన ర్యాలీలో తాను కూడా పాల్గొన్నానని, దానికి ప్రజల నుంచి మంచి స్పందన లభించిందని స్టాలిన్ తెలిపారు. అలాంటి పరిస్థితి తమిళనాడులో పునరావృతం కాకుండా డీఎంకే కార్యకర్తలు, మిత్రపక్షాల నాయకులు జాగ్రత్త వహించాలని సూచించారు. ఓటర్ల జాబితా సవరణ పేరుతో అధికారులు ఏవైనా తప్పులు చేయడానికి ప్రయత్నిస్తే వారిని అడ్డుకోవాలని విజ్ఞప్తి చేశారు. కేంద్ర ఎన్నికల సంఘం చర్యలను అడ్డుకునేందుకు ఎన్ఆర్ ఇళంగో న్యాయపోరాటం చేశారని ఈ సందర్భంగా స్టాలిన్ ప్రశంసించారు. ఈ వివాహ వేడుకకు కాంగ్రెస్ సీనియర్ నేత పి. చిదంబరం, డీఎంకే కోశాధికారి టీఆర్ బాలు, ఉప ముఖ్యమంత్రి ఉదయనిధి స్టాలిన్, మంత్రి సామినాథన్, ఎంపీ తిరుచ్చి శివా తదితర ప్రముఖులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.

## రిజర్వేషన్ల కోటా పరిమితి ఎత్తివేత..
# తెలంగాణ కేబినెట్ కీలక నిర్ణయాలు

హైదరాబాద్: తెలంగాణ కేబినెట్ పలు నిర్ణయాలు తీసుకుందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. సచివాలయంలో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. గోశాల సంక్షేమ బోర్డు ఏర్పాటుకు నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ.. జీవో ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నామన్న పొంగులేటి.. రిజర్వేషన్ల కోటా పరిమితి ఎత్తివేసినట్లు చెప్పారు. రిజర్వేషన్ల బిల్లులను గతంలో ఆర్డినెన్స్ ద్వారా గవర్నర్‌కు పంపామని.. నేడు(ఆదివారం) అసెంబ్లీలో బిల్లులు పెట్టి ఆమోదిస్తామని మంత్రి తెలిపారు. 2022-23 రబీ సీజన్ ధాన్యం కొనుగోలులో అక్రమాలు జరిగాయని మంత్రి పొంగులేటి అన్నారు. విచారణ చేసి అవసరమైతే పీడీ యాక్ట్ పెడతామన్నారు. సెప్టెంబర్‌లో తెలంగాణ స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తామని.. ఎన్నికల కమిషన్‌కు తెలంగాణ ప్రభుత్వం లేఖ రాసిందన్నారు. రేపు అసెంబ్లీ బీసీ రిజర్వేషన్ బిల్లును ప్రవేశపెట్టబోతున్నాం. గవర్నర్ కోటా ఎమ్మెల్సీలుగా కోదండరాం, అజారుద్దీన్ పేర్లను ఆమోదించామని తెలిపారు.సోమవారం పంట నష్టంపై ఉన్నతాధికారులతో సమావేశం నిర్వహిస్తామని.. భారీ వర్షాలతో నష్టపోయిన రైతులను ఆదుకుంటామని మంత్రి చెప్పారు. "రాష్ట్రంలో అకాల వర్షాల వల్ల భారీగా ఆస్తి నష్టం జరిగింది. దురదృష్టవశాత్తు పలువురు ప్రాణాలను కోల్పోయారు. వర్షాల వల్ల జరిగిన నష్టాల పై సోమవారం రిపోర్ట్ సిద్ధం చేస్తాం. సాయంత్రం సీఎం ఆధ్వర్యంలో సమీక్ష ఉంటుంది. గవర్నర్‌కు పంపిన బిల్లులను కలిపి రేపు అసెంబ్లీలో పెట్టాలని నిర్ణయం తీసుకున్నాం. నేషనల్ హైడ్రాలజీ టెక్నాలజీకి చెందిన యంత్ర పరికరాలను కొనుగోలుకు కేబినెట్ ఆమోదించింది" అని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి వెల్లడించారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. 42 శాతం బీసీలకు లోకల్ బాడీలో ఇవ్వాలని క్యాబినెట్ ఆమోదం తెలిపింది. ఇప్పటికే బిల్లు, ఆర్డినెన్సు ప్రెసిడెంట్ దగ్గరకు వెళ్ళి నాలుగు నెలలు అవుతుంది. లోకల్ బాడీలో 50 శాతం సీలింగ్ ఎత్తివేసేందుకు రేపు సభలో బిల్లు సవరణ చేస్తున్నాం. గతంలో 50 శాతం రిజర్వేషన్లు దాటొద్దు అంటూ సవరణ బిల్లు చేశారు" అని పొన్నం పేర్కొన్నారు.

# సురవరం సిద్ధాంతాలు
# ప్రజలకు అర్థమయ్యేలా చేస్తాం

అన్నట్టుగా కొందరు వ్యవహరిస్తున్నారు. అధికారంలో ఉంటాం కానీ, ప్రతిపక్షంగా ఉండలేమన్నట్టుగా వ్యవహరిస్తున్నారు. ఐదేళ్లు కూడా ప్రతిపక్షంగా వ్యవహరించేందుకు కొందరు ఇష్టపడట్లేదు. కమ్యూనిస్టులు మాత్రం ఎన్నేళ్లు అయినా ప్రతిపక్షంలో ఉండేందుకు ఇష్టపడతారు. ప్రజల తరఫున మాట్లాడటం, పోరాడటం పెద్ద బాధ్యత. ప్రస్తుత రాజకీయాల్లో ప్రజల తరఫున పోరాడేందుకు నేతలు ముందుకు రావట్లేదు. సమస్యలపై పోరాడి.. ప్రజావ్యతిరేక ప్రభుత్వాలను దించడంలో కమ్యూనిస్టులు ముందున్నారు" అని సీఎం వ్యాఖ్యానించారు. సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అధ్యక్షతన జరిగిన సభలో సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి.రాజా, నారాయణ, మంత్రి జూపల్లి కృష్ణారావు, సీపీఎం నేత బీవీ రాఘవులు, తమ్మినేని వీరభద్రం, గుమ్మడి నర్సయ్య, ప్రొ.హరగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

రవీంద్రభారతిలో సురవరం సుధాకర్‌రెడ్డి సంస్మరణ సభ.. హాజరైన ప్రముఖులు

రవీంద్రభారతిలో సీపీఐ మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మాజీ ఎంపీ సురవరం సుధాకర్‌రెడ్డి సంస్మరణ సభ నిర్వహించారు. సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అధ్యక్షతన ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి.రాజా, సీపీఎం పొలిట్‌బ్యూరో సభ్యుడు బీవీ రాఘవులు, తమ్మినేని వీరభద్రం, సీపీఐ ఏపీ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ, ప్రొఫెసర్ హరగోపాల్, గుమ్మడి నర్సయ్య పాల్గొన్నారు.

సురవరం ఆదర్శప్రాయమైన జీవితాన్ని గడిపారు: విశ్రాంత సీజేఐ జస్టిస్ ఎన్వీ రమణ

కార్మికుల సమస్యల పరిష్కారం కోసం సురవరం సుధాకర్‌రెడ్డి పనిచేశారని విశ్రాంత సీజేఐ జస్టిస్ ఎన్వీ రమణ అన్నారు. వారి ఇబ్బందులపై పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ సభ్యుడిగా నివేదికలు ఇచ్చారని గుర్తుచేశారు. జిల్లా, రాష్ట్ర స్థాయిలో విద్యార్థులతో కలిసి ఉద్యమాలు చేపట్టారని తెలిపారు. తనకు కూడా వామపక్ష భావజాలం పట్ల అభిమానం ఉందని పేర్కొన్నారు. సురవరం ఆదర్శప్రాయమైన జీవితాన్ని గడిపారని కొనియాడారు.

సురవరం సుధాకర్‌రెడ్డి జీవితం ఒక పాఠం: డి.రాజా

నిస్వార్థంగా ప్రజల కోసమే జీవించడం ఎలాగో సురవరం సుధాకర్‌రెడ్డి జీవితాన్ని చూస్తే అర్థమవుతుందని సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి.రాజా అన్నారు. ప్రతి రాజకీయ నాయకుడికి ఆయన జీవితం ఒక పాఠంగా నిలుస్తుందని చెప్పారు. సురవరం పాటించిన సిద్ధాంతాలు సీపీఐ మాత్రమే కాదు.. అన్ని పార్టీల నేతలకు ఆదర్శవంతమన్నారు. భూస్వామ్య వ్యతిరేక పోరాటమే కాదు.. ప్రజల స్వేచ్ఛ కోసం పోరాటాలు చేయాలని ఆయన భావించారు.

సురవరం గొప్ప ప్రజాస్వామికవాది: బీవీ రాఘవులు

దశాబ్దానికిపైగా సురవరం, తాను కలిసి కమ్యూనిస్టు ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లినట్లు బీవీ రాఘవులు తెలిపారు. అనేక పోరాటాలు, ఉద్యమాల్లో కలిసి పని చేసినట్లు వివరించారు. సురవరం గొప్ప ప్రజాస్వామిక వాది అని కొనియాడారు. ఆయన లేని లోటు పూడ్చలేనిదని పేర్కొన్నారు. సురవరం సుధాకర్ రెడ్డి ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు కమ్యూనిస్టులు ఐక్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.

నిబద్ధతతో కూడిన రాజకీయాలు చేశారు: మహేశ్‌కుమార్ గౌడ్

తాను ఎన్ఎస్‌యూఐ నాయకుడిగా ఉన్నప్పుడు తొలిసారి సురవరం సుధాకర్‌రెడ్డిని కలిసినట్లు టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్ తెలిపారు. ఇటీవల సీపీఐ రాష్ట్ర కార్యాలయం ప్రారంభోత్సవంలో మళ్లీ కలిసినట్లు చెప్పారు. కమ్యూనిజం ఎప్పుడూ సజీవంగా ఉంటుందన్నారు. సురవరం నిబద్ధతతో రాజకీయాలు నడిపారన్నారు. ఆయన జీవితం ఎంతో మందికి ఆదర్శమని పేర్కొన్నారు.

## ఉద్ధృతంగా పవహిస్తున్న గోదావరి..
# బాసర ఆలయం వరకు వరద నీరు




ఆదిలాబాద్: నిర్మల్ జిల్లా బాసర వద్ద గోదావరి నది ఉద్ధృతంగా ప్రవహిస్తోంది. రెండు రోజులుగా వరద పెరగడంతో గోదావరి నుంచి సరస్వతి ఆలయం వరకు ప్రధాన రహదారి జలమయమైంది. వరదనీరు వ్యాసమహర్షి ఆలయానికి, ఆలయ ఆవరణలోని తితిదే గృహాల వరకు చేరుకుంది. ఆలయం వద్ద దుకాణాలు, ప్రైవేటు లాడ్జ్‌లు, సత్రాలన్నీ నీట మునిగాయి. గంగాదేవి, సూర్యేశ్వర శివాలయం, అక్షర కాలనీ, ఎస్‌బీఐ, యూనియన్ బ్యాంక్‌లు జలమయమయ్యాయి. అక్షర కాలనీలో చిక్కుకున్నవారిని ట్రాక్టర్ల సహాయంతో సురక్షిత ప్రాంతాలకు తరలించారు. స్థానిక నాగభూషణ్ విద్యాలయంలో 30 మంది విద్యార్థులు, ఆరుగురు టీచర్లు చిక్కుకున్నారు. వరద చుట్టుముట్టడంతో భవనం పై అంతస్తుకు వెళ్లి తలదాచుకున్నారు. వారిని బయటకు తీసుకొచ్చేందుకు వెళ్లి మరో 8 మంది కూడా వరదనీటిలో చిక్కుకున్నారు.

## ప్రజలకు సేవ చేసే వ్యక్తులకు, మున్సిపల్ సిబ్బందికి , వైద్య శిబిరం నిర్వహించడం మంచి పరిణామం.

చావా ఫౌండేషన్ నిర్వాహకులకు ప్రత్యేక అభినందనలు .

మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి .



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .(లోకల్ గైడ్))యాదాద్రి భువనగిరి జిల్లా...చౌటుప్పల్ పట్టణంలోని ఓ ప్రైవేటు ఫంక్షన్ హాల్ లో ఆర్కే హాస్పిటల్ అండ్ కామినేని హాస్పిటల్స్ వారి ఆధ్వర్యంలో పల్లె పల్లె కి వైద్యం కార్యక్రమంలో భాగంగా చావా ఫౌండేషన్ ఆధ్వర్యంలో



నిర్వహిస్తున్న 123 వ,ఉచిత వైద్య శిబిరాన్ని మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా రాజా గోపాల్ రెడ్డి మాట్లాడుతూప్రజలకు సేవ చేసే వ్యక్తులకు ,మున్సిపల్ సిబ్బందికి వైద్య శిబిరం నిర్వహించడం మంచి పరిణామం అన్నారు.చావా ఫౌండేషన్ నిర్వాహకులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు.ప్రభుత్వమే అన్ని చేయాలంటే కాదు, ప్రతి ఒక్కరూ సామాజిక స్పృహ తోటి సామాజిక కార్యక్రమాలు చేయాలి అన్నారు. మా తల్లి కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ పేరు మీద ఇటువంటి సామాజిక కార్యక్రమాలు చేస్తున్నాము అన్నారు. చావా ఫౌండేషన్ కి మా ఫౌండేషన్ తరపున మా ప్రభుత్వం తరపున పూర్తి సహకారం ఉంటుంది అన్నారు. తాను శాసనసభ్యుడుగా కాకుండా ఒక స్నేహితుడు లాగా, వ్యక్తిగా సహాయం చేస్తా అన్నారు.పదవి అనేది శాశ్వతం కాదు, కానీ మన వ్యక్తిత్వం సేవ చేయాలని గుణం ఉండడం శాశ్వతం అన్నారు. సేవ చేయాలనే గుణం పుట్టిన నాటి నుండి మరణించే వరకు ఉంటుంది.. కానీ పదవి ఉండదు అన్నారు.

## నల్లగొండ పట్టణం శివరాం నగర్ గణేష్ మండపం వద్ద ఘనంగా సామూహిక కుంకుమ పూజ కార్యక్రమాలు.

జైశ్రీరామ్ యూత్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొన్న మహిళలు



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్).గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా నవరాత్రులలో శనివారం నల్లగొండ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా గణపతి మండపాల వద్ద కుంకుమ పూజా కార్యక్రమాలు పెద్ద ఎత్తున నిర్వహించడం జరిగింది. దీనిలో భాగంగానే నల్లగొండ పట్టణం శివరాం నగర్ జైశ్రీరామ్ యూత్ గణేష్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన సామూహిక కుంకుమ పూజ కార్యక్రమంలో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.కుంకుమ పూజ అనేది స్త్రీశక్తిని ఆరాధించే పవిత్రమైన ఆచారం, దీనిలో దేవతకు కుంకుమను సమర్పిస్తారు. ఈ పూజ ద్వారా స్త్రీలు అమ్మవారిలో తమ రూపాన్ని చూసుకుంటారని, అమ్మవారి



ఆశీస్సులు, శ్రేయస్సు, సంపద లభిస్తాయని నమ్మకం. కుంకుమ శక్తికి ప్రతీకగా, ఆధ్యాత్మిక ప్రయోజనాలను చేకూర్చేదిగా భావిస్తారు.కుంకుమ అనేది పసుపు, పటిక, నిమ్మరసం వంటి సహజసిద్ధమైన పదార్థాలతో తయారు చేయబడుతుంది, ఇవి శక్తిని ఆకర్షిస్తాయి. పూజ చేసే స్త్రీలు కుంకుమార్చన సమయంలో అమ్మవారిలో తమ రూపాన్ని చూసుకుని, ఆధ్యాత్మిక అనుబంధాన్ని ఏర్పరచుకుంటారు. అమ్మవారి ఆశీర్వాదం:కుంకుమ పూజ ద్వారా అమ్మవారి అనుగ్రహం, రక్షణ, శ్రేయస్సు లభిస్తాయని భక్తులు విశ్వసిస్తారు. ఈ పూజ లక్ష్మీదేవిని ఆరాధించేటప్పుడు ముఖ్యంగా ఆచరిస్తారు, దీనివల్ల సంపద, ఐశ్వర్యం వృద్ధి చెందుతాయని నమ్ముతారు. మానవ శరీరంలోని ఏడు చక్రాలలో ఆజ్ఞా చక్రానికి కుంకుమను నుదిటిన పెట్టుకోవడం ద్వారా దానిని ఉత్తేజపరచవచ్చని భావిస్తారు

## వంగూరి వాచకం- నవరత్నాలు

లోకల్ గైడ్ :

1. పోషకాలెక్కువ ధర
తక్వతో పైన తెలుపు లోన
పసుపు చూడముచ్చటైన
గుడ్డు
పలువురికి పసందైన పుడ్డు.



2. ఇంటర్నెట్ ఉందిగా
అందుబాటులో అందరికీ
ఇంటిలో దూరే
అవసరమేంటి దొంగలకు.

3.ఓట్ల కోసం
ఉచిత పథకాలు
నిధుల కోసం
ప్రజలకు పన్నుల పోట్లు

4.ఎన్నికలు ఉన్నప్పుడే కదా
ఓటర్లను చూసుకునేది
చలి పెట్టినప్పుడే కదా
దుప్పటి కప్పుకునేది

5.ఒకరిని ఒకరితో
కలిపేది సంసారం
ఇద్దరు ఒక్కటైతే
కలిగేది
సంతానం.

6.మేధో ఐశ్వర్య
సద్వినియోగం
దేశ ఔన్నత్య
సోపాన
అధిరోహణం

7.పూవు పూస్తే
కనులకు పండుగ
కాయ కాస్తేనే
కడుపు
నిండునుగా.

8.మదిలో గాఢంగా
కలిగితే కోరిక
నిగూఢంగానైనా
దొరికేను తీరిక.

9. నేర్పితే
నేర్చుకోగలము నడక
నేర్పుతో
మార్చుకోలేమా నడత

వంగూరి గంగిరెడ్డి
9652286270
షాద్ నగర్

## ఈ కే వై సీ ,టి హెచ్ ఆర్ నూరు శాతం పూర్తి చేయాలి.

జిల్లా సంక్షేమ అధికారి కెవి కృష్ణవేణి.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. ( లోకల్ గైడ్). అంగన్వాడీ కేంద్రాల ద్వారా లబ్ధి పొందుతున్న వారి వివరాలు ఈకేవైసీ టిహెచ్ఆర్లలో నూరు శాతం పూర్తిచేయాలని, దానికి అనుగుణంగానే వచ్చే నెల పౌష్టికార ఇండెంట్ వస్తుందని జిల్లా శిశు సంక్షేమ శాఖ అధికారి కె.వి కృష్ణవేణి అన్నారు. శనివారం నల్గొండ ప్రాజెక్ట్ పరిధిలోని చర్లపల్లి సెక్టార్ అంగన్వాడి టీచర్ల సమావేశంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భారత ప్రభుత్వం ఈకేవైసీ టిహెచ్ఆర్ ప్రకారంగానే నిధులు విడుదల చేస్తామని ప్రకటించిందని లబ్ధిదారులకు సంబంధించిన పూర్తి వివరాలను ఆన్లైన్లో నమోదు చేయాలన్నారు. ప్రస్తుతం ఈకేవైసీలు 96% ఉందని దాన్ని రేపటిలోగా నూరు శాతం టిహెచ్ఆర్ లు 66శాతం మాత్రమే ఉందని దాన్ని రేపటిలోగా 90 శాతానికి పెంచితేనే వచ్చే నెలకు సంబంధించిన ఇండెంట్ వస్తుందని తెలిపారు. ఆన్లైన్ పూర్తి చేసిన వారికి మాత్రమే పౌష్టికాహారం అందించేందుకు వీలుంటుందని తెలిపారు. టీచర్లు అధికారులు సమన్వయంతో పని చేస్తూ వాటిని నూరు శాతం పూర్తి చేయాలని ఆదేశించారు. అదేవిధంగా పోషకాహార లోపంతో బాధపడుతున్న పిల్లలపై ప్రత్యేక దృష్టి సారించి వారిని ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని తెలిపారు. చిన్నారులంతా ప్రైవేటు స్కూళ్లకు కాకుండా అంగన్వాడి కేంద్రాలకు వచ్చేలా ప్రోత్సహించాలని తెలిపారు. అంగన్వాడి సర్వే జనాభా వెయ్యి మందికి పైగా ఉంటే సర్వేలోని చిన్నారులందరిని నమోదు చేసి 20 మందికి తగ్గకుండా అంగన్వాడి స్కూల్ కి వచ్చేలా చూసుకోవాలని ఆదేశించారు. ప్రతిరోజు అంగన్వాడి సెంటర్లు సమయానికి తీస్తూ సిబ్బంది యూనిఫామ్ ధరించాలని సూచించారు. వర్షాలు కురుస్తున్నందున అద్దె భవనాలు ఏమైనా శిధిలావస్థలో ఉంటే వెంటనే వాటిని మార్చాలని, కరెంటు ఇతర ప్రమాదం కలిగే సెంటర్లు ఉంటే వాటిని యజమాలతో చెప్పి మరమ్మతులు చేయించాలని అన్నారు. ఈ సమావేశంలో సిడిపిఓ తూముల నిర్మల సూపర్వైజర్ పార్వతి అంగన్వాడీ టీచర్లు కుర్షిదాబేగం, సుశీల, విజయ, రజిత, మంగ, సావిత్రమ్మ, పక్రుతాంబ,సునంద,పుష్పమ్మ, శంకరమ్మ, లావణ్య, లక్ష్మమ్మ, శిరిష, అనిత తదితరులు పాల్గొన్నారు.

## సంవత్సరాలు గడిచినా పెన్షన్లు ఇవ్వకపోవడం అన్యాయం.

సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు నాగార్జున



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి . (లోకల్ గైడ్).గత ఐదు సంవత్సరాలుగా అర్హత కలిగిన వితంతువులు, వికలాంగులు, వృద్ధులకు పెన్షన్లు ఇవ్వకపోవడం చాలా అన్యాయమని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు నాగార్జున ప్రభుత్వాన్ని తీవ్రంగా విమర్శించారు.శనివారం నల్లగొండ మండలం కంచనపల్లిగ్రామంలో సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన, భర్త చనిపోయి ఐదేళ్లు గడిచినా మహిళలకు నేటికీ పెన్షన్ అందకపోవడం మనోవేదన కలిగించే అంశమని తెలిపారు. అర్హత ఉన్నవారికి ప్రొసీడింగ్స్ ఇచ్చి కూడా, నిధులు లేవన్న సాకుతో పెన్షన్లు ఆపివేయడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని విమర్శించారు.“గ్రామాలలో అధికారులు చేతులెత్తేస్తున్నారు. బడ్జెట్ లేదన్న సాకుతో పరిపాలన అస్తవ్యస్తంగా కొనసాగుతోంది” అని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ సమస్యపై స్పందన రాకపోతే, సెప్టెంబర్ 1 న స్థానిక ఎమ్మార్వో కార్యాలయం ఎదుట భారీ స్థాయిలో ధర్నా నిర్వహిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి నలుపరాజు సైదులు, మండల కమిటీ సభ్యులు పోలే సత్యనారాయణ, బొల్లోజు భారతమ్మ, మర్రి లక్ష్మమ్మ, పూలమ్మ, రాములమ్మ, మారెమ్మ, అలివేలు, చేకూరి మదనమ్మ తదితరులు పాల్గొన్నరు.

## హలో వికలాంగు ...చలో నల్లగొండ...

## ఆగస్టు 31న చేయూత పెన్షన్ దారుల సమావేశం.

ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి తరి ఏడుకొండలు మాదిగ.




నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. (లోకల్ గైడ్)వృద్ధుల ఆత్మబంధువు గుండె జబ్బు పిల్లల ప్రాణదాత పద్మశ్రీ మందకృష్ణ మాది ఆదేశాల మేరకు ఆగస్టు 31 న ఎస్ బి ఆర్ ఫంక్షన్ హాల్ లో పెన్షన్ దార్ల సన్మాక సదస్సు నిర్వహించడం జరుగుతున్నదని , పెన్షన్ దారులు అధిక సంఖ్యలో వచ్చి విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి తరి ఏడుకొండలు మాదిగ కోరారు. శనివారం తన గల్ మండలం రామచంద్రాపురం గ్రామంలో చేయూత పెన్షన్ దారుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తరి ఏడుకొండలు మాదిగ మాట్లాడుతూవికలాంగుల పెన్షన్లు రూ.6000కు పెంచాలని ,, మొత్తం చేయూత పెన్షన్ దారుల పెన్షన్లు రూ 4000 పెంచాలని డిమాండ్ చేస్తూ మంద కృష్ణ మాదిగ నడుపుతున్న మానవీయ ఉద్యమంలో కనగల్ మండలంలోని - ప్రతి గ్రామంలో చేయూత పెన్షన్ దారుల సమావేశం




నిర్వహించి , ఆగస్టు 31న ఎస్ .బి .అర్ . ఫంక్షనల్ నల్లగొండలో జరిగే చేయూత పింఛన్దారుల సభకు అధిక సంఖ్యలోపాల్గొని విజయవంతం చేయాలని కోరారు . ఈ సమావేశాన్ని అందుగుల బిక్షం ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు బలుగూరి యాదయ్య గౌడ్ ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో వి. .హెచ్. పి. ఎస్, కనగల్ మండల అధ్యక్షులు కట్ట యాదయ్య , హిందువుల బిక్షం ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు బలుగూరి యాదయ్య గౌడ్, కారింగ్ పాపయ్య ముదిరాజ్, చాలా రామలింగయ్య తదితరులు పాల్గొన్నారు

## వరద నష్టం నివారణ చర్యలు త్వరితగతిన చేపడతాం

జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.



నిర్మల్ : లోకల్ గైడ్ :జిల్లాలో భారీ వర్షాలు కురిసిన నేపథ్యంలో ఏర్పడిన వరద నష్టాలపై జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ శనివారం సోన్ మండలంలో పర్యటించారు. ఇటీవల వర్షాల కారణంగా ప్రభావితమైన ప్రదేశాలను పరిశీలించిన కలెక్టర్, ప్రజలు, రైతులు ఎటువంటి ఆందోళన చెందవద్దని సూచించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, భారీ వర్షాల వలన జరిగిన నష్టాలనుఅధికారులు ఇప్పటికే నష్ట నివారణ ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నారని తెలిపారు. పంట నష్టం ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపి సహాయం అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. శ్రీరామ్ సాగర్ ప్రాజెక్టు గేట్లు ఎత్తి వరద నీటిని దిగువకు వదులుతున్నారని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. పశుకాపరులు, చేపలు పట్టేవారు జాగ్రత్తగా ఉండాలని, ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా కలెక్టరేట్ కంట్రోల్ రూమ్ నంబరు 9100577132ను సంప్రదించాలని కలెక్టర్ సూచించారు. ఈ సందర్భనలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, తహసిల్దార్ మల్లేష్, రెవెన్యూ, వ్యవసాయ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## బాధితుల ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలి.

-మంచిర్యాల డీసీపీ ఎ. భాస్కర్ ఐపిఎస్.



లక్షె ట్టిపేట్ **లోకల్ గైడ్** :లక్షెట్టిపేట: బాధితులు, ప్రజలు అందించే ఫిర్యాదుల పై అధికారులు తక్షణమే స్పందించాలని మంచిర్యాల డీసీపీ ఎ.భాస్కర్ పోలీస్ అధికారులను సూచించారు. శనివారం పట్టణంలోని పోలీస్ అధికారులు పూలమొక్కలను డీసీపీకి అందజేసి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా డిసిపి ఎ.భాస్కర్ మాట్లాడుతూ.... పోలీస్ స్టేషన్ రిసెప్షన్, సిసిటిఎన్ఎస్ విభాగాల పనీతీరును సంబంధిత సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. రికార్డులను తనిఖీ చేయడంతో పాటు, పెండింగ్ కేసులు, కోర్టు కేసులు, ప్రస్తుతం దర్యాప్తులో వున్న కేసులకు సంబంధించినవి క్షుణ్ణంగా తనిఖీ చేసి అధికారులకు పలు ఆదేశాలు జారీ చేశారు. అలాగే స్టేషన్ పరిధిలో రౌడీ షీటర్లు, అనుమానితులు, కేడీ, డిసిలు, మిస్సింగ్, ఆస్తి నేరాలకు సంబంధించిన పలు రికార్డులను పరిశీలించి సిబ్బందిని శాఖపరమైన సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజల నమ్మకాన్ని కలిగించడంతో పాటు, పోలీస్ వ్యవస్థ పట్ల ప్రజల్లో విశ్వాసాన్ని పెంపొందించాలంటే ప్రతి పోలీస్ ఉద్యోగి నిజాయితీ, నిబద్ధతతో విధులు నిర్వహించాలి. ప్రజల సమస్యలకు తక్షణ స్పందనతోపాటు, మర్యాదపూర్వకంగా వారి ఫిర్యాదులు ఆలకించాల్సిన బాధ్యత అందరిపై ఉంది అని తెలిపారు. ఈ తనిఖీల్లో మంచిర్యాల ఏసీపీ ప్రకాష్, సిఐ రమణ మూర్తి , ఎస్.ఐ సురేష్ పాల్గొన్నారు

## విజయవంతంగా ముగిసిన అధునాతన ఎఫ్‌డీపీ డీప్‌ఫేక్ టెక్నాలజీ

-సైబర్‌భద్రతపై పరిశ్రమ నిపుణుల అవగాహన



పఠాన్ చేరు, (లోకల్ గైడ్ ప్రతినిధి): గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ సీఎస్ఈ విభాగం ఆధ్వర్యంలో “సైబర్‌భద్రతలో డీప్‌ఫేక్ బెదిరింపులు” గుర్తింపు, నివారణ, నైతిక సవాళ్లు అనే అంశంపై నిర్వహించిన 12 రోజుల అధ్యాపక వికాస కార్యక్రమం (ఎఫ్‌డీపీ) విజయవంతంగా ముగిసింది.



ఏఐసీటీఈ, ఏటీఎఎల్ పథకం కింద ఆగస్టు 18-30 వరకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఐఐటీ, ట్రిబుల్ఐటీ, హైదరాబాద్ విశ్వవిద్యాలయం, గూగుల్, ఐబీఎం, టెక్ మహీంద్రా వంటి ప్రముఖ సంస్థల నిపుణులు ఉపన్యాసాలు, శిక్షణలు అందించారు. డీప్‌ఫేక్ ముప్పులు, గుర్తింపు పద్ధతులు, నైతిక సవాళ్లు, సైబర్‌భద్రతా వ్యూహాలపై లోతైన చర్చలు జరిగాయి. టీ హబ్, టీ వర్క్స్, ఐఐటీ హైదరాబాద్ టెక్నాలజీ ఇన్నోవేషన్ సెంటర్, జీఎంఆర్ ఇన్నోవెక్స్ వంటి కేంద్రాలను పరిశీలన సందర్శించారు. కార్యక్రమాన్ని సమన్వయకర్త ప్రొఫెసర్ అక్కలక్ష్మి వందన సమర్పణతో ముగించారు.

## వినాయక చవితి ఉత్సవాలలో పాల్గొని -పూజలో పాల్గొన్న మారబోయిన..రవి యాదవ్



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి): శేరిలింగంపల్లి నియోజకవర్గం లోని వినాయక చవితి ఉత్సవాలు ఘనంగా భక్తి శ్రద్ధలతో జరుగుతున్నాయి. ఈ సందర్భంగా గ్రేటర్ హైదరాబాద్ బీఆర్ఎస్ మాజీ యూత్ వైస్ ప్రెసిడెంట్ మారబోయిన రవి యాదవ్ శనివారం కెఎన్ రాములు రెసిడెన్సీ వినాయక మండపాన్ని సందర్శించి గణనాథుని



దర్శించుకున్నారు. ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు అన్నప్రసాదం అందించారు. ఈ సందర్భంగా రవి యాదవ్ మాట్లాడుతూ.. ఇలాంటి ఉత్సవాలు సామాజిక సౌభ్రాతృత్వానికి, ఐక్యతకు నిదర్శనం. మన సమాజంలో ప్రతి ఒక్కరూ పరస్పర సహకారంతో ముందుకు సాగితేనే అభివృద్ధి సాధ్యం అవుతుంది అని అన్నారు. భవిష్యత్తులోనూ సేవా కార్యక్రమాలు, ప్రజల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తూనే ఉంటాను అని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కే ఎన్ రాములు, నాయకులు, కార్యకర్తలు, మహిళలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు

## సాకి చెరువులో వినాయక నిమజ్జన ఏర్పాట్లు పరిశీలించిన

-కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్



పఠాన్ చేరు, (లోకల్ గైడ్ ప్రతినిధి): పఠాన్ డివిజన్ పరిధిలోని సాకి చెరువులో వినాయక నిమజ్జన ఏర్పాట్లను కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ డిప్యూటీ కమిషనర్ సురేష్, డాక్టర్ విజయ్, డిఈ కృష్ణవేణి తదితర అధికారులతో కలిసి శనివారం పరిశీలించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా లైట్లు, క్రేన్లు, భద్రతా సిబ్బందితో ఏర్పాట్లు చేయాలని సూచించారు.



అనంతరం భగత్ గల్లీలోని చిన్న మసీదును సందర్శించి, పిచ్చి మొక్కలు తొలగించాలంటూ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# కేంద్రీయ విశ్వవిద్యాలయంలో తెలుగు భాషా దినోత్సవ వేడుకలు



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి): హైదరాబాద్ లోని కేంద్రీయ విశ్వవిద్యాలయం తెలుగు శాఖ ఆధ్వర్యంలో గిడుగు రామమూర్తి పంతులు 163వ జయంతి సందర్భంగా తెలుగు భాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శాఖ అధ్యక్షులు ఆచార్య పిల్లలమర్రి రాములు మాట్లాడుతూ..గిడుగు రామమూర్తి తన జీవితమంతా తెలుగు వ్యావహారిక భాషావికాసం, సవరల సంస్కృతి సంప్రదాయాల పరిరక్షణ కోసం కృషి చేశారని పేర్కొన్నారు. ఆచార్య పమ్మి పవన్ కుమార్ మాట్లాడుతూ..సవరల భాషా అధ్యయనానికి, నిఘంటువులు, వ్యాకరణ రూపకల్పనకు గిడుగు రామమూర్తి పునాదులు వేశారని చెప్పారు. ఆచార్య డి.విజయలక్ష్మి ఆయన వ్యావహారిక భాషావాదాన్ని సరైన పద్ధతులలో ఉపయోగించినప్పుడే నిజమైన నివాళి అవుతుందని అన్నారు. ఆచార్య దార్ల వెంకటేశ్వరరావు సవర జాతి జీవన విధానంపై ఆయన ఉత్తమ కథలు రచించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో శాఖ అధ్యాపక వర్గం, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొని గిడుగు రామమూర్తి పంతులకు నివాళులు అర్పించారు.

## నాగులపల్లిలో వినాయక నవరాత్రి ఉత్సవాలు

-పాల్గొన్న..సాయిచరణ్ గౌడ్



పఠాన్ చేరు, (లోకల్ గైడ్ ప్రతినిధి): తెల్లాపూర్ మున్సిపాలిటీలోని నాగులపల్లి గ్రామంలో వినాయక చవితి నవరాత్రి ఉత్సవాల మూడవ రోజు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా పఠాన్ చేరు బీఆర్ఎస్ యువనాయకుడు బాలగౌని సాయిచరణ్ గౌడ్ ప్రత్యేకంగా పాల్గొని స్వామివారి పూజలో భాగస్వామ్యమయ్యారు. ఈ సందర్భంగా సాయిచరణ్ గౌడ్ మాట్లాడుతూ..వినాయక చవితి ఉత్సవాలు సామరస్యానికి, ఐక్యతకు ప్రతీక అని, ప్రతి ఒక్కరూ ప్రశాంత వాతావరణంలో భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని పిలుపునిచ్చారు. ప్రజలందరి కీ ఆయురారోగ్యాలు, ఆనందం కలగాలని విఘ్నేశుడిని ప్రార్థించారు. స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొని వినాయకునికి మొక్కులు చెల్లించి భక్తి నినాదాలతో గణనాధుడిని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, అభిమానులు, భక్తులు, తదితరులు పాల్గొన్నార.

## శేరిలింగంపల్లి బీఆర్ఎస్ ఇన్‌చార్జి రేసులో

-మారబోయిన రవి యాదవ్ ముందంజ



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి): ప్రతిష్టాత్మక నియోజకవర్గంగా పేరొందిన శేరిలింగంపల్లిలో బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జి నియామకంపై అధిష్టానం దృష్టి సారించింది. ప్రస్తుత ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ కాంగ్రెస్‌లో చేరడంతో నాయకత్వ శూన్యం ఏర్పడింది. ఈ పరిస్థితులలో యువ నాయకుడు మజీద్ బండకు మారబోయినా రవి యాదవ్ పేరు బలంగా వినిపిస్తోంది. గతంలో టిడిపి తరపున కార్పొరేటర్‌గా పోటీ చేసిన ఆయన, అనంతరం బీఆర్ఎస్‌లో చేరి చురుకైన నాయకుడిగా గుర్తింపు తెచ్చుకున్నారు. యాదవ సామాజిక వర్గానికి చెందిన రవి యాదవ్‌కు మియాపూర్, చందానగర్, గచ్చిబౌలి, మాదాపూర్, కొండాపూర్ వంటి ప్రాంతాలలో బలమైన పట్టు ఉంది. స్థానిక సమస్యల పరిష్కారంలో ఆయన చురుకైన వైఖరి, ప్రజలతో సాన్నిహిత్యం బలంగా మారాయి. రాబోయే జిహెచ్ఎంసి ఎన్నికలలో బీఆర్ఎస్ బలపడాలంటే ప్రజలలో అంగీకారం పొందిన స్థానిక నాయకత్వం అవసరమని పార్టీ వర్గాలు భావిస్తున్నాయి. ఈ క్రమంలో రవి యాదవ్ ఇన్‌చార్జి రేసులో ముందంజలో నిలిచారని రాజకీయ విశ్లేషకుల అభిప్రాయం పడుచున్నారు

## రసాయన శాస్త్రంలో శ్యామ్ సుందర్‌కు పీహెచ్.డి



పఠాన్ చేరు, (లోకల్ గైడ్ ప్రతినిధి): హైదరాబాద్ గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ రసాయన శాస్త్ర విభాగం పరిశోధక విద్యార్థి మంచి శ్యామ్ సుందర్ పీహెచ్.డి. పట్టా పొందారు. బెంజోక్సాజోల్స్, బెంజోథియాజోల్స్, థియాజోలిడినియోన్స్ యొక్క సంశ్లేషణ, లక్షణం, జీవసంబంధిత అధ్యయనాలపై ఆయన సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. సిలికా మద్దతు గల ఫాస్ఫోమోలిబ్డిక్ యాసిడ్ ఉత్ప్రేరకం ఉపయోగించి పర్యావరణ అనుకూల పద్ధతులు అభివృద్ధి చేసి, కొత్త థియాజోలిడిన్-2,4-డయాన్ ఉత్పన్నాలను రూపొందించారు. వీటిలో కొన్ని శక్తివంతమైన యాంటీబాక్టీరియల్ చర్యను చూపించాయి. ఈ పరిశోధనకు అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ చిత్తలూరి సుధాకర్ మార్గదర్శకత్వం వహించారు. శ్యామ్ సుందర్ సాధనపై గీతం అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.రెజా, విభాగాధిపతి డాక్టర్ గౌసియా బేగం తదితరులు అభినందించారు.

## భారీ వర్షాల వల్ల పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలి : మంద పవన్, సిపిఐ సిద్దిపేట జిల్లా కార్యదర్శి,

ఇళ్ళు కూలిపోయిన వారికి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలి

జిల్లా కలెక్టర్ కు సీపీఐ నేతల వినతి




సిద్దిపేట జిల్లా, ప్రతినిధి: ఆగస్ట్ 30 (. లోకల్ గైడ్): ఇటీవల కురిసిన భారీ వర్షాల వల్ల సిద్దిపేట జిల్లాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని, వరదల వల్ల పంటలు మునిగిపోయి నష్టపోయిన రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని సిపిఐ సిద్దిపేట జిల్లా కార్యదర్శి మంద పవన్ కోరారు. సిద్దిపేట జిల్లా కలెక్టర్ హైమావతిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి మంద పవన్ మాట్లాడుతూ...జిల్లా వ్యాప్తంగా భారీ వర్షాలు కురిసాయని, వరదలతో అనేక గ్రామాల్లో పంటలు మునిగిపోయి రైతులకు తీవ్రంగా పంట నష్టం చేకూరడంతో వారు ఆందోళనలో ఉన్నారని తెలిపారు. అకాల పంట నష్టంపై అధికార యంత్రాంగం సర్వే చేయాలని, అదే విధంగా కొన్ని గ్రామాలలో భారీ వర్షాలకు ఇండ్లు కూలిపోయి, పునరావాసం లేక బాధితులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారని తెలిపారు. వారికి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసి తక్షణమే ఆదుకోవాలని కోరారు. చెరువులు, కుంటలలో భారీగా వరద నీరు చేరడంతో పలు చోట్ల చెరువు కట్టలు తెగిపోయి ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, తక్షణమే యుద్ధ ప్రాతిపదికన వాటికి మరమ్మత్తులు చేయాలని కోరారు. పంట నష్టపోయిన రైతులకు ఎకరానికి రూ 50,000 పంట నష్టపరిహారం కింద అందించాలని ఆయన కలెక్టర్ ను కోరారు. దీనికి కలెక్టర్ స్పందిస్తూ.. భారీ వర్షాల వల్ల జిల్లాలో జరిగిన పంట నష్టాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి తగిన సహాయం అందేలా చొరవ తీసుకుం టానని తెలిపారు. కలెక్టర్ కు వినతిపత్రం అందజేసిన వారిలో సిపిఐ సిద్దిపేట జిల్లా కార్యవర్గ సభ్యులు జేరిపోతుల జనార్ధన్ తదితరులు ఉన్నారు.

## నల్లగొండ పట్టణంలో ట్రాఫిక్ సమస్యను ప్రత్యేకంగా పరిశీలించిన జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్

ట్రాఫిక్ ఇబ్బందులు కలగకుండా

చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశం.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. ( లోకల్ గైడ్).నల్లగొండ పట్టణ కేంద్రంలో ట్రాఫిక్ సమస్యలను జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ శనివారం ప్రత్యక్షంగా పరిశీలించారు.ప్రభుత్వ ఆసుపత్రి ముందు



వాహనదారులకు ట్రాఫిక్ ఇబ్బందులు కలగకుండా పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పట్టణంలో ప్రజలకు,వాహనదారులకు ట్రాఫిక్ సమస్యలు కలగకుండా సంబంధిత అధికారుల సమన్వయంతో ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ అన్నారు.జిల్లా ప్రజలు,వాహనదారులు ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటిస్తూ పోలీసు వారికి సహకరించాలని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ అన్నారు

## సెప్టెంబర్ 1న మండల మున్సిపల్ కార్యాలయాల ముందు ధర్నా జయప్రదం చేయండి

సిపిఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి . (లోకల్ గైడ్). గ్రామీణ అర్బన్ ప్రాంతాలలో స్థానికంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి సెప్టెంబర్ 1న జిల్లా వ్యాప్తంగా అన్ని మండల, మున్సిపల్ కార్యాలయాల ముందు ధర్నాలు జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి కోరారు. శనివారం ఆయన ఒక పత్రిక ప్రకటన విడుదల చేశారు. ఆగస్టు ఒకటి నుండి జిల్లా వ్యాప్తంగా గ్రామాలలో, పట్టణాల్లో వివిధ వార్డులలో స్థానికంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై సర్వేలు, అధ్యయన యాత్రలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. సర్వేలో వచ్చిన మంచినీటి సమస్య, మురుగు కాలువలు, రోడ్ల నిర్మాణాలు, పంట పొలాలకు నీటి సౌకర్యం తదితర సమస్యలపై తహసిల్దార్, మున్సిపాలిటీ కార్యాలయాల ముందు ధర్నాలు చేసి ప్రభుత్వాలకు వినతి పత్రాలు పంపాలని తెలిపారు. స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించకపోవడంతో నిధుల కొరతతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. మురికి కాలువలు తీయకపోవడం ద్వారా దోమలు పెరిగి ప్రజలు అనారోగ్యాలకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వర్షాలకు రోడ్లు గుంతల మయమై అనేక చోట్ల ప్రజలు రోడ్లపై వరి నాట్లు వేసి నిరసన తెలిపారని గుర్తు చేశారు. ప్రభుత్వం వెంటనే స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించి నిధులు కేటాయించి స్థానిక సమస్యలు పరిష్కరించి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని జిల్లా వ్యాప్తంగా అన్ని మండల, మున్సిపల్ కార్యాలయాల ముందు జరుగు ధర్నాలు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు.

## మియాపూర్‌లో గణేశ్ చతుర్థి వేడుకలలో

-పాల్గొన్న..యలమంచి ఉదయ్ కిరణ్



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి): మియాపూర్‌వినాయక చవితి పండుగను పురస్కరించుకొని మియాపూర్ టిఎన్ నగర్, న్యూ కాలనీ స్ట్రీట్, 4లో గణేశ్ చతుర్థి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలలో మియాపూర్ డివిజన్ జనరల్ సెక్రటరీ, యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ యలమంచి ఉదయ్ కిరణ్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. టి ఎన్ నగర్ అవిగ్నా యూత్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన గణేశ్ పూజలోనూ, న్యూ కాలనీ స్ట్రీట్, 4 శ్రీ సాయి యూత్ ఉత్సవ కమిటీ నిర్వహించిన పూజలోనూ ఆయనకు ఘన సత్కారం లభించింది. ఈ సందర్భంగా స్థానిక యువత, భక్తులు ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, మహిళలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

## ఖైరతాబాద్ గణనాథుడి దర్శనం చేసిన రంగారెడ్డి ప్రతినిధి

**హైదరాబాద్ తెలంగాణ వార్తల మార్గదర్శి లోకల్ గైడ్ వార్తా వేదిక, రంగారెడ్డి జిల్లా ప్రతినిధి పట్నం ప్రభాత్ అలియాస్ శ్రీనివాస్ శనివారము ఉదయం ప్రఖ్యాత ఖైరతాబాద్ గణనాథుడిని భక్తి శ్రద్ధలతో దర్శించుకున్నారు.**





లోకల్ గైడ్ షాద్ నగర్:- ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "ఖైరతాబాద్ వినాయకుడి మహిమాన్విత రూపం చూడగానే మనసుకు అపారమైన శాంతి కలిగింది. ప్రతి సంవత్సరం లక్షలాది భక్తులకు సాక్షాత్కార దైవానుభూతిని కలిగించే వినాయకుడి దర్శనం ఈ సారి కూడా భక్తి పరవశాన్ని అందించింది. ప్రజలందరికీ ఆరోగ్యం, ఐక్యత, సుఖశాంతులు ప్రసాదించాలని గణనాథుని మనస్ఫూర్తిగా కోరుకున్నాను" అని పేర్కొన్నారుభక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి క్యూలైన్లలో నిలబడి గణనాథుడిని దర్శించుకున్నారు. పోలీసు శాఖ, మహానగర పాలక సంస్థ, స్వచ్ఛంద సేవా సంఘాలు సమన్వయంతో చేసిన ఏర్పాట్ల కారణంగా దర్శనం ఎటువంటి అంతరాయం లేకుండా సజావుగా కొనసాగింది

## ఇరిగేషన్ ప్రాజెక్టు భూసేకరణ త్వరగా పూర్తి చేయాలి

- జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్.



గద్వాల,**లోకల్ గైడ్** :జవహర్ నెట్టెంపాడు లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు భూసేకరణను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో పెండింగ్ ఆయకట్టు భూ సేకరణ పురోగతి పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జవహర్ నెట్టెంపాడు లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు (కుడి కాలువ) భూసేకరణ పనులను వేగవంతంగా ఎటువంటి ఆలస్యం లేకుండా సకాలంలో పూర్తి చేయాలని సూచించారు. భూసేకరణ ప్రక్రియలో భాగంగా ఇప్పటికే రైతులకు నోటీసులు అందజేయ బడినందున, భూములు కోల్పోయిన రైతులకు నష్టపరిహారం కింద 99/బి, 100 ప్యాకేజీలకు అనుగుణంగా మంజూరైన చెక్కులను పూర్తిస్థాయిలో పంపిణీ చేయాలని అన్నారు. రైతులకు బకాయిలేని విధంగా మొత్తం పరిహారం చెల్లింపులు పూర్తిచేయాలని ఆదేశించారు. చెక్కులు స్వీకరించేందుకు నిరాకరించిన రైతులను ఒప్పించి, ప్రాజెక్టు ప్రాధాన్యతను వివరించి, భూసేకరణను వేగవంతం చేయడానికి రెవెన్యూ, ఇరిగేషన్ శాఖలు కృషి చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ సమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్ లక్ష్మీ నారాయణ, భూ సేకరణ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ శ్రీనివాసరావు, ఇరిగేషన్ ఎస్.ఈ రహీముద్దీన్, ఇరిగేషన్ శాఖ డి ఈ, ఏ ఈ లు, గద్వాల తహసిల్దార్ మల్లికార్జున్, ధరూర్ తహసిల్దార్ నరేందర్, తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షకుడు ఆర్టిస్ట్ మధు.

- గడ్డి, గోనె సంచులతో గణేష్ విగ్రహాల తయారకు ఎంతగానో కృషి.

- ఘనంగా సన్మానించిన హిందూ ఉత్సావ కేంద్ర సమితి సభ్యులు.



లోకల్ గైడ్/ తాండూర్: పర్యావరణ పరిరక్షకుడు ఆర్టిస్టు మధు అని హిందూ ఉత్సవ కేంద్ర సమితి సభ్యులు కొనియాడారు. శనివారం పర్యావరణ పరిరక్షణకై ఎంతగానో పాటుపడుతున్న మైక్రో ఆర్టిస్ట్ మధును హిందూ ఉత్సవ కేంద్ర సమితి సభ్యులు ఘనంగా సత్కరించి అభినందించారు.ఈ సందర్భంగా హిందూ ఉత్సవ కేంద్ర సమితి ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల నర్సింలు,రొంపల్లి సంతోష్, పర్యాద రామకృష్ణ లు మాట్లాడుతూ....ప్లాస్టిక్ ఆఫ్ ప్యారిస్ రకరకాల రసాయనాలతో విగ్రహాలను తయారుచేస్తూ, పర్యావరణానికి ఎంతో హాని కలిగించే నేటి సమాజంలో, పర్యావరణాన్ని కాపాడాలనే సంకల్పంతో సుమారు ఏడు సంవత్సరాలుగా పర్యావరణ పరిరక్షణకు నడుం బిగించారని అన్నారు. ఇందుకోసం నిత్యం ప్రజలలో చైతన్యం తీసుకువచ్చే విధంగా, తన వంతుగా గడ్డితో,గోనే సంచులతో వినాయకులను తయారు చేసి పర్యావరణ పరిరక్షణకు ఎంతగానో కృషి చేస్తున్నారని అన్నారు.ఈ సంవత్సరం కుమ్మరి వృత్తిదారులకు మద్దతుగా నిలిచేందుకు, మట్టికుండలతో వినాయకుడి తయారు చేయడం తాండూర్ తలమానికమంటూన్నారు. పర్యావరణ హితం కోసం అహర్నిశలు కృషి చేస్తున్న ఆర్టిస్ట్ మధుకు, హిందూ ఉత్సవ సమితి తరపున అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సమితి కోశాధికారి రోంపల్లి సంతోష్ కుమార్, అధికార ప్రతినిధి పర్యాద రామకృష్ణ, సహ కార్యదర్శి కోట్ల రాజకుమార్, సాంస్కృతిక కార్యదర్శులు కుమార్, వాల్మీకి, దివిటి ఎల్లప్ప తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలందరికీ ఆరోగ్యం, ఐక్యత, సుఖశాంతులు ప్రసాదించాలి.

ఎన్జీ కళాశాల మైదానంలోని గణనాథుని వద్ద నల్లగొండ జిల్లా హైందవశక్తి సభ్యులు ప్రత్యేక పూజలు.

హైందవ శక్తి జిల్లా అధ్యక్షులు సురకారపు యాదగిరి గౌడ్.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .(లోకల్ గైడ్) ప్రజలందరికీ ఆరోగ్యం, ఐక్యత, సుఖశాంతులు ప్రసాదించాలని హైందవ శక్తి జిల్లా అధ్యక్షులు సురకారం యాదగిరి గౌడ్ కోరారు.గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా హైందవశక్తి నల్గొండ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో నల్గొండ పట్టణంలోని ఎన్జీ కాలేజ్ మైదానంలో గణనాధుని పూజలో హైందవశక్తి జిల్లా అధ్యక్షులు సురకారపు యాదగిరి గౌడ్ శనివారం పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువకులందరు కూడా ఒక తాటిపై ఉండి గణేష్ నవరాత్రి ఉత్సవాలు జరుపుకుంటున్న అందుకు సంతోషం వ్యక్తం చేశారు. వినాయక చవితి ఉత్సవాలు సామరస్యానికి ఐక్యతకు ప్రతీక అని అన్నారు. ప్రతి ఒక్కరూ ప్రశాంత వాతావరణంలో భక్తిశ్రద్ధలతో నవరాత్రి



ఉత్సవాలు జరుపుకోవాలని కోరారు. హైందవశక్తి నల్గొండ పట్టణ అధ్యక్షులు ఎలిజాల శంకర్ మాట్లాడుతూ ప్రజలందరికీ ఆయురారోగ్యాలు ఆనందం కలగాలని కోరారు. ఇలాంటి ఉత్సవాలు సామాజిక , సౌభ్రాతృత్వానికి, ఐక్యతకు నిదర్శనం అన్నారు.పవిత్రమైన ఎన్ జి కళాశాలలో గణేష్ నవరాత్రి జరుపుకుంటున్న విద్యార్థినీ విద్యార్థులకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు .ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు మురళి, తాయ్, సాయిరామ్ నవీన్ ,హైందవశక్తి సభ్యులు దూదిగామ నాగరాజు, భూతరాజు గిరి, మామిళ్ళ వెంకన్న ఉట్కూరి ప్రశాంత్ విద్యార్థినిలు ,మహిళలు, యువకులు ,తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# అంధకారంలో హన్మాపూర్ గ్రామం.

- సుమారు 12 గంటల పాటు విద్యుత్ అంతరాయం.

- పట్టించుకోని విద్యుత్ అధికారులు.

- తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నమని గ్రామస్తుల ఆవేదన.



లోకల్ గైడ్/ తాండూర్: పెద్దేమల మండల పరిధిలోని హన్మపూర్ గ్రామంలో గత రాత్రి 9 గంటల నుంచి కరెంటు లేక గ్రామస్తులు కటిక చీకట్లో కొట్టుమిట్టా ఆడారు.విధి నిర్వహణలో కొంతమంది విద్యుత్ అధికారులు అలసత్వం వహిస్తున్నారని తీవ్ర విమర్శలు గుప్పిస్తున్నారు. ప్రజా సమస్యలను గాలికి వదిలేసి వారి ఇష్టానుసారంగా విధులు నిర్వర్తిస్తున్నారు అనే ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. గ్రామస్తులు తెలిపిన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి... హన్మాపూర్ గ్రామంలో శుక్రవారం రాత్రి 9 గంటల నుంచి శనివారం ఉదయం 9 గంటల వరకు విద్యుత్ సరఫరా పూర్తిగా బంద్ అయింది. దీంతో నైట్ అంతా విద్యుత్ లేకపోవడంతో దోమకాటుతో నిద్రలేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నామని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. అసలే వర్షాకాలం ఉండడంతో, దోమల బెడదతో డెంగ్యూ మలేరియా తదితర ప్రాణాంతక వ్యాధులు వస్తున్నాయి. కరెంట్ కోసం అధికారులకు ఫోన్ చేస్తే కనీసం ఫోన్ కూడా లిఫ్ట్ చేయరు.దీంతో, ఎవరికి చెప్పుకోవాలో తెలియక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సుమారు 12 గంటల పాటు విద్యుత్తు లేకపోవడంతో చిన్న పిల్లలకు నిద్రలేక, రోగాల బారిన పడుతున్నారని అన్నారు. అంతేకాకుండా తాగడానికి నీరు లేక ఇక్కట్లకు గురైయ్యమని అభిప్రాయం వ్యక్తం చేశారు.ఇప్పటికైనా ఉన్నతాధికారుల, స్థానిక ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి స్పందించి స్థానిక విద్యుత్ అధికారుల పైన కఠిన చర్యలు తీసుకొవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు

## ఘనంగా సిఐ శివ ప్రసాద్ జన్మదిన వేడుకలు

## -శుభాకాంక్షలు తెలిపిన..బోయిన మహేష్ యాదవ్




శేరిలింగంపల్లి, లోకల్ గైడ్ (ప్రతినిధి): మియాపూర్ పోలీస్ స్టేషన్ లో సిఐ శివ ప్రసాద్ జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. బీజేపీ రాష్ట్ర ఓబీసీ మోర్చా కార్యవర్గ సభ్యులు బోయిని మహేష్ యాదవ్ మర్యాద పూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..మీ ఆదర్శవంతమైన సేవలు ప్రజలకు నిత్యానందాన్ని కలిగిస్తూ, పోలీసు వ్యవస్థకి గౌరవాన్ని తెచ్చాయి. మీరు ఇంకా అనేక సంవత్సరాలు ప్రజాసేవలో ప్రజల మన్ననలు పొందాలి అని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు బాబు రెడ్డి, సురేష్, శ్రీనివాస్ యాదవ్, సలిం, రామకృష్ణ, సాయి రెడ్డి, కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## శిక్షణ పొందుతున్న సర్వేయర్లు నిజాయితీగా పని చేయాలి

- భూభారతి చట్టంలో రైతులకు ఎలాంటి సమస్యలకు తలుత్తకుండా సర్వేలు జాగ్రత్తగా శిక్షణ పొంది రైతులకు మేలు చేయాలి వికారాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్




వికారాబాద్ జిల్లా లోకల్ గైడ్:భూ సర్వే ప్రక్రియను సక్రమంగా చేపట్టేందుకు ఖచ్చితమైన అవగాహనకై శిక్షణను పొందాలని అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ తెలిపారు. శనివారం మద్గుల్ చిట్టంపల్లి లోని డిపిఆర్సి భవనంలో ఆగస్టు 18 నుండీ రెండవ విడత 50 రోజుల పని దినాల్లో లైసెన్స్ సర్వేయర్లకు శిక్షణనిచ్చే కార్యక్రమానికి అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ విచ్చేసిపలు సూచనలు,సలహాలు ఇచ్చారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ...



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి చట్టానికి అనుగుణంగా భూముల సర్వే నిమిత్తం శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. క్షేత్రస్థాయిలో వాస్తవికతను పరిశీలించి సర్వే నివేదికను అందజేయాల్సి ఉంటుందని దీనికి కచ్చితమైన శిక్షణను పొందాలని ఆయన తెలిపారు. రెండవ విడతలో వికారాబాద్ జిల్లాలో 107 మంది లైసెన్స్ సర్వేయర్లకు భూ భారతి చట్టంలో సర్వే నంబర్ల వారిగా సర్వేలు నిర్వహించి రైతుల ఇబ్బందిని తొలగించేందుకు గాను లైసెన్స్ సర్వేయర్లకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని ఆయన తెలిపారు.ప్రజలకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా,ఎలాంటి తప్పిదాలకు తావునీయకుండా శిక్షణ పొందాలని ఆయన సూచించారు.శిక్షణ సమయంలో స్పష్టమైన అవగాహన కలిగి ఉండేలా అవగాహన కల్పించుకోవాలని ఆయన తెలిపారు. ప్రస్తుతం శిక్షణ పొందుతున్న సర్వేయర్లు భూభారతి చట్టంలోని భూ సర్వేలు నిర్వహించాల్సి ఉంటుందని కలెక్టర్ తెలిపారు. భూ వివాదాలకు సంబంధించిన భూముల జోలికి వెళ్లకుండా, ప్రభుత్వ భూములను కూడా గుర్తించాల్సిన అవసరం ఉంటుందని ఆయన తెలిపారు.శిక్షణ కార్యక్రమంలో కార్యక్రమంలో డిఆర్ఓ మంగీలాల్, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏడి రామిరెడ్డి,డివిజన్ సర్వేయర్లు పాల్గొన్నారు

## గణేష్ నవరాత్రి ఉత్సవాలో పాల్గొన్న అదనపు కలెక్టర్లు లింగ్యా నాయక్ సుదీర్



వికారాబాద్ జిల్లా, లోకల్ గైడ్: వికారాబాద్ కలెక్టర్ కార్యాలయంలో జిల్లా అదనపు కలెక్టర్లు లింగ్యా నాయక్, సుధీర్ లతో పాటు వివిధ శాఖల అధికారులు, సిబ్బంది ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు.

ఆదివారం కలెక్టరేట్ గణేశుడి నిమజ్జనం చేయుచున్న సందర్భంగా గత మూడు రోజులుగా అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సుధీర్ స్వయంగా పాల్గొని అన్న ప్రసాదాలను ఉద్యోగులకు వడ్డించారు.

# నల్లగొండ జిల్లాలో బత్తాయి పంటను కాపాడేందుకు ప్రభుత్వానికి సూచనలు చేస్తాం.

తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ, రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి.




నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .( లోకల్ గైడ్). నల్గొండ జిల్లాలో బత్తాయి పంటను కాపాడేందుకు ప్రభుత్వానికి సూచనలు చేస్తామని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ మరియు రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి అన్నారు కమిషన్ రెండు రోజుల నల్గొండ జిల్లా పర్యటనలో భాగంగా శనివారం నల్గొండ జిల్లా కేంద్రంలోని ఉదయాదిత్య భవన్లో బత్తాయి రైతులు ,ఉద్యాన శాఖ అధికారులు,శాస్త్ర వేత్తలతో బత్తాయి రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు ,సూచనలు, సలహాలపై ఏర్పాటు చేసిన సమావేశంలో



ఆయన మాట్లాడుతూ కమిషన్ పర్యటనలో భాగంగా నల్గొండ జిల్లాలో నిడమనూరు మండలంలోని కొన్ని గ్రామాలలో బత్తాయి తోటలను పరిశీలించడమే కాకుండా, రైతులతో మాట్లాడడం జరిగిందని, నల్గొండ జిల్లా కేంద్రం సమీపంలో ఉన్న బత్తాయి మార్కెట్ ను సందర్శించి రైతులు, సమస్యలు,అభిప్రాయాలను తెలుసుకొన్నట్లు చెప్పారు. బత్తాయి రైతుల సమస్యలను , అభిప్రాయాలను క్రోడీకరించి సమగ్రమైన నివేదికను రాష్ట్ర ప్రభుత్వానికి సమర్పిస్తామని తెలిపారు. భవిష్యత్తులో బత్తాయి పంటను కాపాడేందుకు రాష్ట్ర ప్రభుత్వానికి సిఫారసు చేస్తామని చెప్పారు. నల్గొండ జిల్లాలో బత్తాయి రైతులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నట్లు కమిషన్ దృష్టికి వచ్చిందని, ముఖ్యంగా మార్కెట్లో మధ్య దళారీలు వ్యవస్థ, సౌకర్యాలు లేకపోవడం ,నిర్వహణ లోపం తమ దృష్టికి వచ్చినట్లు తెలిపారు. బత్తాయి మార్కెట్లో అన్ని సౌకర్యాలు కల్పించాల్సిన బాధ్యత మార్కెటింగ్ శాఖపై ఉందని ,రైతులు మార్కెట్ కు పంటను తీసుకొచ్చే విధంగా చూడాల్సిన అవసరం ఉందని ,పక్కనే ప్రైవేట్ మార్కెట్ నిర్వహించడం జరుగుతున్నదని, ప్రయివేట్ మార్కెట్ ను ప్రభుత్వ మార్కెట్ తో అనుసంధానం చేయాలని, నల్గొండలో బత్తాయి మార్కెట్ రైతులకు దగ్గరగా ఉండడమే కాకుండా, నమ్మకంగా ఉంటుందని ,ఈ మార్కెట్ ను ఇలాగే కొనసాగించాలని అన్నారు. హైదరాబాదు లాంటి దూర ప్రాంతానికి బత్తాయిని తీసుకువెళ్లడం రవాణా ఖర్చులతో పాటు, రైతులకు ఇబ్బంది కరంగా ఉంటుందని అన్నారు. సాంప్రదాయ పంటగా ఉన్న బత్తాయి పంటను నిర్లక్ష్యం చేస్తే రాబోయే కాలంలో నల్గొండ జిల్లాలో బత్తాయి పంట కనబడకుండా పోతుందని, అందువల్ల రైతులు సైతం ఈ విషయంపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి రైతు ఉత్పత్తి సంఘాలుగా ఏర్పాటు కావాల్సిన అవసరం ఉందని చెప్పారు.జిల్లా కలెక్టర్ అన్ని శాఖల అధికారుల సమన్వయంతో ఏ రకంగా బత్తాయి మార్కెట్ ను కాపాడవచ్చో ఆలోచించి తగు నిర్ణయం తీసుకోవాలని , బత్తాయి పండించే క్షేత్రాలకు వెళ్లి పరిశీలించి ఒక నివేదిక సమర్పించాలని సూచించారు. నల్గొండ జిల్లా వ్యాప్తంగా ప్రకృతి వ్యవసాయం వైపు రైతులు మొగ్గు చూపుతున్నారని ప్రభుత్వం వీరికి సహకరించి ధ్రువీకరణ వ్యవస్థ ఏర్పాటు చేస్తే అటు వినియోగదారునికి, ఇటు రైతులకు బాగుంటుందని సూచించారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ వ్యవసాయ రైతు సంక్షేమ కమిషన్ ఆదేశాల మేరకు బత్తాయి రైతులు ఎదుర్కొంటున్న సమస్యల పై ఒక నివేదికను తయారుచేసి ప్రభుత్వానికి సమర్పిస్తామని, బత్తాయి రైతులకు లాభం చేకూర్చే విధంగా శాస్త్రీయమైన పద్ధతిలో ఒక ప్రణాళికను రూపొందిస్తామని, బత్తాయి రైతుల సూచన మేరకు బత్తాయిని పాఠశాలలు, హాస్టల్స్ కు పంపిణీ చేసే విషయమై ప్రభుత్వానికి నివేదిస్తామని తెలిపారు. జిల్లాలో ఉద్యాన పంటలకు సంబంధించి ప్రత్యేకంగా క్లస్టర్ ఏర్పాటు చేయాలని, ఎక్స్టెన్షన్ ఆఫీసర్లను నియమించాలని జిల్లా కలెక్టర్ కమిషన్ దృష్టికి తీసుకువచ్చారు. భూవిధాల పరిష్కారంలో భాగంగా సాదా బైనామాల సమస్యలపై స్థానిక సమస్యలపై పరిశీలించి ప్రభుత్వానికి నివేదిక ఇస్తామన్నారు. కొండమల్లేపల్లి లో ఉన్న ఉద్యాన పరిశోధన కేంద్రాన్ని బలోపేతం చేసేందుకు చర్యలు తీసుకుంటామని ఆమె తెలిపారు. కమిషన్ సభ్యులు భూమి సునీల్ మాట్లాడుతూ బత్తాయి రైతులను కాపాడేందుకు రైతు ఉత్పత్తి సంఘాల ఏర్పాటు, ఆర్థిక చేయూతను అందిస్తే బాగుంటుందని అన్నారు. మరో సభ్యురాలు భవాని మాట్లాడుతూ బత్తాయి పంటను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని, రైతులు ప్రభుత్వంపై ఆధారపడకుండా ప్రైవేట్ పరంగా ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటు పై ఆలోచించాలని చెప్పారు. మరో సభ్యులు వెంకన్న యాదవ్ మాట్లాడుతూ బత్తాయి నర్సరీలను ప్రభుత్వ ఆధ్వర్యంలో బలోపేతం చేయాలని, కొండమల్లేపల్లి ఉద్యాన పరిశోధన క్షేత్రంలో సిబ్బందిని పెంచి పటిష్టం చేయాలని, చీడపీడలపై నిష్ణాతులను పిలిపించి అధ్యయనం చేయించాలని అన్నారు. మరో సభ్యుడు కేవీయన్ రెడ్డి మాట్లాడుతూ మల్లేపల్లి ఉద్యాన పరిశోధన కేంద్రాన్ని పటిష్టం చేసే విధంగా ప్రభుత్వానికి సూచనలు చేస్తామని , బత్తాయి రైతులకు న్యాయం జరిగేలా ప్రభుత్వానికి సిఫారసు చేస్తామని చెప్పారు . డైరెక్టర్ ఆఫ్ రీసెర్చ్ సురేష్ రెడ్డి మాట్లాడుతూ బత్తాయి మొక్కల లోపం వల్ల ఎక్కువ మంది రైతులు నష్టపోతున్నట్టు తాము గుర్తించామని,అలాగే చీడ పీడలు, వారి విపరీతంగా పెరిగిపోవడం వంటి కారణాలను గుర్తించామన్నారు. కొండమల్లేపల్లి లోని ఉద్యాన పరిశోధన కేంద్రాన్ని బలోపేతం చేసేందుకు చర్యలు తీసుకుంటామని, రైతులు ఎదుర్కొంటున్న చీడపీడల సమస్యను దూరం చేసేందుకు కృషి చేస్తామని చెప్పారు. ఈ సమావేశానికి హాజరైన బత్తాయి రైతులు ,రైతు ఉత్పాదక సంస్థల ప్రతినిధులు నంద్యాల నరసింహారెడ్డి, రాంరెడ్డి, కర్నాటి లింగారెడ్డి ,నూకల వెంకటరెడ్డి, అశోక్ రెడ్డి, అంజిరెడ్డి ,శ్రీనివాస్ రెడ్డి, జంగం రాజు ,సత్యనారాయణ రెడ్డి తదితరులు మాట్లాడుతూ నల్గొండలో బత్తాయి మార్కెట్ ను కాపాడాలని,మధ్య దళారి వ్యవస్థను నిర్మూలించాలని,సిప్రెస్ క్లస్టర్ ఏర్పాటు చేయాలని ,బత్తాయి పంటను స్థానికంగానే అమ్మేలా చూడాలనే,ప్రభుత్వ హాస్టళ్లు, పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలకు, ఆసుపత్రులకు బత్తాయిని ప్రభుత్వపరంగా సరఫరా చేసే విధంగా చర్యలు తీసుకోవాలని, బత్తాయి పండించే రైతులకు డ్రిప్, స్ప్రింక్లర్ సౌకర్యాలు కల్పించాలని, బత్తాయికి మార్కెట్ సౌకర్యాలు కల్పించాలని ,ప్రభుత్వ ఆధ్వర్యంలో మంచి నర్సరీల ఏర్పాటుచేసి నాణ్యమైన మొక్కలు సరఫరా చేయాలని, ఇప్పటి వరకు బత్తాయి పంటలు వేసిన నష్టపోయిన రైతులకు నష్టపరిహారం ఇవ్వాలని, బత్తాయి రైతులను ఉపాధి హామీకిఅనుసంధానం చేయాలని,బట్టయిలో రసాయన ఎరువులు వాడకుండా బయో మందులు వాడే విధంగా చేయాలని, ఉద్యాన శాఖ ద్వారా బత్తాయి పంటలు పండించే రైతులకు ఎప్పటికప్పుడు సూచనలు, సలహాలు ఇచ్చే విధంగా శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని, బత్తాయి పంటకు మద్దతు ధర కల్పించాలని, నల్గొండలో బత్తాయి ఫెస్టివల్ నిర్వహించాలని, ఇతర ప్రాంతాల మార్కెట్ లతో అనుసంధానం చేయాలని సూచించారు. వ్యవసాయ శాఖ జె డి బాబు మాట్లాడారు.అదనపు కలెక్టర్లు జే. శ్రీనివాస్, నారాయణ అమిత్ ,రాష్ట్ర జిల్లా ఉద్యాన శాఖ ఉపసంచాలకులు సుభాషిని, జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్, మార్కెటింగ్ శాఖ అధికారి ఛాయాదేవి, వ్యవసాయ కమిషన్ ఓ ఎస్ డి గోపాల్ ,ఆర్డీవోలు అశోక్ రెడ్డి, రమణారెడ్డి, ఉద్యాన శాఖ అధికారి అనంతరెడ్డి ,తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు

## ఉత్తమ సాహితీవేత్త రాంబాబుకు తెలుగు తేజం అవార్డు



తొర్రూరు (లోకల్ గైడ్)తెలంగాణ సామాజిక రచయితల వేదిక జిల్లా అధ్యక్షులు కవి, రచయిత , సాహితీ వేత్త తెలుగు భాషా పరిరక్షకులు ఇమ్మడి రాంబాబు ప్రతిష్టాత్మకమైన "తెలుగుతేజం" అవార్డుకు ఎంపికయ్యారు.ఈ సందర్భంగా శనివారం ఇమ్మడి రాంబాబు మాట్లాడుతూ ఐ. ఎస్. ఓ గుర్తింపు పొందిన అంతర్జాతీయ సాహితీ సంస్కృతిక సేవా సంస్థ శ్రీ శ్రీ కళావేదిక ఆధ్వర్యంలో గిడుగు రామమూర్తి జయంతి తెలుగు భాష దినోత్సవం పురస్కరించుకొని ఈనెల 31న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పల్నాడు జిల్లా నరసరావుపేటలో తనకు శ్రీ శ్రీ కళావేదిక అంతర్జాతీయ అధ్యక్షులు కత్తిమండ ప్రతాప్ తదితరులు అవార్డు ప్రదానం చేయనున్నారని చెప్పారు.తెలుగు భాష, తెలుగు సంస్కృతి, తెలుగు వైభవం, తెలుగు సాహిత్యం పరిరక్షణ కోసం రాంబాబు 25 ఏళ్లు గా తెలుగు భాష పరిరక్షణ కోసం విశేష కృషి చేస్తున్నందుకు తెలంగాణ తొలి ఏడాది రాష్ట్ర ప్రభుత్వం మండల ఉత్తమ సాహిత్య వేత్త గా అవార్డు అంద చేశారని రాంబాబు తెలిపారు. అనేక అంతర్జాల కార్యక్రమాల్లో సాహితి గోస్టులలో పాల్గొని జాతీయ అంతర్జాతీయ పురస్కారాలు అందున్నారు. అనేక అంతర్జాల కార్యక్రమాల్లో కూడా పాల్గొని సాహిత్య సేవ చేశారని ఆయన సేవలను గుర్తించి తెలుగు తేజం అవార్డును నేడు జరిగే కార్యక్రమంలో అందజేస్తున్నట్లు తెలిపారు.

## ద్విచక్ర వాహనాల దొంగల గ్యాంగ్ అరెస్ట్ చేసిన

-జగద్గిరి గుట్ట పోలీసులు, 22 బైకులు స్వాధీనం

-అభినందించిన..డిసిపి కే.సురేష్ కుమార్, ఏసిపి నరేష్ రెడ్డి



శేరిలింగంపల్లి, లోకల్ గైడ్ ప్రతినిధి): ద్విచక్ర వాహనాల దొంగల గ్యాంగ్‌ను పట్టుకొని అరెస్ట్ చేసిన జగద్గిరిగుట్ట పోలీసులు మొత్తం 22 బైకులు (విలువ రూ.42 లక్షలు) స్వాధీనం చేసుకున్నారు. గోల్లపల్లి శ్రీధర్, మిద్దె వీర కౌశిక్ గౌడ్, కట్ట మణికంఠ, గుత్తుల శ్రీనివాస్ కలిసి పలు ప్రాంతాల్లో (కేపీహెచ్‌బీ,



బోరబండ, అల్వాల్, జగద్గిరిగుట్ట) బైక్ దొంగతనాలు చేసి, వాటిని షేక్ నాగూర్ వలీకి అమ్మినట్లు పోలీసులు గుర్తించారు.నిందితులు 2025 ఆగస్టు 24 న జగద్గిరిగుట్ట వైన్‌షాప్ వద్ద దొంగతనం చేసిన కేటీఎం డ్యూక్ బైక్ కేసులో పట్టుబడ్డారు. విచారణలో మరో 21 బైకులు కూడా బయటపడ్డాయి. ఈ కేసును విజయవంతంగా ఛేదించిన జగద్గిరిగుట్ట క్రైమ్ టీమ్‌ను సైబరాబాద్ బలానగర్ డీసీపీ కే.సురేష్‌కుమార్, ఏసీపీ. పి. నరేశ్‌రెడ్డి జగద్గిరిగుట్ట టీంను అభినందించారు

## ఎమ్మెల్సీగా మాజీ క్రికెట్ కెప్టెన్ అజారుద్దీన్?



హైదరాబాద్, (లోకల్ గైడ్ ప్రతినిధి): గవర్నర్ కోట ఎమ్మెల్సీ పదవులపై తెలంగాణ కేబినెట్ కీలక నిర్ణయం తీసుకుంది. సుప్రీంకోర్టు తీర్పుతో రద్దయిన సిఫార్సులను మరోసారి పరిశీలించి, కోదండరాంతో పాటు మాజీ ఇండియా క్రికెట్ కెప్టెన్ మొహమ్మద్ అజారుద్దీన్ పేరును ఆమోదించింది. గతంలో అమీర్ అలీ ఖాన్ స్థానంలో ఈసారి అజారుద్దీన్‌కు అవకాశం కల్పించింది. అదే సమయంలో స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ ప్రకారమే నిర్వహించనున్నట్లు కేబినెట్ వెల్లడించింది. సెప్టెంబర్‌లో ఎన్నికలు జరపాలని నిర్ణయిస్తూ, ఎన్నికల కమిషన్‌కు లేఖ రాసింది. రిజర్వేషన్ లపై ఉన్న సీలింగ్ క్యాప్ ఎత్తివేతకు కూడా ఆమోదం తెలిపింది. జూబ్లీహిల్స్ ఉపఎన్నికల వాతావరణంలో అజారుద్దీన్ ఎమ్మెల్సీ ఎంపిక రాజకీయంగా ఆసక్తికరంగా మారింది.

## మత్తు పదార్థాల రవాణా, విక్రయాలపై ఉక్కుపాదం, డ్రగ్ మాఫియాపై కఠిన చర్యలు,నిరోధక కమిటీ సమావేశంలో,

జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్




నాగర్ కర్నూల్ జిల్లా**లోకల్ గైడ్ :**యువతను మత్తు బారిన పడనివ్వంజిల్లాలో మత్తు పదార్థాల నియంత్రణకు కఠిన వ్యూహం,, మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాల రవాణా, విక్రయం, వినియోగంపై గట్టి నిఘా ఉంచామని కలెక్టర్, స్పష్టం చేశారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరం లో శనివారం కలెక్టర్ అధ్యక్షతన మత్తు పదార్థాల నిరోధక కమిటీ జిల్లా స్థాయి సమావేశం జరిగింది. సంబంధిత శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు. మత్తు పదార్థాల నియంత్రణకు చేపట్టిన చర్యలపై చర్చించి, ఇకముందు అవలంభించాల్సిన చర్యలపై అధికారులకు జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ దిశానిర్దేశం చేశారు. గడిచిన రెండు మాసాలలో జిల్లాలో ఎక్సైజ్, పోలీస్ శాఖల అధ్వర్యంలో నిర్వహించిన దాడులు, పట్టుబడిన గంజాయి, అల్ప్రాజోలం ఇతర మత్తు పదార్థాలు, నమోదైన కేసుల గురించి అధికారులు వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, యువతను, విద్యార్థులను మత్తుకు బానిసలుగా మారుస్తున్న మాదకద్రవ్యాల రవాణా, విక్రయాలపై ఉక్కుపాదం మోపాలని సూచించారు. అవసరమైతే మాదకద్రవ్యాల విక్రేతలు, రవాణ చేసే వారిపై పీ.డీ యాక్టును ప్రయోగించేందుకు కూడా వెనుకాడబోమని హెచ్చరించారు. డ్రగ్స్ వాడకం వల్ల కలిగే దుష్పరిణామాల గురించి ప్రజలను చైతన్యపరచేందుకు విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. అన్ని పాఠశాలలు, కళాశాలల్లో ప్రహరీ క్లబ్స్, యాంటీ డ్రగ్ కమిటీలు క్రియాశీలక పాత్ర పోషించేలా చర్యలు తీసుకోవాలని విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. ఈ కమిటీలను బలోపేతం చేస్తూ పూర్తి స్థాయిలో అవి పని చేసేలా చూడాలన్నారు. కొంతమంది యువకులు మత్తు పదార్థాల వంటి హానికారకమైన మత్తు పానీయాల వల్ల యువకుల ఆరోగ్యాన్ని దెబ్బ తీయడంతో ఆరోగ్యం పై కూడా తీవ్ర దుష్ప్రభావం చూపుతుందని అన్నారు. పాఠశాలలు, కళాశాలలకు 100 మీటర్ల దూరం లోపు సిగరెట్లు, గుట్కాలు వంటి విక్రయాలు జరుగకుండా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు.ఈ సమావేశంలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్య విలువలను ఖూనీ చేస్తున్న మోడీ ప్రభుత్వం

-ఆర్టికల్ 130 సవరణ ప్రతిపక్ష ప్రభుత్వాల

-నిర్వీర్యానికి యత్నం..గాదగోని రవి



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి): భారత మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ (ఐక్య) (ఎంసీపీఐ యు) రాష్ట్ర కమిటీ సమావేశం ఆగస్టు 29, 30 తేదీలలో మియాపూర్ తాండ్ర రామచంద్రయ్య భవన్‌లో జరిగింది. సమావేశానికి అధ్యక్షత వహించిన ఎం.రమేష్ సారథ్యంలో రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి మాట్లాడుతూ..ప్రతిపక్ష పార్టీల ప్రభుత్వాలను అస్థిరపరిచేందుకు మోడీ ప్రభుత్వం రాజ్యాంగంలోని ఆర్టికల్ 130కి సవరణకు పూనుకుందని ఆందోళన వ్యక్తం చేశారు. బీహార్ లో 65 లక్షల ఓట్లు తొలగించడం ఎన్నికల కమిషన్ పాక్షిక వైఖరికి ఉదాహరణ అని విమర్శించారు. రైతుల పంటలకు మద్దతు ధర చట్టం అమలు చేయకపోవడం అన్యాయంబీ విదేశీ పత్తి దిగుమతులపై సుంకం తొలగించడం రైతులకు తీవ్ర నష్టం కలిగించిందని అన్నారు.నిత్యావసర వస్తువుల ధరలు మూడింతలు పెరిగినా శ్రమజీవుల వేతనాలు పెరగలేదని, పెట్టుబడిదారులే లాభపడుతున్నారని ఆరోపించారు. సిఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇచ్చిన హామీలలో కొన్నే అరాకొరగా అమలవుతున్నాయని, వర్షపాతం నష్టాల వల్ల ఇబ్బందులు పడుతున్న బాధితులకు తక్షణ సాయం అందించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర కమిటీ నాయకులు వల్లపు ఉపేందర్, గోనె కుమారస్వామి, వరికుప్పల వెంకన్న, వనం సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

## పంట నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లిస్తాం:

బాసర గోదావరి పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలి:

జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.





నిర్మల్ : లోకల్ గైడ్ :జిల్లాలో పంట నష్టపోయిన రైతులందరికీ చెల్లిస్తామని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ హామీ ఇచ్చారు.శనివారం బాసర మండలంలోని బిద్రెల్లి గ్రామంలో ఇటీవల భారీ వర్షాలు కురిసి, వరదల వల్ల నష్టపోయిన పంటలను కలెక్టర్ పరిశీలించారు. స్థానిక రైతులు వ్యవసాయ శాఖ అధికారులతో మాట్లాడుతూ నష్టపోయిన పంటలకు సంబంధించిన వివరాలను వారి నుంచి అడిగి తెలుసుకున్నారు. వ్యవసాయ శాఖ అధికారులు నష్టపోయిన ప్రతి ఎకరాకు సంబంధించిన పంట వివరాలను పకడ్బందీగా నమోదు చేసి ప్రతిపాదనలు పంపాలన్నారు. నష్టపోయిన ప్రతి రైతుకు పంట నష్టపరిహారం సహాయం అందేలా చర్యలు చేపట్టాలన్నారు. పంట నష్టపోయిన రైతులు ధైర్యపడవద్దని, ప్రభుత్వం నుంచి అందాల్సిన నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకుంటామని వారికి హామీ ఇచ్చారు.అనంతరం బాసర గోదావరి నది ప్రవాహాన్ని బ్రిడ్జ్ సమీపంలో పరిశీలించారు. కలెక్టర్ మాట్లాడుతూ, ఎగువ ప్రాంతం నుంచి నీటిని వదిలి నందున గోదావరి నది మునుపెన్నడూ లేని విధంగా ఉధృతంగా ప్రవహిస్తుందని, లోతట్టు ప్రాంత ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. ప్రజలు ఎవరు నీటి ప్రవాహం వైపుకు వెళ్లకుండా ఉండాలన్నారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా స్థానికంగా ఎస్డిఆర్ఎఫ్ బృందాలు అందుబాటులో ఉన్నాయన్నారు. ప్రవాహం వైపునకు వెళ్లకుండా నియంత్రించేలా పోలీసు వారు పటిష్ట పర్యవేక్షణ ఉంచాలన్నారు. ఆయా ప్రాంతాలలో పికెటింగ్ కేంద్రాలు నిరంతరం నిర్వహించాలని పోలీసులను ఆదేశించారు. భారీ వర్షాల వల్ల ఏర్పడిన ఆస్తి, పంట నష్టానికి సంబంధించిన వివరాలు ఆయా శాఖల అధికారులు సేకరిస్తున్నారని, త్వరలోనే ఈ వివరాలన్నింటినీ ప్రభుత్వానికి పంపి, నష్టపరిహారం, దెబ్బతిన్న వసతులకు సంబంధించి మరమ్మత్తులు చేపడతామని తెలిపారు.ఆ తర్వాత ఆలయం సమీపంలో వరద ప్రభావిత ప్రాంతాలను కలెక్టర్ పరిశీలించారు. వరద నీటిని ఖాళీ చేయించేలా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. పరదల వల్ల ప్రజలకు ఎటువంటి అనారోగ్య సమస్యలు తలెత్తకుండా ఉండేందుకు మెరుగైన పారిశుద్ధ్య పనులు చేపట్టాలన్నారు. ఈ సందర్శనలో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్ కిషోర్ కుమార్, జిల్లా వ్యవసాయ అధికారి అంజి ప్రసాద్, ఉద్యానవన పంటల అధికారి రమణ, తహసిల్దార్ పవన్ చంద్ర, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## రైతుల సమస్యలు తీర్చడం చేతకాకపోతే ముఖ్యమంత్రి గద్దె దిగాలే!

**రైతులకు యూరియా ఇవ్వలేని మీకు పాలించే అర్హత ఉన్నదా?**

**జిల్లాలో రైతులు గోసలు పడుతుంటే ఎమ్మెల్యే,మంత్రి నిద్రపోతున్నారా?**

**ప్రజల ఓట్లతో గెలిచిన మీకు ప్రజా సమస్యలపై బాధ్యత లేదా?**

**రైతుల పై పోలీసుల దాడి ఖండిస్తున్నాం! బీఎస్పీ జిల్లా అధ్యక్షులు బొదిగెలి శ్రీనివాస్**



నారాయణపేట జిల్లా ప్రతినిధి ఆగస్టు 30 (లోకల్ గైడ్ ): రాష్ట్రంలో రైతుల సమస్యలు పరిష్కరించడం చేతకాకపోతే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తక్షణమే గద్దె దిగాలని బహుజన్ సమాజ్ పార్టీ నారాయణ పేట జిల్లా అధ్యక్షులు (ఎమ్మెల్యే అభ్యర్థి) బొదిగెలి శ్రీనివాస్ డిమాండ్ చేశారు.శనివారం మరికల్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలో రైతులు యూరియా కోసం గోస పడుతుంటే రైతులపై పోలీసులు దాడి చేయడం కాంగ్రెస్ దౌర్జన్య పాలనకు నిదర్శనమన్నారు.రైతులు కనీసం యూరియా సరఫరా చేయడం చేతగాని మీకు రాష్ట్రాన్ని పాలించే అర్హత ఉన్నదా? అంటూ ప్రశ్నించారు. జిల్లాలో రైతులు ఇబ్బందులు పడుతుంటే జలాలో ఉన్న మంత్రి, ఎమ్మెల్యే నిద్ర పోతున్నరా అంటూ ధ్వజమెత్తారు.ప్రజల ఓట్లతో గెలిచిన మీకు ప్రజా,రైతు సమస్యలు పట్టవా అంటూ తీవ్రస్థాయిలో విమర్శించారు.ప్రజా పాలన పేరుతో గ్యారంటీ లేని పాలన సాగిస్తున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి రైతుల ఉసురు తగులుతుందన్నారు.ఈ కార్యక్రమంలో బీఎస్పీ సోషల్ మీడియా ఇంచార్జ్ అశోక్, బీఎస్పీ మండల నాయకులు నర్సిములు,అజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

## గుండెపోటుతో వైద్యుడు మృతి



లోకల్ గైడ్ న్యూస్ ఆగస్టు 31(కల్వకుర్తి)కల్వకుర్తి ప్రభుత్వ ఆసుపత్రిలోసివిల్ సర్జన్ గా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ ఎన్ రాములు నాయక్ శనివారం గుండెపోటుతో మృతి చెందాడు. రెండు రోజులుగా జ్వరం రావడంతో హైదరాబాదులోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా గుండెపోటు రావడంతో మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. నల్గొండ జిల్లా దేవరకొండకు చెందిన రాములు నాయక్ 18 నెలల నుండి కల్వకుర్తి ప్రభుత్వ ఆసుపత్రిలో విధులు నిర్వహిస్తున్నారు. తోటి వైద్యుని ఆకస్మిక మృతి పట్ల ఆసుపత్రి సూపరిండెడ్ డాక్టర్ శివరాం, వైద్య సిబ్బంది విచారం వ్యక్తం చేశారు. ఆయన ఆత్మకి శాంతి చేకూర్చాలని ప్రార్థించారు.

## వినాయకుడి ఆశీస్సులు అందరికీ ఉండాలి

జిల్లా కలెక్టర్ పట్నాయక్



నారాయణపేట జిల్లా ప్రతినిధి ఆగస్టు 30 (లోకల్ గైడ్): వినాయకుడి ఆశీస్సులు అందరికీ ఎల్లవే ళలా ఉండాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆకాంక్షిం చారు.నారాయణపేట కలెక్టర్ కార్యాలయంలో ప్రతిష్టించిన గణేష్ మండపంలో గణేశ పూజ లో జిల్లా కలెక్టర్ సిక్త పట్నాయక్ పాల్గొని పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం ప్రారం భించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లోకల్ బాడీ సంచిత్ గంగ్వర్, అదనపు కలెక్టర్ రెవిన్యూ ఎస్ శ్రీను జిల్లా అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చిరు వ్యాపారులపై జిహెచ్ఎంసి అన్యాయం

-ఖండించిన..మిద్దెల మల్లారెడ్డి



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి): చందానగర్ మంజీరా రోడ్డులో రోడ్డు విస్తరణ పేరుతో ఎలాంటి ముందస్తు నోటీసులు ఇవ్వకుండా అమాయక చిరు వ్యాపారుల షెడ్లు, డబ్బాలను తొలగించిన జిహెచ్ఎంసి అధికారుల చర్యను బీఆర్ఎస్ పార్టీ శేరిలింగంపల్లి నియోజకవర్గ ఉపాధ్యక్షులు మిద్దెల మల్లారెడ్డి తీవ్రంగా





ఖండించారు. పండగ రోజులలో కూడా చిన్న వ్యాపారులను ఇబ్బందులకు గురి చేయడం అన్యాయమని, వారికి ప్రత్యామ్నాయ స్థలాలు కల్పించిన తరువాతే ఇలాంటి చర్యలు చేపట్టాల్సిందని ఆయన అన్నారు. గడిచిన బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో ఇలాంటి అన్యాయం జరగలేదని గుర్తుచేస్తూ, అప్పట్లో హుడా కాలనీ రైల్వే స్టేషన్ సమీపంలో 50 లక్షల రూపాయల వ్యయంతో భారీ షెడ్డు నిర్మించి చిరు వ్యాపారులకు ఇచ్చినట్లు పేర్కొన్నారు. ప్రస్తుతం కూడా బాధితులందరికీ వెంటనే వ్యాపారం చేసుకునే స్థలాలు కల్పించి మౌలిక సదుపాయా లు అందించాలని ఆయన డిమాండ్ చేశారు

## దాతృత్వాన్ని చాటిన ఎమ్మెల్యే.

- హిందూ ఉత్సవ సమితికి రూ.4,01,116 ల భారీ విరాళం.

- ఆర్బీఓఎల్ సీఈఓ చేతుల మీదుగా నగదు అందజేత.

- హర్షం వ్యక్తం చేసిన హిందు ఉత్సవ సమితి సభ్యులు.



లోకల్ గైడ్/తాండూర్: తాండూర్ నియోజకవర్గం ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి మరోసారి దాతృత్వాన్ని చాటుకున్నారు.తాండూరు హిందూ ఉత్సవ సమితికి రు.4,01,116ల భారీ విరాళం ప్రకటించారు.వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా తన వంతుగా రూ. 4లక్షల 1వెయ్యి 116లను...శనివారం ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి సోదరుడు, ఆర్బీఓఎల్ సీఈఓ బుయ్యని శ్రీనివాస్ రెడ్డి నగదును హిందూ ఉత్సవ సమితి ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల నర్సింలుకు అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ...వినాయక చవితి పండగను శాంతియుతంగా జరుపుకోవాలని సూచించారు.ఆదివారం జరిగే వినాయక శోభాయాత్రలో ఎలాంటి అవరోధాలు, అటంకాలు లేకుండా ప్రశాంతంగా జరుపుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సమితి కోశాధికారి రొంపల్లి సంతోష్ కుమార్, అధికార ప్రతినిధి పర్యాద రామకృష్ణ, సహ కార్యదర్శి కోట్ల రాజ్ కుమార్, సాంస్కృతిక కార్యదర్శులు దావులయ్య, దేవగారి రమేష్, ప్రచార కార్యదర్శులు కుమార్ వాల్మీకీ తదితరులు ఉన్నారు.

## బాలింగ్ సత్తయ్య మెమోరియల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో

-వినాయక మండపాలకు బియ్యం పంపిణీ

-కాంగ్రెస్ నాయకులు..బాలింగ్ గౌతంగౌడ్



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి): వినాయక చవితి నవరాత్రుల భాగంగా బాలింగ్ సత్తయ్య మెమోరియల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఓల్డ్ హఫీజ్‌పేట్ 109వ డివిజన్ పరిధిలో ఏర్పాటు చేసిన వినాయక మండపాలకు బియ్యం పంపిణీ చేసారు. ఈ సందర్భంగా హఫీజ్‌పేట్ డివిజన్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు బాలింగ్ గౌతమ్ గౌడ్ మాట్లాడు..వినాయక మండప నిర్వాహకులకు బియ్యం అందజేశారు. ప్రతి సంవత్సరం ప్రజా పండుగల సందర్భంలో సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించడం ఫౌండేషన్ లక్ష్యమని ఆయన తెలిపారు. స్థానికులు ఈ కార్యక్రమాన్ని అభినందిస్తూ ప్రతీ సంవత్సరం ఇలాంటి కార్యక్రమాలు జరుగుతూ ఉంటే ప్రజలకు ఎంతో ఉపయోగా పడుతుంది. పండుగ సందర్భాలలో నాయకులు ముందుకు వచ్చి సహకరించడం మంచి విషయం అని పేర్కొన్నారు. మరోవైపు మండప నిర్వాహకులు కూడా వినాయక నవరాత్రులలో ఇలాంటి సహాయం చేయడం మా కోసం పెద్ద తోడ్పాటు అంటూ గౌతమ్ గౌడ్ కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ గౌడ్, వెంకటేష్, బాబు, భాస్కర్, మల్లేష్, సాయి, రంజిత్, రాకేష్, శ్రీధర్, కళ్యాణ్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పోరాటాలకు వేగుచుక్క"సీతారాంరెడ్డి"

## సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జి. నాగయ్య..

కామ్రేడ్ సీతారాం రెడ్డి సేవలను కొనియాడిన వివిధ వామపక్ష నేతలు..




లోకల్ గైడ్ తెలంగాణ (మహబూబాబాద్ జిల్లాప్రతినిధి): కమ్యూనిస్టు ఉద్యమంలో అలుపెరుగని ప్రజాపోరాటాల వేగుచుక్కగా సీతారాం రెడ్డి నిలిచాడని ఆయన సేవలను రాష్ట్ర సిపిఎం కార్యదర్శి కార్యవర్గ సభ్యులు జి నాగయ్య కొనియాడారు. నెల్లికుదురు మండలం బంజర గ్రామానికి చెందిన నెలకుర్తి సీతారాం రెడ్డి సంతాప సభ గుణగంటి రాజన్న అధ్యక్షతన జరిగిన సమావేశానికి ముఖ్య అతిథిగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జి. నాగయ్య ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ, చివరి శ్వాస దాకా కూడా కమ్యూనిస్టు కార్యకర్తగానే బ్రతకడం నిజమైన కార్యకర్త గా చరిత్రలో నిలిచిపోవడం ఖాయం అన్నారు, విప్లవ భావాలకు ఆకర్షితుడై పేద బడుగు బలహీన వర్గాల ప్రజల కోసం చేసిన పోరాటాలు అమోఘ మైనవని,ఆయన చేసినసేవలనుకొనియాడారు. దోపిడీ వ్యవస్థకు వ్యతిరేకంగా పెట్టుబడి భూస్వామ్య విధానాలకు వ్యతిరేకమైన ఉద్యమాలు చేయడంలో ముందు నిలిచారని అన్నారు. సీతారాం రెడ్డి ఆశయాలను ముందుకు తీసుకు వెళ్లడంలో కార్మికులు కర్షకులు రైతులు అందరూ కలిసి పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర నాయకులు జి. రాములు సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర నాయకులు చిన్న చంద్రన్న సిపిఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్. సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి రవి సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు శెట్టి వెంకన్న సమ్మెట రాజమౌళి, సిపిఐ ఎంఎల్ డివిజన్ నాయకులు సాయన్న, మున్సిపల్ వైస్ చైర్మన్ వెంకన్న అడ్వకేట్ దేగల సత్యనారాయణ,సిపిఎం మండల కార్యదర్శి ఇసంపేల్లి సైదులు నాయకులు పెరుమాండ్ల బాబు గౌడ్, నాగన్న, అనిల్ వీరన్న, సాయిలు తోట నరసయ్య బాణాల యాకయ్య ఉప్పలయ్య యాకుబ్ అశోక్ తదితరులు పాల్గొన్నారు

## చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడితే చర్యలు తప్పవు



గట్టు, లోకల్ గైడ్ :గ్రామాలలో అన్ని వర్గాల ప్రజలు కలిసి మెలసి ఉండాలని, చట్ట వ్యతిరేక పనులు చేపడితే వారిపై చర్యలు తప్పవని డీ ఎస్ పి మొగిలయ్య హెచ్చరించారు. గట్టు మండల పరిధి లోని రాయాపురం గ్రామం లో శనివారం పౌర హక్కుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఆర్డీ ఓ అలివేలు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమం లో అయన పాల్గొని మాట్లాడారు. పౌరుల హక్కులకు భంగం కలిగించకుండా, అందుకు అమలవుతున్న చట్టాలపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. మూఢ నమ్మకాలను రూపు మాపాలని, అసాంఘిక కార్యక్రమం కాలపాలకు దూరంగా ఉండాలన్నారు. ఆర్డీ ఓ మాట్లాడుతూ, రెవిన్యూ చట్టాలపై అవగాహన పెంచుకోవాలని తెలిపారు. కార్యక్రమం లో ఆర్ ఐ నాగిరెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.

## వినాయక విగ్రహాలకు పూజలు, అన్నదానాలు



గట్టు, లోకల్ గైడ్ :మండలంలోని పలు గ్రామాల్లో ప్రతిష్టించిన వినాయక విగ్రహాలకు, పిల్లలు, యువకులు భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహిస్తున్నారు. వినాయక ఉత్సవాల్లో భాగంగా మండపాల వద్ద శనివారం భక్తులు ప్రజలకు అన్నదాన కార్యక్రమాలను నిర్వహించారు. చాగదోన గ్రామంలో మాజీ ఎంపీపీ విజయకుమార్ గణేష్ మండపం చేరుకొని పూజలు ఆచరించారు. ఉత్సవ కమిటీ సభ్యులు ఆయనకు తీర్థ, ప్రసాదాలను అందజేశారు. ఆ యా గ్రామాల ప్రజలు, పిల్లలు, యువకులు పాల్గొన్నారు

## అత్యుత్తమ సేవలతోనే ప్రజల్లో గుర్తింపు

జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి



లోకల్ గైడ్ కరీంనగర్ ఆగష్టు 30:ఉద్యోగ విరమణ పొందిన సిడిపిఓ కు సన్మానం ప్రభుత్వ రంగంలో అత్యుత్తమ సేవలు అందించినప్పుడే ప్రజల్లో గుర్తింపు వస్తుందని, అప్పుడే వారి హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. ఐసిడిఎస్ కరీంనగర్ రూరల్ ప్రాజెక్టు సిడిపిఓగా విధులు నిర్వహిస్తూ ఉద్యోగ విరమణ పొందిన చింతపల్లి శ్రీమతిని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సన్మానించారు. నగరంలోని పద్మనాయక మినీ ఫంక్షన్ హాల్లో జరిగిన ఈ వేడుకకు హాజరైన కలెక్టర్ మాట్లాడుతూ మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖలో సిడిపిఓగా విధులు నిర్వహించిన శ్రీమతి మహిళలతో మమేకమై విధుల పట్ల అంకితభావంతో పనిచేశారని అన్నారు. ముఖ్యంగా శుక్రవారం సభలకు ఎక్కువమంది మహిళలను ఆహ్వానించి వారిలో చైతన్యం నింపారని తెలిపారు. ఉద్యోగ విరమణ అనివార్యమని, వారు కుటుంబ సభ్యులతో ఆయురారోగ్యంగా గడపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, మహిళా అభివృద్ధి సంక్షేమ శాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లా ప్రెస్ క్లబ్ స్టాఫ్ రిపోర్టర్ ల బ్రోచర్ ని ఆవిష్కరించిన జీఎం



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం : లోకల్ గైడ్ : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు రత్నకుమార్ ఆధ్వర్యంలో శనివారం సింగరేణి జీఎం పర్సనల్ ఐఆర్, పీఎం కవితా నాయుడు, జీఎం పర్సనల్ వెల్ఫేర్, సీఎస్ఆర్ జీ వీ కిరణ్ కుమార్ను జిల్లా ప్రెసై క్లబ్ సభ్యులు 33 మంది జిల్లా స్టాఫర్లు మర్యాదపూర్వకంగా కలిసి, జిల్లా ప్రెస్ క్లబ్ బ్రోచర్ని వారి చేతులమీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కవితా నాయుడు మాట్లాడుతూ సింగరేణి వార్తల సేకరణలో మీడియా ప్రతినిధులు ముందుండి కవరేజ్ అందిస్తున్నారని, జర్నలిస్టుల కృషి అభినందనీయమని పేర్కొని, జిల్లా ప్రెస్ క్లబ్ మీడియా ప్రతినిధులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగరేణి కార్పొరేట్ కమ్యూనికేషన్ వెల్ఫేర్ ఆఫీసర్ ఉదయ్, జిల్లా స్టాఫ్ రిపోర్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## యాదవులు రాజకీయంగా అభివృద్ధి చెందాలి

-టిపిసిసి ఓబీసీ విభాగం వర్కింగ్ చైర్మన్ వీరన్న యాదవ్



లోకల్ గాడ్ మహబూబాబాద్ జిల్లా పెద్దవంగర మండలలోయాదవులు రాజకీయంగా అభివృద్ధి చెందాలని టీపీసీసీ ఓబీసీ విభాగం వర్కింగ్ చైర్మన్ మేకల వీరన్న యాదవ్ తెలిపారు. శనివారం పెద్దవంగర మండల కేంద్రంలోని సాయి గార్డెన్ యాదవ ప్రతినిధులతో కలిసి సమావేశం నిర్వహించారు.సెప్టెంబర్ 5న మహబూబాబాద్ లో జరిగే గొల్ల, కురుమ సదస్సు పోస్టర్లు, కరపత్రాలను వీరన్న యాదవ్ తో కలిసి యాదవ నాయకులు ఆవిష్కరించారు.యాదవ సంఘం జిల్లా నాయకుడు చెవిటి సధాకర్ తో కలిసి వీరన్న యాదవ్ మాట్లాడారు. రాష్ట్ర జనాభాలో అత్యధికులైన యాదవులు, కురుమ సామాజిక వర్గానికి స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు.పాండవుల పక్షాన ధర్మం, న్యాయం ఉండటం వల్లనే శ్రీకృష్ణుడు పాండవుల పక్షాన నిలబడ్డారని, యాదవులు కూడ శ్రీకృష్ణుని మార్గంలో పయనించి దేశం, సమాజం కోసం ధర్మం కోసం నిలబడుతున్నారని గుర్తు చేశారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధంగా ఉండటం ఆహ్వానించదగిందన్నారు.గొల్ల, కురుమ, యాదవుల ఐక్యతతోనే రాజ్యాధికారం సాధ్యమవుతుందని తెలిపారు. పేద యాదవులకు సంక్షేమ పథకాలు వర్తింపజేయాలని, ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని కోరారు. సెప్టెంబర్ 5న మహబూబాబాద్ లో యశోద గార్డెన్ లో జరిగే గొల్ల కురుమ సదస్సును విజయవంతం చేయాలని కోరారు.ముఖ్య అతిథులుగా ప్రొఫెసర్ కంచ ఐలయ్య, ప్రభుత్వ చీఫ్ విప్ బీర్ల ఐలయ్య, మహబూబాబాద్ , డోర్నకల్ , పాలకుర్తి ఎమ్మెల్యేలు జాటోతు రాంచంద్రు నాయక్, మురళి నాయక్, మామిడాల యశస్విని రెడ్డిలు పాల్గొననున్నారని తెలిపారు. ఈకార్యక్రమంలో సూత్రపు రాజు యాదవ్-మహబూబాబాద్ జిల్లా ప్రెసిడెంట్, మేఖల శివ యాదవ్- ఓబిసి మహబూబాబాద్ జిల్లా వైస్ ప్రెసిడెంట్, చెవిటి సధాకర్,రాసాల సమ్మయ్య, రెడ్డబోయిన గంగాధర్, బొమ్మరబోయిన రాజు,భారీ వెంకటనారాయణ, ప్రవీణ్, రమేష్, సుభాష్ కుమారస్వామి, మల్లేష్, బసనబోయిన మహేష్.

## పానగల్లు ఒకటో వార్డులో ఆలకుంట్ల శివ ఆధ్వర్యంలో ఘనంగా వినాయక చవితి ఉత్సవాలు



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. (లోకల్ గైడ్).హిందువుల ఐక్యతకు జరుపుకునే పండుగ వినాయక చవితి అని ఆలకుంట్ల శివ కోరారు. శనివారం పానగలు ఒకటో వార్డులో ప్రతి ఒక్కవిగ్రహానికి సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలకుంట్ల శివ మాట్లాడుతూ ప్రజలందరూ,



ఆయురారోగ్యాలతో ,సుఖ, సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఇలాంటి ఉత్సవాలు ఐక్యతను, సామరస్య వాతావరణాన్ని పెంపొందిస్తాయన్నారు. నవరాత్రి ఉత్సవాలలో భాగంగా గణేష్ ని దర్శించుకోవడం వల్ల ప్రశాంతత. దైవభక్తి పొందుతున్న అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలకుంట్ల శ్రీ రాజ్, ఆలకుంట్ల వెంకన్న, ఓర్సు శివ, ఆలకుంట్ల వెంకన్న, గుండగోని పాపయ్య, ఆలకుంట్ల నాగరాజు, గండికోట సాయి, కుంచం నాగరాజు, శివ, బొంత విజయ్, ఓర్సు వెంకన్న, బొంత ఉదయ్, ఆకిటి సాయి, కోడదల సాయి, ఆలకుంట్ల పార్థు, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సారెస్పీని సందర్శించిన కలెక్టర్ వరద ఉద్ధృతిపై ప్రాజెక్టు అధికారులతో సమీక్ష

దిగువ ప్రాంతాల

ప్రజలను అప్రమత్తం చేయాలని ఆదేశం



నిజామాబాద్,లోకల్ గైడ్ : నిజామాబాద్ జిల్లా మెండోరా మండలం పోచంపాడ్ లో గల శ్రీరాంసాగర్ రిజర్వాయర్ ను జిల్లా కలెక్టర్ టి వినయ్ కృష్ణారెడ్డి శనివారం సందర్శించారు. ఏకధాటిగా కురుస్తున్న భారీ వర్షాలకు పెద్ద ఎత్తున ప్రాజెక్టులోకి వచ్చి చేరుతున్న వరద ప్రవాహాన్ని పరిశీలించారు. రిజర్వాయర్లో నీటిమట్టాన్ని పరిశీలించి ప్రాజెక్టు కు చెందిన అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎగువన గల గైక్వాడ్, విష్ణుపురి ప్రాజెక్టులు, బాలేగాం, బాబ్లీ బ్యారేజీలతో పాటు నిజాంసాగర్, గడ్డెన్నవాగు, కౌలాస్ నాల, లెండి ప్రాజెక్టుల మిగులు జలాలు గోదావరి, మంజీర ద్వారా వచ్చి చేరుతుండటంతో ఎస్సారెస్పీకి వరద ప్రవాహం పోటెత్తుతోందని అన్నారు. ఎస్సారెస్పీ బ్యాక్ వాటర్ ఏరియాలతో పాటు దిగువన గల లోతట్టు గ్రామాల పరిస్థితి గురించి కలెక్టర్ ఆరా తీశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఎస్సారెస్పీ పూర్తి స్థాయి నీటి మట్టం 1091.00 అడుగులు, 80.5 టీఎంసిలకు గాను, ప్రస్తుతం 1084.5 అడుగులు, 58.357 టీఎంసిల వద్ద నీరు నిలువ ఉందని తెలిపారు. పరీవాహక ప్రాంతాల్లో భారీ వర్షాలు కురుస్తుండడంతో ఎగువ ప్రాంతాల నుండి శనివారం మధ్యాహ్నం సమయానికి 4.90 లక్షల క్యూసెక్కుల ఇన్ ఫ్లో వస్తోందన్నారు. దీంతో 39 ఫ్లడ్ గేట్లతో పాటు వరద కాలువ, కాకతీయ, సరస్వతీ, లక్ష్మి మెయిన్ కెనాల్స్



ద్వారా దిగువకు 6 లక్షల క్యూసెక్కుల నీటిని వదులుతున్నామని కలెక్టర్ వివరించారు. వరద ఉద్ధృతి వల్ల రిజర్వాయర్ ఎగువ భాగంలోని కందకుర్తి, హున్సా, కొప్పర్గా, హంగర్గా తదితర గ్రామాలను వరద నీరు చుట్టుముట్టిన నేపథ్యంలో బ్యాక్ వాటర్ ను తగ్గించేందుకు ఎస్సారెస్పీ ద్వారా పెద్ద ఎత్తున 6 లక్షల క్యూసెక్కుల పైచిలుకు నీటిని దిగువ గోదావరి లోకి విడుదల చేయడం జరుగుతోందని కలెక్టర్ వెల్లడించారు. అయితే ప్రస్తుతం పరిస్థితి పూర్తిగా అదుపులోనే ఉందని, ఆయా శాఖల అధికారులను అప్రమత్తం చేసి క్షేత్ర స్థాయిలో ఎప్పటికప్పుడు వరద తీవ్రతను సమీక్షిస్తున్నామని అన్నారు. ప్రస్తుత లెవెల్ వద్ద నీటి నిల్వలను మెయింటైన్ చేస్తూ, ఎగువ నుండి వస్తున్న ఇన్ ఫ్లోకు అనుగుణంగా వరద జలాలను దిగువకు విడుదల చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఎస్సారెస్పీ దిగువ ప్రాంతాల ప్రజలు, రైతులు అప్రమత్తంగా ఉండాలని, చేపల వేట, ఈత సరదా కోసం ఎవరు కూడా గోదావరి పరీవాహక ప్రాంతం వైపు వెళ్లకూడదని కలెక్టర్ అన్నారు. ముఖ్యంగా కొడిచెర్ల, చాకిరియాల్, సావెల్, తడపాకల్, దొంచందా, గుమ్మిర్యాల్ గ్రామాల వద్ద ఎవరు కూడా గోదావరి వైపు వెళ్లకుండా కట్టుదిట్టమైన పర్యవేక్షణ జరపాలని అధికారులను ఆదేశించారు. అధికారులు, సిబ్బంది అందరూ అంకితభావంతో పనిచేయాలని, ప్రాణ నష్టం వంటి అవాంఛనీయ ఘటనలు సంభవించకుండా అవసరమైన అన్ని ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని హితవు పలికారు. భారీ వర్షాల నేపథ్యంలో జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో అప్రమత్తతతో కూడిన చర్యలు చేపడుతోందని అన్నారు . పరిస్థితి పూర్తిగా అదుపులోనే ఉందని, ప్రజలెవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని కలెక్టర్ భరోసా కల్పించారు. లో లెవల్ వంతెనలు, కాజ్ వేల మీదుగా, రోడ్ల పై నుండి వరద జలాలు ప్రవహిస్తున్న మార్గాలలో ప్రతి చోట అధికారులు, సిబ్బందిని అందుబాటులో ఉంచి, పరిస్థితులను ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నామని అన్నారు. వరద ప్రభావిత గ్రామాలు, లోతట్టు ప్రాంతాల ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించామన్నారు. ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని చర్యలు చేపడుతున్నామని, ప్రజలు కూడా అప్రమత్తంగా ఉంటూ అధికార యంత్రాంగానికి సహకరించాలని కలెక్టర్ కోరారు. కలెక్టర్ వెంట ఆర్మూర్ సబ్ కలెక్టర్ ప్రజ్ఞాన్ మాల్వియా, ఎస్సారెస్పీ, ఇరిగేషన్ అధికారులు శ్రీనివాస్, రామారావు, ప్రవీణ్ తదితరులు ఉన్నారు

## చేప పిల్లల ఉత్పత్తి కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్



నిజామాబాద్, లోకల్ గైడ్ : ఎస్సారెస్పీ ప్రాజెక్టుకు ఆనుకుని దిగువన గల పోచంపాడ్ చేప పిల్లల ఉత్పత్తి కేంద్రాన్ని కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి శనివారం పరిశీలించారు. ఈ కేంద్రంలో చేప పిల్లల ఉత్పత్తి కోసం చేపడుతున్న చర్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి, అధికారులకు వివరాలు అడిగి తెలుసుకున్నారు.



గంబూషియా చేప పిల్లలను పెంచుతున్న ఫిష్ పాండ్స్ ను సందర్శించారు. గంబూషియా చేప పిల్లలను పెద్ద సంఖ్యలో పెంచాలని, దోమలు వృద్ధి చెందకుండా మురుగు నీటి కాల్వలు, నిలువ నీటి గుంతలలో ఈ చేప పిల్లలను వదలాలని కలెక్టర్ సూచించారు. ముందుగా నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని అన్ని వార్డులలో మురుగు కాలువలలో గంబూషియా చేప పిల్లలను వదలాలని, అనంతరం బోధన్ భీమ్గల్ మున్సిపాలిటీలలో కూడా వదిలేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. కాగా, పూర్తి లక్ష్యం మేరకు నాణ్యమైన చేప పిల్లల ఉత్పత్తి జరిగేలా చూడాలని, ఉత్పత్తి కేంద్రంలో పైప్ లైన్ లు, ఇతర మరమ్మత్తు పనులు వెంటనే చేయించాలని జిల్లా మత్స్య శాఖ అధికారి ఆంజనేయ ప్రసాద్ కు కలెక్టర్ సూచించారు

## గణపతి విగ్రహాల ఆర్గనైజర్స్ కి దిశానిర్దేశాలు చేసిన జిల్లా ఎస్పీబి



లోకల్ గైడ్ నాగర్ కర్నూల్ జిల్లా:సోమవారం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రం లోని రూబీ గార్డెన్లో నాగర్ కర్నూల్ డిఎస్పి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణేష్మండపాలా యువక బృందాలతోఏర్పాటు చేసిన నిమజ్జనానికి సంబంధించిన పీస్ కమిటీ మీటింగ్ లో జిల్లా ఎస్ పి రఘునాథ్ వైభవ్ గైక్వార్ముఖ్య అతిధిగా పాల్గొన్నారు ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ గణేశ నిమజ్జన కార్యక్రమం ఎవరికీ ఎలాంటి ఆటంకం జరుగకుండా జరుపుకోవాలని సూచించారు జిల్లా కేంద్రం లోని వినాయక మండపలకు సంబందించిన ప్రతిమలను వేరే ప్రాంతం లో కాకుండా జిల్లా కేంద్రం లోని కేసరి సముద్రం లో నిమర్జనం చేసే విదంగా చర్యలు చేపట్టాలని కోరారు ఈ కార్యక్రమములో వివిధ మండలాల నుంచి దాదాపుగా 400 మంది గణపతి విగ్రహాల ఆర్గనైజర్స్ పాల్గొన్నారు , నాగర్కర్నూల్ జిల్లాలో



2000 విగ్రహాలను ఏర్పాటు చేశారని అన్ని విగ్రహాలు కు సంబంధించి మేము జియో టాగింగ్ చేశామని మా దగ్గర అంతా డాటా ఉందని మీరు తొమ్మిది రోజులు లోపలనే అన్ని విగ్రహాల నిమజ్జనాలు పూర్తి చేయాలని తెలిపారు, ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ సిఐ నాగర్కర్నూల్ ఎస్సై ఎలక్ట్రిసిటీకి సంబంధించిన ఎస్సీ నరసింహారెడ్డి నాగర్ కర్నూల్ ఎమ్మార్వో మరనాగర్కర్నూల్ మున్సిపల్ కమిషనర్ తో పాటు దాదాపుగా 400 మంది గణపతి విగ్రహ ఆర్గనైజర్స్ పాల్గొనడం జరిగింది

## డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ మహిళా అండ్ శిశు భద్రత ఆధ్వర్యంలో

-ఫ్యామిలీ, పాఠశాలలో కౌన్సిలింగ్

నిర్వహించిన..జాయింట్ కమిషనర్ గజరావు భూపాల్





శేరిలింగంపల్లి, లోకల్ గైడ్ (ప్రతినిధి): సైబరాబాద్ పరిధిలో షిటీమ్స్152 డికాయ్ ఆపరేషన్లు నిర్వహించి, 45 మందిని అసభ్యకార్యాలపై పట్టుకుని కేసులు నమోదు చేసి కౌన్సిలింగ్ నిర్వహించాయి. 15 ఫిర్యాదులు స్వీకరించి, 69 అవగాహన కార్యక్రమాలు, 4 కౌన్సిలింగ్ సెషన్ లు నిర్వహించారు. ఫ్యామిలీ కౌన్సిలింగ్ సెంటర్లో 23 కుటుంబాలకు కౌన్సిలింగ్ చేసి, పునరేకీకరణకు ప్రయత్నాలు జరిగాయి. ఏహెచ్ టియు అవగాహన కార్యక్రమాల్లో 125 మందికి మానవ అక్రమ రవాణా, సైబర్ మోసాలు, బాల్య వివాహాలు, బాల కార్మికులు మొదలైన అంశాలపై చైతన్యం కల్పించారు. నర్సింగి, రాజేంద్రనగర్, సనత్నగర్, మాధాపూర్ పరిధిలో దాడులు చేసి 13 ట్రాన్స్జెండర్స్, 2 మహిళలను రక్షించారు. సురక్షా కవచం కార్యక్రమాన్ని శ్రీరామ్ అకాడమీ ఇంటర్నేషనల్ స్కూల్లో ప్రారంభించి, 100 స్కూళ్లు లో విస్తరించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. పాఠశాల జోన్ లో ట్రాఫిక్ సమస్యల పరిష్కారానికి జాయింట్ సిపి డాక్టర్ గజరావు భూపాల్ స్కూల్ హెడ్లతో సమావేశమయ్యారు.

## ప్రధాన ఉపాధ్యాయునికి సన్మానం



నార్కెట్పల్లి ఆగష్టు 30(లోకల్ గైడ్) :తొండల్ వాయి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా నూతనంగా వచ్చిన శరత్ సార్ గారిని శాలువా తొ సన్మానించిన మాజీ ఉప సర్పంచ్ చింత సుధాకర్, మాజీ విద్యా కమిటీ చైర్మన్ బెల్లి ఎర్ర గోపాల్, యువ నాయకులుచింత విక్రమ్ ఉపాధ్యాయులు సత్యనారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు..

## ఏజెన్సీలో ఆదివాసి మహిళలపై దాడి చేసిన గిరిజనేతరులను

కఠినంగా శిక్షించాలి

ఆదివాసీ సంక్షేమ పరిషత్ మండల అధ్యక్షులు అభి



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల : లోకల్ గైడ్ :కొత్తగూడెం మండల కేంద్రం జీఎల్ నగర్ ఆదివాసీ మహిళా పై గిరిజనేతరుడు కొత్తగూడెంకు చెందిన ఎండీ పాషా మొబైల్ షాప్ నిర్వాహకుడు దాడి చేయడాన్ని ఆదివాసీ సంఘాలు తీవ్రంగా కండించారు. ఆదివాసీ సంక్షేమ పరిషత్ చర్ల మండలం అధ్యక్షులు కె అభి మాట్లాడుతూ భారత రాజ్యాంగం గుర్తించిన 5 వ షెడ్యూల్ ప్రాంతం అయిన ఏజెన్సీ ప్రాంతంలో ప్రత్యేక ఏజెన్సీ చట్టాలు ఉన్నపటికీ చట్టలకు విరుద్ధం గా బ్రతుకు దెరువు కోసం ఏజెన్సీ లోకి వలసలు వచ్చిన గిరిజనేతరులు తిరిగి ఆదివాసీల పైనే దాడులు చేస్తున్నారు. 1/59,1/70, ఎల్ టీ ఆర్ ( భూ బదలాయింపు నిషేధ చట్టం) పేసా-1996, ఆర్ వో ఎఫ్ ఆర్ 2006, ఏజెన్సీ లో వడ్డీ వ్యాపార నిషేధ చట్టం-1960 చట్టాలు అమలు చేయక పోవడం వల్లనే గిరిజనేతరులు దాడులకు చెలరేగుతున్నారని, ప్రభుత్వం ఏజెన్సీ చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలని, లేని యెడల ఆదివాసీలు నాన్ ట్రైబ్ దుండగులను తరిమికొడతామని, నినాదంతో దశాల వారిగా ఉద్యమానికి తిరుగు బాటు చేయక తప్పదని హెచ్చరించారు. ఏజెన్సీ గ్రామాల్లో ఉన్న ఆదివాసీలు ఏజెన్సీ ప్రాంత చట్టలు హక్కుల పై అవగాహనా ఎంతో అవసరమని, హక్కులపై శ్రద్ధ వహించి ఉండాలని, ఆదివాసీ యువత గిరిజనేతరుల అక్రమాలను తిప్పి కొట్టాలని, భారత రాజ్యాంగం ఏజెన్సీ ప్రాంత ఆదివాసీ ల కోసం గుర్తించిన చట్టాలు, హక్కులు అమలు కావాలంటే తిరుగు బాటు తప్పదని, యువత అప్రమత్తం గా ఉండాలని ఆవేదన వ్యక్తం చేశారు.

## అభ్యంతరాలు జిల్లా అధికారులకు పంపిస్తాం.

- వచ్చేనెల 2న ఓటర్ తుది జాబితా వెల్లడిస్తాం.

- ఇంచార్జ్ ఎంపీడీవో రతన్ సింగ్.- డ్రాఫ్ట్ ఓటర్ లిస్ట్, డ్రాఫ్ట్ పోలింగ్ స్టేషన్ పై ఆల్ పార్టీల నాయకుల సమావేశం.



లోకల్ గైడ్/తాండూర్: పెద్దేముల్ మండల పరిషత్ కార్యాలయంలో గ్రామ పంచాయతీ వారీగా, డ్రాఫ్ట్ ఓటర్ లిస్టు,డ్రాఫ్ట్ పోలింగ్ స్టేషన్ పై ఆల్ పార్టీ ప్రతినిధులతో శనివారం సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా రతన్ సింగ్ మాట్లాడుతూ... రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల కోసం ఓటర్ జాబితా మార్పులు, చేర్పులకు సంబంధించి మండల ఆయా రాజకీయ పార్టీలకు సంబంధించిన నాయకులతో సమావేశం నిర్వహించి, అభ్యంతరాలు స్వీకరించాము అని అన్నారు. మండల వ్యాప్తంగా అన్ని వార్డులకు సంబంధించి, ఓటర్ లిస్టు.... కుటుంబంలోని వ్యక్తులందరూ ఒకే వార్డులో ఉండే విధంగా ఓటర్ లిస్టు తయారు చేశామని ఆయన తెలిపారు.ఇంకా ఏమైనా అభ్యంతరాలు ఉంటే, తమ దృష్టికి తీసుకొస్తే, వాటిని పరిశీలించి జిల్లా అధికారులకు పంపిస్తాము అని స్పష్టం చేశారు. వచ్చేనెల రెండో తారీకు అన్ని గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో ఓటర్ తుది జాబితాను వెల్లడిస్తామని అన్నారు. కాగా పెద్దేముల్ మండల వ్యాప్తంగా మొత్తం ఓటర్ల సంఖ్య40828 ఉండగా, అందులో పురుషుల ఓటర్ల సంఖ్య 19804, స్త్రీల ఓటర్లు 21024ఉండగా, 308 వార్డులు, 308 పోలింగ్ స్టేషన్లు, ఉన్నట్లు ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఆయా రాజకీయ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## బిచ్చల తిమ్మాయిపల్లి గుముడాల బస్సు సౌకర్యాన్ని పునరుద్ధరించాలి

ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు

రాజుకుమార్‌గౌడ్ జిల్లా సహాయ కార్యదర్శి చాకలి అనిల్ డిమాండ్



లోకల్ గైడ్ / దౌల్తాబాద్ కొడంగల్ నియోజకవర్గం దౌల్తాబాద్ మండలంలో విద్యార్థుల తో కలిసి నిరసన తదనంతరం రాజు కుమార్ గౌడ్ అనిల్ మాట్లాడుతూ బిచ్చల్,తిమ్మాయిపల్లి,గుండాల గ్రామ నికి చెందిన దాదాపు 80 మందికి పైగా విద్యార్థులు ప్రతిరోజు చదువుకోవడానికి పాఠశాలకు కళాశాలలకు వెళ్తుంటారు అదేవిధంగా కోస్గిలో చదువుతున్న ఇంజనీరింగ్ విద్యార్థులు పాలిటెక్నిక్ తమ ఇంటి నుండి వెళ్లి విద్యను అభ్యసించడానికి బస్సు లు రాకపోవడంతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు విద్యకు దూరమవుతున్నారు గతంలో బిచ్చల్ తిమ్మాయిపల్లి, గుండాల గ్రామాల మధ్య బస్సు సౌకర్యం ఉండేది కానీ రోడ్డు సరిగ్గా లేదని నేపంతో కొంతకాలం క్రితం ఆ గ్రామాలకు బస్సు సౌకర్యాన్ని నిలిపివేశారు దీనివల్ల విద్యార్థులు ఎంతో నష్టపోతున్నారని ఎస్ఎఫ్ఐ నాయకులు వెళ్లి డిపో మేనేజర్ గారికి ఎన్నిసార్లు విన్నవించుకున్నప్పటికీ బస్సు సౌకర్యాన్ని పునరుద్ధరించడం లేదు కాబట్టి ఎస్ఎఫ్ఐ గా మేము డిమాండ్ చేసేది ఏందంటే బస్సు సౌకర్యాన్ని కల్పించి విద్యార్థులకు న్యాయం చేయాలని లేకుంటే బస్సు సౌకర్యం లేక ఇబ్బంది పడుతున్న 80 మందికి పైగా విద్యార్థులు వారి తల్లిదండ్రులతో బస్సు డిపోను ముట్టడిస్తామని హెచ్చరించిన స్పందన రావడం లేదు ఎటువంటి స్పందన రావడం లేదు కావున ఈరోజు విద్యార్థులతో కలిసి పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించడం జరిగింది ఎమ్మార్వో గారికి ఉత్తరం ఇవ్వడం జరిగింది . ఎస్ఎఫ్ఐ వికారాబాద్ జిల్లా అధ్యక్షులు రాజు కుమార్ గౌడ్ అనిల్ ఎస్ఎఫ్ఐ నాయకులు పాల్గొన్నారు

## భక్తి శ్రద్ధలతో అనుమాన్ పల్లకి సేవ.

- వైభవంగా శ్రావణమాస భజన సమాప్తి.

- బారి సంఖ్యలో పాల్గొన్న భక్తులు.



లోకల్ గైడ్/తాండూర్: పెద్దేముల్ మండల పరిధిలోని మంబాపూర్ గ్రామంలో శ్రావణమాసం చివరి శనివారాన్ని పురస్కరించుకొని హనుమాన్ పల్లకి సేవ ఊరేగింపు కార్యక్రమాన్ని అత్యంత భక్తి శ్రద్ధల మధ్య వైభవంగా జరుపుకున్నారు. గ్రామ పెద్దల సమక్షంలో ప్రజలందరూ శోభ యాత్రలో పాల్గొని, పుర వీధుల గుండా భజన బృందాలతో కలిసి భక్తి పాటలు ఆలపిస్తూ వీధి వీధినా శోభ యాత్రను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమం అనంతరం గ్రామంలోని హనుమాన్ దేవాలయం వద్ద భక్తులందరికీ హనుమాన్ దేవాలయ కమిటీ చైర్మన్ ప్రసాద్ గౌడ్ అన్నదానం నిర్వహించారు. ఇది ఇలా ఉంటే,గత నెల మొత్తం అత్యంత భక్తిశ్రద్ధలతో ఉపవాసాలు ఉంటూ హనుమాన్ మందిరంలో భజన కీర్తనలు కొనసాగించిన భజన బృందాన్ని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కోటపల్లి ఏఎంసి వైస్ చైర్మన్ నారాయణరెడ్డి, హనుమాన్ దేవాలయ కమిటీ చైర్మన్ వర ప్రసాద్ గౌడ్, గోపాలకృష్ణ దేవాలయ కమిటీ చైర్మన్ రాములు, ఎండోమెంట్ ఆఫీసర్ ప్రవీణ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు హర్షవర్ధన్ రెడ్డి, పంతులు ప్రశాంత్, భజన బృందం.. బల మల్లయ్య, లాలప్ప, విజయ్ కుమార్, భీములు, శ్రీనివాస్, నర్సింహులు, మంగలి నర్సింలు, రాములు, లాలప్ప ,శ్రీనివాస్, రాములు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ సాధారణ ఆసుపత్రిలో రోగి సాయకులకు అన్నప్రసాద పంపిణీ...

మెడికల్ సూపర్డెంట్ డాక్టర్ టి.ఉషారాణి



లోకల్ గైడ్ నాగర్ కర్నూల్ జిల్లా:వినాయక చతుర్థి సంబరాల్లో భాగంగా నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ సాధారణ ఆసుపత్రిలో శనివారం నాడు రోగి వెంట ఉన్న సహాయకులకు అన్నప్రసాద పంపిణీ చేశారు. ఆసుపత్రి మెడికల్ సూపర్డెంట్ డాక్టర్ టి ఉషారాణి మాట్లాడుతూ అన్నం పరబ్రహ్మ స్వరూపమని, అన్నదానం సానకోటికి గొప్ప సేవా కార్యక్రమనీ అన్నారు. వైద్యులు నర్సింగ్ ఆఫీసర్లు ఇతర సిబ్బంది సమన్వయంతో ఏర్పాటు చేసిన అన్నప్రసాద కార్యక్రమాన్ని రేసిడెంట్ మెడికల్ ఆఫీసర్ సివిల్ సర్జన్ డాక్టర్ రవిశంకర్ నాయక్ ప్రారంభించారు. మొదటగా ఆసుపత్రి ఆవరణలో ఏర్పాటు చేసిన మహాగణపతి స్వామి వారికి ప్రత్యేక పూజలను శాస్త్రోక్తంగా నిర్వహించారు.తీర్థ ప్రసాదల పంపిణీ అనంతరం నర్సింగ్ ఆఫీసర్లు సిబ్బంది ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగి వెంట ఉన్న సహాయకుల అందరికీ అన్న ప్రసాదాన్ని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వెయ్యి మందికి పైగా అన్న ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు డాక్టర్ రవి శంకర్ నాయక్, డాక్టర్ పి.పూర్ణిమ, నర్సింగ్ ఆఫీసర్లు ఎం ఆనంద్ కుమార్ ,ఎం కిరణ్, జానకి దేవి, కవిత, రాధ, కావేరి, సుమలత,విజయ,ఆంజనేయులు,అనిత,కృష్ణవేణి,నాగమణి, అరుణ్ కుమార్,మన్మోహన్ రెడ్డి,హెల్ప్ డెస్క్ ఇంచార్జ్ టి. యాదగిరి, మెడికో సోషల్ వర్కర్స్ డి.బాలమ్మ, విజయలక్ష్మి, ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పేద విద్యార్థుల చదువు దూరం చేసే కుట్ర

## ఇక్కడ నుండి తరలిస్తే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుంది.

ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఆకాష్ నాయక్ స్పష్టం.



( లోకల్ గైడ్ కొందుర్గ్ )కొన్ని చిన్న చిన్న సాకులు చూపిస్తూ కొందుర్గు మండల కేంద్రంలో ఉన్న గురుకుల బాలుర పాఠశాలను తరలించే కుట్రను మానుకోవాలని ప్రజాసంఘాలు గళమెత్తాయి. కొందుర్గు మండల కేంద్రంలో రోడ్డుకు అడ్డంగా బేటాయించి ఇక్కడ నుండి తరలించవద్దని నిరసన తెలిపారు.ఇప్పటికే విద్యలో చాలా వెనుకబడిపోయిందని, ఇక్కడి నుండి తమ ప్రాంతాలకు కాకుండా వేరే ప్రాంతాలకు తరలిస్తే పేద విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటారని విద్యార్థి సంఘాలు ఆందోళన వ్యక్తం చేశారు. నిరసన కార్యక్రమంతో ట్రాఫిక్ సమస్య తలెత్తడంతో పోలీసులు జోక్యం చేసుకొని నిరసన కార్యక్రమాన్ని అడ్డుకున్నారు.ప్రజాసంఘాల నాయకులు, విద్యాసంస్థల పట్ల ఆసక్తి కలిగిన స్థానికులు మాట్లాడుతూ



...స్వార్థపరులు సృష్టించిన చిన్న చిన్న సమస్యలను బూచిగా చూపించి గురుకుల బాలుర పాఠశాలను తరలించే ప్రయత్నం జరుగుతోంది. ఇది పేద విద్యార్థుల భవిష్యత్తును దెబ్బతీసే చర్య అని ఆగ్రహం వ్యక్తం చేశారు.విద్యార్థులు దూరప్రాంతాలకు వెళ్ళాల్సిన పరిస్థితి ఏర్పడితే వారి చదువుపై ప్రభావం పడుతుందని, బలహీన వర్గాల పిల్లలకు ఇది తీవ్ర అన్యాయం అవుతుందని పేర్కొన్నారు. ప్రభుత్వ లక్ష్యం విద్యను అందరికీ చేరవేయడం.కానీ ఇక్కడ జరుగుతున్న ప్రయత్నాలు ఆ లక్ష్యానికి విరుద్ధంగా ఉన్నాయి. ఉన్న సౌకర్యాలను మరింత అభివృద్ధి పరచాలి కానీ పాఠశాలను తరలించడం అనవసరమని స్పష్టం చేశారు.ఈ నేపథ్యంలో ప్రజాసంఘాల ఐక్యత ఆధ్వర్యంలో రేపు కొందుర్గు మండల కేంద్రంలో నిరసన కార్యక్రమం నిర్వహించనున్నట్లు వెల్లడించారు. పాఠశాలను తరలించే కుట్రను తక్షణమే విరమించుకోవాలని, లేకపోతే ప్రజలు తీవ్ర ఆందోళనకు దిగాల్సి వస్తుందని హెచ్చరించారు.ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఆకాశ్ నాయక్ మాట్లాడుతూ....గురుకుల బాలుర పాఠశాలను ఇక్కడి నుండి తరలిస్తే తీవ్ర పరిణామాలు తప్పవు. ఈ ప్రాంతం ముందే వెనుకబడింది. విద్యా వ్యవస్థలను బలోపేతం చేయాల్సిన అధికారులే, విద్యను దూరప్రాంతాలకు తరలించడం ద్వారా ప్రజలను ఇబ్బందులకు గురి చేయకూడదని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రజల ఆకాంక్షలు, విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని గురుకుల బాలుర పాఠశాలను మండల కేంద్రంలోనే కొనసాగించాలంటూ ఏకగ్రీవంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో దర్శన్, నిరటి రాజు , శివ మణికంఠ, సంతోష్, ఫయాజ్, సంతోష్ నాయక్, రమేష్ శంకర్, గణేష్ తదితర విద్యార్థులు పాల్గొన్నారు

## తెలంగాణ శాసనమండలి చైర్మన్ గుత్తా అధ్యక్షతన బిజినేష్ ,అడ్వైజరీ కమిటీ సమావేశం



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్).తెలంగాణ శాసన మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అధ్యక్షతన , తన ఛాంబర్ లో బిజినెస్ అడ్వైసరి కమిటీ , సమావేశం జరిగింది.ఈ సమావేశానికి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, శాసన సభ వ్యవహారాల మంత్రి శ్రీధర్ బాబు , డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్ , శాసన



మండలి ప్రతిపక్షనేత మధుసూధనా చారి, చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి , ఎమ్మెల్సీలు మహేష్ కుమార్ గౌడ్, నెల్లికంటి సత్యం , తెలంగాణ లేజిస్లేచర్ సెక్రెటరీ డా. నరసింహా చార్యులు . తదితరులు పాల్గొన్నారు.

## పాత కొత్తగూడెం ప్రాథమిక హెల్త్ సెంటర్లో ఉన్న సమస్యలు పరిష్కరించాలి

రెండు సంవత్సరాలుగా హాస్పిటల్ అభివృద్ధి నిధులు నిలిపివేత

సిపిఎం టౌన్ కార్యదర్శి లిక్కి బాలరాజు



భద్రాద్రి కొత్తగూడెం(లోకల్ గైడ్ జిల్లా ప్రతినిధి):పాత కొత్తగూడెం ప్రాథమిక హెల్త్ సెంటర్ లో గల సమస్యలను పరిష్కరించాలని సిపిఎం టౌన్ కార్యదర్శి లిక్కి బాలరాజు డిమాండ్ చేశారు. పాత కొత్తగూడెంలో గల ప్రాథమిక హెల్త్ సెంటర్లో ఉన్న సమస్యలు సిపిఎం బృందం అధ్యయనం చేసింది. ఈ సందర్భంగా బాలరాజు మాట్లాడుతూ హాస్పిటల్లో ఇద్దరు నర్సులు అవసరం ఉండగా ఒక్కరు మాత్రమే పనిచేస్తున్నారని, స్వీపర్ రిటైర్ అయ్యారని కొత్త స్వీపర్ పోస్టు ఇంకా మంజూరు కాలేదని తెలియజేశారు. అలాగే మినరల్ ఆర్వో వాటర్ ప్లాంట్ రిపేర్ లో ఉన్న పట్టించుకోవడంలేదని, డ్రగ్స్ స్టోర్ రూమ్ వర్షం వస్తే కురుస్తుందని దీనివలన మెడిసిన్ తడిసే ప్రమాదం ఉందని అన్నారు. హాస్పిటల్ డెవలప్మెంట్ సొసైటీ ద్వారా రావలసిన నిధులు రెండు సంవత్సరాల నుండి రాకపోవడం వలన హాస్పిటల్ అభివృద్ధి పనులు జరగడంలేదని, కనీసం ప్రహరీ గోడ కూలిపోతే నిర్మించడానికి కూడా డబ్బులు లేని దుస్థితి ఉందని ఆరోపించారు. ప్రహరీ గోడ లేకపోవడం వలన కుక్కలు పందులు పశువులు స్వైర విహారం చేస్తున్నాయని దీనివలన హాస్పిటల్ కి వచ్చే రోగులు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. హాస్పిటల్ సాయంత్రం నాలుగు గంటల వరకే ఉంటుందని తర్వాత పాత కొత్తగూడెం రెండు వార్డుల ప్రజలకు ఏ చిన్న ఆరోగ్య సమస్య వచ్చిన మూడు కిలోమీటర్ల దూరంలో ఉన్న పెద్ద ఆసుపత్రికి రావాల్సిందేనని అన్నారు.అందుకని హాస్పిటల్లో 24 గంటలు వైద్య సదుపాయం అందించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. హాస్పిటల్ అభివృద్ధికి నిధులు మంజూరు చేసి హాస్పిటల్ మరమ్మత్తులు చేయించాలని ఆర్వో వాటర్ ప్లాంట్ మరమ్మతులు చేయించాలని సీజనల్ వ్యాధులనుండి ప్రజలను కాపాడడానికి మెరుగైన వైద్య సదుపాయం అందించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బయ్యా, అభిమన్యు, టౌన్ కమిటీ సభ్యులు మంద నాగకృష్ణ,నాయకులు కుక్కల ముత్తేష్, షాహేబీ,జబ్బ సంధ్య తదితరులు పాల్గొన్నారు.

## దెబ్బతిన్న ఇండ్ల నివేదిక సమర్పించాలి



కామారెడ్డి ,లోకల్ గైడ్ : గడిచిన మూడు రోజుల పాటు కురిసిన అధిక వర్షాలతో దెబ్బతిన్న ఇండ్ల గుర్తింపు పూర్తిచేసి ,సమగ్ర నివేదిక సమర్పించాలని జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ అధికారులను ఆదేశించారు. శనివారం జిల్లా కలెక్టర్ తాడ్వాయి మండల కేంద్రంలో అధిక వర్షాలతో దెబ్బతిన్న ఇంటిని పరిశీలించి తక్షిణ సాయంగా ఇంటి యజమానులకు నష్టపరిహారంగా 5000 రూపాయలను అందించాలని తాసిల్దార్ ను ఆదేశించారు. అలాగే గ్రామంలో పారిశుధ్య పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వరుసగా కురిసిన అధిక వర్షాలతో దెబ్బతిన్న మరియు కూలిపోయిన



ఇళ్లకు ప్రభుత్వం నష్టపరిహారం నష్టపరిహారం చెల్లిస్తుందని అన్నారు. మండలంలో అన్ని గ్రామాలను పరిశీలించి దెబ్బ తిన్న ఇండ్ల వివరాలను అందించాలని తాసిల్దార్ ను ఆదేశించారు. వర్షాలు కురిసిన అనంతరం వ్యాధులు ప్రబలకుండా పరిశుద్ధ కార్యక్రమాలను పగడ్బందీగా నిర్వహించాలని సూచించారు . నీరు నిల్వ ఉండకుండా చూడాలని, నీరు నిలువ ఉన్నచోట ఆయిల్ బాల్స్ ను వేయాలని తెలిపారు . మిషన్ భగీరథ త్రాగునీరు సరఫరా లో ఇబ్బంది కలగకుండా చూడాలని అన్నారు . మండలంలో దెబ్బతిన్న పంచాయతీరాజ్ మరియు ఆర్ బి రహదారుల వివరాలను సేకరించి మరమ్మత్తు పనులు చేయాలని, విద్యుత్ సరఫరా లో సమస్య రాకుండా చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు

## నాగర్ కర్నూల్ వినాయక విగ్రహాలు నాగర్ కర్నూల్ చెరువులనే నిమజ్జనం



నాగర్ కర్నూల్ జిల్లా**లోకల్ గైడ్** :జిల్లా కేంద్రంలోని గణేష్ మండపాల నిర్వాహకులు శనివారం రోజు రూబీ గార్డెన్ లో సమావేశం నిర్వహించుకున్నారు.. ఈ సమావేశంలో నిర్వాహకులు మాట్లాడుతూ గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా చివరి రోజు నిమర్జనం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించుకోవాలని తెలిపారు ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కరెంటు పట్ల జాగ్రత్తగా ఉండి నిమజ్జనాన్ని ప్రశాంతంగా జరుపుకోవాలని సమావేశంలో మాట్లాడారు.. నాగర్ కర్నూల్ చెరువులోనే నాగర్కర్నూల్ వినాయకులను నిమర్జనం చేయాలని గతంలో నాగర్ కర్నూల్ పట్టణంలో గణేష్ ఉత్సవాలు మొదలైనప్పటి నుండి నాగర్ కర్నూల్ కేసరీ సముద్రం చెరువులోనే నిమర్జనం కార్యక్రమం నిర్వహిస్తూ వచ్చేవారు. ట్యాంక్ బండ్ నిర్మాణంలో భాగంగా ఈ నిమజ్జన కార్యక్రమాన్ని నాగనూల్ చెరువులో ఏర్పాటు చేశారు.. నాగనూల్ చెరువులో నిమర్జనానికి సంబంధించి ఏర్పాట్లు చేసినప్పటికీ ప్రధాన రహదారి నుండి కిలోమీటర్ లోపలికి వెళ్లాలి అలాగే బురుదా, పాములు ఎక్కువగా ఉంటాయని చీకట్లో ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని నిర్వాహకులు గుర్తు చేశారు.. వీటన్నిటిని దృష్టిలో పెట్టుకొని నాగర్ కర్నూల్ వినాయకులు నాగర్కర్నూల్ చెరువులోనే నిమర్జనం చేసే లా ఏర్పాట్లు చేయాలని గతంలోని నాగర్ కర్నూల్ ఆర్డీవో మరియు నాగర్ కర్నూల్ మున్సిపల్ కమిషనర్లకు వినతిపత్రం ఇచ్చారని తెలిపారు.. అనంతరం నాగర్ కర్నూల్ గణేష్ మండపాల నిర్వాహకులు సెప్టెంబర్ 4వ తేదీన 9వ రోజు నిమర్జనం కార్యక్రమం ఉంటుందని ఈ నిమజ్జన కార్యక్రమం నాగర్కర్నూల్ చెరువులోనే నిమర్జనం నిర్వహించుకుంటామని ఏకగ్రీవ తీర్మానం చేశారు. రేపు 5 రోజులలో చేసేవారు కూడా నాగర్కర్నూలు చెరువులోనే చేస్తామని తీర్మానం చేశారు.ఈ కార్యక్రమంలో నాగర్కర్నూల్ పట్టణ వినాయక మండప నిర్వాహకులు అందరూ పాల్గొన్నారు.



## గణంగా గంగకు బయలుదేరిన గణనాథుడు

కీసర ఆగస్టు30,(లోకల్ గైడ్)నాగారం పట్టణ కేంద్రంలోని శ్రీ ధరణి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్లో మేనేజ్మెంట్ శ్రీకర్ అండ్ శ్రీలక్ష్మి హాస్పిటల్ డెవలప్మెంట్ సీఈవో మద్దెల కరుణాకర్ ఆధ్వర్యంలో ఘనంగా ఐదు రోజులపాటు గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా శనివారం గణనాథున్ని నిమజ్జన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.

## సైబరాబాద్ సీపీవోలో రిటైర్మెంట్ ఫంక్షన్

-శుభాకాంక్షలు తెలియచేసిన సైబరాబాద్ కమిషనర్..అవినాష్ మహంతి



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి): సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో 14మంది పోలీస్ సిబ్బందికి గౌరవప్రదంగా రిటైర్మెంట్ ఫంక్షన్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సైబరాబాద్ సీపీ అవినాష్ మోహంతి, జాయింట్ సీపీ ట్రాఫిక్ డాక్టర్ గజరావు భూపాల్ హాజరయ్యారు. సీపీ రిటైరవుతున్న అధికారులకు



పెన్షన్ పత్రాలు అందజేసి, వారి విశిష్ట సేవలను కొనియాడారు. జాయింట్ సీపీ మాట్లాడుతూ..రిటైర్మెంట్ అనేది కేవలం పోలీస్ డిపార్ట్‌మెంట్ విడిచిపెట్టడం మాత్రమే కాదు, అనుభవాన్ని సమాజానికి అందించడం కూడా అని అన్నారు. రిటైరవుతున్న అధికారులలో రోడ్ సేఫ్టీ డీసీపీ ఎల్.సి. నాయక్, అడ్మిన్ ఏడీసీపీ రవిచందన్ రెడ్డి, బాలానగర్ ట్రాఫిక్ ఏడీసీపీ సత్య నారాయణతో పాటు మొత్తం 14మంది ఉన్నారు. ఈ వేడుక కార్యక్రమంలో పలువురు సీనియర్ అధికారులు, కుటుంబ సభ్యులు హాజరై, ఆత్మీయ వాతావరణంలో కార్యక్రమం జరిగింది.

# కాంగ్రెస్ పార్టీ నాయకులను సన్మానించిన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు



మిడ్జిల్ ఆగస్టు 30 (లోకల్ గైడ్):మిడ్జిల్ మండల పరిది లోని మల్లాపూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు కప్పేర చెంద్రకళ కాంగ్రెస్ పార్టీ నాయకులను కొప్పుల మధు, లింగం గౌడ్ లను శనివారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కొప్పుల మధు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలనలో తనకు ఇందిరమ్మా ఇల్లు అవకాశం కల్పించి బేస్మెంట్ బిల్లు లక్షరూపాయలు 100000తమా బ్యాంక్ ఖాతాలో పడిందని ఎంతోసంతోషంగా ఉందని ఆయన అన్నారు.రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వానికి కృతజ్ఞతగా తన గ్రామంలో పది సంవత్సరాల నుండి ప్రతి పక్షంలో కూడ కాంగ్రెస్ పార్టీ జెండా మోసిన నిజమైన గ్రామా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల ను శాలువతో సన్మానం చేసి సంతోషంతో వారికీ మిఠాయి తినిపించి తనకు ఇందిరమ్మా ఇల్లు ఇచ్చిన గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి,జిల్లా కలెక్టర్ విజయంద్ర బోయి కి,జడ్చర్ల నియోజకవర్గ ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి కి,మిడ్జిల్ మండల ఎంపీడీఓ గీతాంజలి కి, గ్రామ పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ కి ప్రత్యేకంగా ధన్యవాదాలు లబ్దిదారులు తెలుపుతున్నట్లు ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ మహిళాసంఘం అధ్యక్షురాలు యశోద, ఉపాధ్యక్షురాలు ఎల్లమ్మ,కార్యదర్శి అలివేల, గ్రామ మాజీ మహిళా సంఘం అధ్యక్షురాలు లక్షుమమ్మ, బుక్ కిపర్ అంజమ్మ,గ్రామా మహిళలు భాగ్యమ్మ, షామల, అంజమ్మ, పద్మా, మంగమ్మ, నర్సమ్మ గ్రామ యువకులు మల్లేష్, శ్రీను, నవీన్, మున్నా, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

# తెగిపోయిన లింగంపేట్ కుర్ద్ వాగు బ్రిడ్జ్





కామారెడ్డి ,లోకల్ గైడ్ : అధిక వర్షాలతో తెగిపోయిన లింగంపేట్ మండలంలోని లింగంపేట్ కుర్దు వాగు బ్రిడ్జిని జిల్లా కలెక్టర్ ఆశీస్ సాంగ్వాన్ శనివారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. కామారెడ్డి - ఎల్లారెడ్డి రూట్ లో ప్రధాన రహదారిపై గల బ్రిడ్జి కూలిపోవడంతో ఈ దారిలో రాకపోకలు నిలిచిపోయాయి. దీంతో రవాణాను పునరుద్ధరించడానికి ఆర్ బి శాఖ ఆధ్వర్యంలో జరుగుతున్న పనులను పరిశీలించారు . ఈ రూట్లో ప్రయాణించే ప్రజలకు ఇబ్బంది కలగకుండా యుద్ధ ప్రాతిపదికన బ్రిడ్జి పునరుద్ధరణ పనులు చేయాలని ఆర్ బి శాఖ ఈ ఈ మోహన్ ను ఆదేశించారు. ఎల్లారెడ్డి డివిజన్ లో దెబ్బతిన్న అన్ని రోడ్లు, బ్రిడ్జిల పునరుద్ధరణ పనులు వేగంగా జరిగేలా పర్యవేక్షించాలని సూచించారు . దెబ్బతిన్న ఇండ్లు, నష్టపోయిన పంటల వివరాలు త్వరగా సేకరించేలా పర్యవేక్షించాలని ఎల్లారెడ్డి ఆర్డిఓ పార్థసింహారెడ్డిని ఆదేశించారు.

## కొత్తగూడెంలో మైనింగ్ యూనివర్సిటీని ఏర్పాటు చేయాలి

## పెండింగ్ స్కాలర్షిప్, రియంబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలి

విద్యారంగ సమస్యల పరిష్కారంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

పిడియస్యూ రాష్ట్ర అధ్యక్షులు కాంపాటి పృథ్వీ



భద్రాద్రి కొత్తగూడెం(లోకల్ గైడ్ జిల్లా ప్రతినిధి):తెలంగాణ రాష్ట్రంలో సమస్యలు పరిష్కరించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని గడచిన రెండేళ్ల నుండి కాలయాపన తప్ప సమస్యల పరిష్కారం దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం అడుగులు వేయలేదని పిడియస్యూ రాష్ట్ర అధ్యక్షులు కాంపాటి పృథ్వీ అన్నారు. పిడియస్యు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించే విద్యార్థి పోరుబాటయాత్ర శనివారం కొత్తగూడెం చేరుకున్న సందర్భంగా అబ్దుల్ కలాం ఇంజనీరింగ్ కాలేజీలో విద్యార్థులతో సభ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్రంలో విద్యారంగానికి సరిపడ నిధులు కేటాయించకుండా సంక్షోభంలో నెట్టి విద్యార్థుల జీవితాలతో కాంగ్రెస్ ప్రభుత్వం చెలగాటం ఆడుతుందని అన్నారు. ఇప్పటికే రాష్ట్రంలో స్కాలర్షిప్ రియంబర్స్మెంట్ విడుదల చేయకుండా ఆశ్రమ వసతి గృహాలలోని విద్యార్థులకు కాస్మోటిక్,డైట్ చార్జీలు విడుదల చేయకుండా కాలయాపన చేస్తున్నారని అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బొగ్గు నిక్షేపాలకు పుట్టినిల్లు అని ఈ ప్రాంత విద్యార్థులకు,యువకులకు ఉపాధి కావాలంటే భద్రాద్రి జిల్లాలు మైనింగ్ యూనివర్సిటీ ఏర్పాటు చేయాల్సిందేనని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పిడియస్యూ జిల్లా నేత మునిగెల శివ ప్రశాంత్ మాట్లాడుతూ వసతి గృహాలలో విద్యార్థులు అసౌకర్యాల నడుమ తమ చదువులు కొనసాగిస్తున్నారని మరుగుదొడ్లు,సిథిలావస్థలో ఉన్న బిల్డింగుల మరమ్మతులు చేపట్టాలని,రక్షిత మంచినీరు,డైనింగ్ హాల్స్, వంట షెడ్లు తక్షణమే ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థి పోరుబాట యాత్ర కు సంఘీభావంగా వ్యవసాయ కార్మిక సంఘం,వ్యవసాయ కూలీ సంఘం నాయకులు జాటోత్ కృష్ణ టియుసిఐ నాయకులు సతీష్ సంఘీభావం ప్రకటించరు. ఈ కార్యక్రమంలో పిడియస్యూ నాయకులు సాయి, రామ్ చరణ్,అబ్దుల్ గని,జార్జ్, శ్రావణి,సంధ్య తదితరులు పాల్గొన్నారు.



# ఉత్తమ సాహితీవేత్త రాంబాబుకు తెలుగు తేజం అవార్డు



తొర్రూరు (లోకల్ గైడ్)తెలంగాణ సామాజిక రచయితల వేదిక జిల్లా అధ్యక్షులు కవి, రచయిత , సాహితీ వేత్త తెలుగు భాషా పరిరక్షకులు ఇమ్మడి రాంబాబు ప్రతిష్టాత్మకమైన "తెలుగుతేజం" అవార్డుకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా శనివారం ఇమ్మడి రాంబాబు మాట్లాడుతూ ఐ. ఎస్. ఓ గుర్తింపు పొందిన అంతర్జాతీయ సాహితీ సంస్కృతిక సేవా సంస్థ శ్రీ శ్రీ కళావేదిక ఆధ్వర్యంలో గిడుగు రామమూర్తి జయంతి తెలుగు భాష దినోత్సవం పురస్కరించుకొని ఈనెల 31న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పల్నాడు జిల్లా నరసరావుపేటలో తనకు శ్రీ శ్రీ కళావేదిక అంతర్జాతీయ అధ్యక్షులు కత్తిమండ ప్రతాప్ తదితరులు అవార్డు ప్రదానం చేయనున్నారని చెప్పారు.తెలుగు భాష, తెలుగు సంస్కృతి, తెలుగు వైభవం, తెలుగు సాహిత్యం పరిరక్షణ కోసం రాంబాబు 25 ఏళ్లు గా తెలుగు భాష పరిరక్షణ కోసం విశేష కృషి చేస్తున్నందుకు తెలంగాణ తొలి ఏడాది రాష్ట్ర ప్రభుత్వం మండల ఉత్తమ సాహిత్య వేత్త గా అవార్డు అంద చేశారని రాంబాబు తెలిపారు. అనేక అంతర్జాల కార్యక్రమాల్లో సాహితి గోస్టులలో పాల్గొని జాతీయ అంతర్జాతీయ పురస్కారాలు అందున్నారు. అనేక అంతర్జాల కార్యక్రమాల్లో కూడా పాల్గొని సాహిత్య సేవ చేశారని ఆయన సేవలను గుర్తించి తెలుగు తేజం అవార్డును నేడు జరిగే కార్యక్రమంలో అందజేస్తున్నట్లు తెలిపారు

# పదవి విరమణ పొందుతున్న మోహన్ సింగ్ కు సన్మానం



నిర్మల్ లోకల్ గైడ్ : కుబీర్ మండలం ఎంపీడీఓ కార్యాలయం లో విధులు నిర్వహించి పదవి విరమణ పొందుతున్న ఎంపీఓ మోహన్ సింగ్ ను శనివారం ఎంపీడీఓ కార్యాలయ సమావేశ హాల్ లో సన్మానించారు. మండల నాయకులు అధికారులు వారికి పూలమాలలు శాలువాలతో సన్మానించి జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భముగా మండల నాయకులు అధికారులు మాట్లాడుతూ మోహన్ సింగ్ ఎంపీఓ గా పదవులు పొంది ఎంతో క్రమశిక్షణతో, స్నేహపూర్వకంగా మెదిలి అందరి మన్ననలను పొందడం జరిగిందన్నారు. పదవి విరమణ అనేది అనివార్యమని, ప్రతి ఒక్కరూ పదవి విరమణ పొందుతారని, వారి శేష జీవితం సుఖ శాంతులతో, ఆయురారోగ్యాలతో, అష్ట ఐశ్వర్యాలతో ఉండాలని కోరారు. అనంతరం వివిధ శాఖల అధికారులు కుటుంబ సభ్యులు వారిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు కళ్యాణ్ గంగా చరణ్ అనిల్ బషీర్ దత్తు నగేష్ తహసీల్దార్ శివరాజ్ ఎంపీడీఓ సాగర్ రెడ్డి పంచాయతి కార్యదర్శి లు తదితరులు పాల్గొన్నారు.

## డీఎల్ఆర్ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి

## లాభాల వాటాలో 5000 ఇచ్చిన ఇప్పించిన ఘనత ఐఎఫ్టీయూసీ దే

ఐఎఫ్టీయూసీ కేజీఎం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్



కొత్తగూడెం (లోకల్ గైడ్ జిల్లా ప్రతినిధి):డిఎల్ఆర్ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం ఎల్లప్పుడు కృషి చేస్తానని కే జి ఎం ఏరియా ఐఎఫ్టీయూసీ వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్ అన్నారు. శనివారం జీకే ఓసి లో డిఎల్ఆర్ ఉద్యోగులను రజాక్ కలిశారు. వారి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామని, సింగరేణి లాభాల వాటాలలో కాంట్రాక్టు ఉద్యోగులకు ఐదువేల రూపాయల ఇప్పించిన ఘనత ఐఎఫ్టీయూసీ దే అని గుర్తు చేశారు. ఇంకా మెరుగైన వాటా ఇప్పించేందుకు కృషి చేస్తానని, ఐఎఫ్టియుసి యూనియన్ కార్మికుల, ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం పనిచేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గోపు కుమారస్వామి, భీముడు,పోశం శ్రీనివాస్, కాసర్ల సమ్మయ్య ఓస్లీ వసంత్ రవీందర్ లక్ష్మణ్ రాజు దుర్గా సింగ్, పిట్ట శీను, ఎం.శీను, కుమారి,పెద్దక్కలక్ష్మీ,అమృల్లా తదితరులు పాల్గొన్నారు.

## పదవీవిరమణ పొందిన పోలీసు అధికారులను ఘనంగా సన్మానించిన జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్.

గుండెపోటుతో మరణించిన పోలీసు కుటుంబానికి చేయూత చెక్కు అందజేత.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. (లోకల్ గైడ్ ).జిల్లా పోలీసు శాఖలో దాదాపు 37 సంవత్సరాల పాటు పని చేస్తూ పదవి విరమణ పొందిన ఏఎస్ఐ యం.డి జాఫర్, హెడ్ కానిస్టేబుల్ ఎస్.బక్కయ్యలను జిల్లా పోలీస్ కార్యాలయంలో యస్.పి శరత్ చంద్ర పవర్ ఘనంగా సత్కరించి వారు పోలీసు శాఖకు అందించిన సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా నల్లగొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ మాట్లాడుతూ పోలీస్ శాఖలో పనిచేస్తూ ప్రజలకు సేవలందిస్తూ పదవి విరమణ పొందడం అభినందనీయం అని అన్నారు. మీ యొక్క సేవలు, అనుభవాలు పోలీస్ శాఖకు చాలా అవసరం ఉంటాయని అన్నారు. ప్రతి ఉద్యోగికి పదవి విరమణ అనేది సహజం అని, పదవి విరమణ అనంతరం ఆయురారోగ్యాలతో సుఖంగా ఉండాలని అన్నారు. పదవి విరమణ పొందిన అనంతరం కూడా పోలీసు కుటుంబ సభ్యులేనని, ఏలాంటి ఇబ్బందులు, సమస్యలు ఉన్నా ఎల్లప్పుడు అండగా ఉంటామని అన్నారు. అనంతరం వారికీ అందవలసిన ఆర్ధిక సదుపాయాలను అందజేశారు. అనంతరం గత సంవత్సరం మిర్యాలగూడ రూరల్ పోలీస్ స్టేషన్లో పనిచేస్తూ గుండె పోటుతో మృతి చెందిన కానిస్టేబుల్ మోహన్ సతీమణి స్వాతి కి చేయూత ద్వారా రెండు లక్షల రూపాయలు అందజేసి జిల్లా యస్.పి శరత్ చంద్ర పవర్ పరామర్శించినారు, అనంతరం ఆయన మాట్లాడుతూ చనిపోయిన పోలీసుల కుటుంబాలకు పోలీస్ శాఖ అన్ని రకాలుగా అండగా నిలుస్తుందని, ప్రభుత్వం ద్వారా వారికి రావాల్సిన అన్ని రకాల లబ్ది సాధ్యమైనంత త్వరగా ఇప్పించేలా కృషి చేస్తామని చెప్పారు. పోలీస్ అధికారుల సంఘం ఆధ్వర్యంలో చనిపోయిన పోలీస్ కుటుంబాల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పి రమేష్,పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షుడు జయరాజు, సిబ్బంది పాల్గొన్నారు



## రోడ్డుకు అడ్డంగా ఉన్న చెట్లను తొలగించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



మిడ్జిల్ ఆగస్టు 30 (లోకల్ గైడ్): మిడ్జిల్ మండల పరిధిలోని మసీగుండ్లపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కావలి చెనయ్య ఆధ్వర్యంలో ఆర్టీసీ బస్సుల రాకపోకలు ఇబ్బందిగా ఉన్నటువంటి చెట్లని శనివారం జేసీబీ సాయంతో తొలగించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు శ్రీను, ఎన్ ఎస్ యు ఐ మండల అధ్యక్షులు శ్రీశైలం , గ్రామ నాయకులు రాజు రెడ్డి, రచలపల్లి నర్సింహా, కృష్ణ రెడ్డి, లాలు,రమేష్ ప్రశాంత్, శేఖర్ , భాస్కర్ రెడ్డి, ఆంజనేయులు,సురేష్, పవన్,తోపాటు గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## స్వాతి హత్య నరహంతకుడికి వెంటనే ఉరిశిక్ష విధించాలి

-భేరి రామచందర్ యాదవ్

శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి): వికారాబాద్ జిల్లా కామారెడ్డిగూడ గ్రామానికి చెందిన స్వాతి యాదవ్ను అత్యంత క్రూరంగా హత్య చేసిన నిందితుడు మహేందర్ రెడ్డికి ఫాస్ట్ ట్రాక్ కోర్టు ద్వారా విచారణ జరిపి వెంటనే ఉరిశిక్ష విధించాలి అని బీసీ ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు భేరి రామచందర్ యాదవ్ డిమాండ్ చేశారు. మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన అనంతరం జిల్లా ఎస్పీకి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..స్వాతి కుటుంబానికి న్యాయం జరిగే వరకు బీసీ ఐక్యవేదిక అండగా ఉంటుంది. ఇలాంటి సంఘటనలు మళ్లీ జరగకుండా కఠిన శిక్ష తప్పనిసరిగా ఉండాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్కే సాయన్న ముదిరాజ్, మధు యాదవ్, మాజీ ఎంపీపీ మల్లేష్, శంకర్ యాదవ్, మాజీ సర్పంచ్ లు నారాయణ యాదవ్, వెంకట దాసు, శ్రీశైలం యాదవ్, సుధాకర్ యాదవ్, యాదగిరి యాదవ్, సంపత్ యాదవ్, మహేందర్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో ప్రీ ప్రైమరీ తరగతులు ప్రారంభం

రాజేంద్రనగర్, (లోకల్ గైడ్): ప్రభుత్వ పాఠశాలలను మరింత బలోపేతం చేసేదిశగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంపిక చేసిన ప్రభుత్వ పాఠశాలలో ప్రీ ప్రైమరీ తరగతులను నిర్వహిస్తున్నట్లు రాజేంద్రనగర్ మండల విద్యాధికారి శంకర్ రాథోడ్ ఓ ప్రకటనలో తెలిపారు. అందరికీ నాణ్యమైన విద్య అందించే క్రమంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ఎన్నుకోబడిన కొన్ని పాఠశాలల్లో ఈ ప్రీ-ప్రైమరీ తరగతులను ప్రారంభించబోతున్నట్లు వెల్లడించారు. ఇందులో భాగంగానే రాజేంద్రనగర్ మండలంలోని శివరాంపల్లి, రాజేంద్రనగర్, అత్తాపూర్, వాంబె కాలనీ పాఠశాలలు ఎంపికైనట్టు తెలిపారు. 4 ఏళ్లు, ఆపై వయస్సు కలిగిన విద్యార్థులు ప్రీ-ప్రైమరీలో ప్రవేశానికి అర్హులన్నారు. ప్రతి పాఠశాలలో ఒక ప్రీ-ప్రైమరీ ఇన్స్ట్రక్టర్ పదవ తరగతి ఆ పై అర్హత గల వారు, ఒక ఆయా ( సహాయకురాలు) 7వ తరగతి అర్హత గల దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. వీరి నియామకానికి ఆగస్టు 30 నుంచి సెప్టెంబర్ 6 వ తేదీ 2025 వరకు అర్హత గల స్థానిక మహిళా అభ్యర్థుల నుంచి దరఖాస్తులు స్వీకరించబడుతాయాన్నారు. దరఖాస్తులు రాజేంద్రనగర్ మండల విద్యా కార్యాలయంలో స్వయంగా సమర్పించాలన్నారు. ఇతర వివరాల కోసం మండల విద్యా అధికారి రాజేంద్రనగర్ కార్యాలయంలో సంప్రదించాలన్నారు

## ఓటర్ లిస్టులో వార్డుల విభజన మార్పులు చేర్పులు చేయాలి

## ఓటర్ల సవరణకు సమయం ఇవ్వలి వివిధ పార్టీ నాయకులు

( లోకల్ గైడ్ షాద్ నగర్ )షాద్నగర్ : రాబోయే స్థానిక సంస్థల ఎన్ని కలకు దృష్టిలో పెట్టుకొని ఈనెల 28వ తేదీన ప్రచురించిన ఓటర్ లిస్టు లో వార్డు లను సవరించాలని సిపిఎం పార్టీ షాద్నగర్ డివిజన్ కార్యదర్శి వర్గ సభ్యులు శ్రీను నాయక్ ఫరూక్నగర్ మండల పరిషత్ అధికారి ఎంపీడీవో కు వార్డుల సమస్యలు ఇతర సమస్యలకు సంబంధించిన వినతి పత్రాన్ని అందజేశారు శనివారం నాడు అన్ని రాజకీయ పార్టీలతో ఎంపీడీవో కార్యాలయంలో సమావేశమయ్యారు ఈ సందర్భంగా శ్రీను నాయక్ మరియు ఇతర పార్టీల నాయకులు బి ఎస్ పి పార్టీ జిల్లా అధ్యక్షులు దొడ్డి శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి. టిడిపి పార్టీ మాజీ ఎంపీపీ చల్లా వెంకటేశ్వర్ రెడ్డి తదితరులు కలిసి ఓటరు జాబితా శాస్త్రీయబద్ధంగా లేదని వార్డుల విభజన ఒక క్రమ పద్ధతిలో అమర్చి మ్యాపు వేయాలని మరియు వీటి సవరణకు ఓటర్ లిస్టు గడువుని పెంచాలని ఒకే వార్డులో ఒకే మనిషికి రెండు ఓట్లను తొలగించాలని చనిపోయిన ఓట్లను తొలగించాలని అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు ఎంపీడీవోను కోరారు అదే విధంగా సిపిఎం పార్టీ డివిజన్ కార్యదర్శి వర్గ సభ్యులు శ్రీను నాయక్ మాట్లాడుతూ ఫరూక్నగర్ మండలంలోని కడియాల కుంట తండా గ్రామంలో వార్డులు విభజన శాస్త్రీయంగా గ్రామంలో వార్డుల విభజన అధికార పార్టీ నాయకులు తమకు అనుకూలంగా తమ స్వలాభం కోసం గ్రామంలో తమకు మద్దతిచ్చే ప్రజల ఓటర్ లిస్ట్ ను తయారు చేశారు ఇది సరైన పద్ధతి కాదు ఇట్టి విషయంపై ఉన్నత అధికారులు విచారణ జరిపి గ్రామంలో వార్డుల విభజన పారదర్శకంగా చేయాలని తమరిని కోరుతా ఉన్నాం అదేవిధంగా తండాలు గ్రామపంచాయతీగా ఏర్పడి మొదటిసారి ఫరూక్నగర్ మండలం కడియాల కుంట తండా గ్రామంలో ఎన్నికలు లేకుండా ఏకగ్రీవంగా కాబట్టి వార్డుల విభజన సక్రమంగా జరగలేదు కాబట్టి తండాలో ఒకటి రెండు మూడు వార్డులు విభజనలో అధికార పార్టీ నాయకులు తమకు అనుకూలంగా ఉన్న ప్రజల పేర్లే ఓటరు లిస్టు గా మారింది అదేవిధంగా ఒక వ్యక్తికి ఒకే గ్రామంలో ఒకే వ్యక్తికి రెండు ఓట్లు మూడు ఓట్లు ఉన్నాయి కాబట్టి ఇట్టి విషయంపై ఉన్నత అధికారులు చర్యలు తీసుకోవాల్సిందిగా కోరుతున్నాం అదేవిధంగా గత ప్రభుత్వం తండాలను గ్రామపంచాయతీలుగా చేసింది కానీ గ్రామంలో వార్డుల విభజన సక్రమంగా చేయలేదు కాబట్టి షాద్నగర్ నియోజకవర్గం లో తండాలు గ్రామపంచాయతీ అయిన తండాలలో వార్డులు విభజన రెవెన్యూ పంచాయతీరాజ్ మరియు బిఎల్ఓ సహకారంతో పారదర్శకంగా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని తమరిని మనవి చేస్తున్నాం

## "క్రీడలు ఆరోగ్యానికి ఎంతో మేలు ప్రతి ఒక్కరూ ఆటలలో పాల్గొనండి"

నల్లగొండ డి.ఎస్.పి శివరామిరెడ్డి .



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .(లోకల్ గైడ్).క్రీడలు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయని ప్రతి ఒక్కరు ఆటల్లో పాల్గొనాలని నల్లగొండ డిఎస్పి కె .శివరాం రెడ్డి పిలుపునిచ్చారు. నేషనల్ స్పోర్ట్స్ డే సందర్భంగా జిల్లా క్రీడల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో మేకల అభినవ్ స్టేడియంలో నిర్వహించిన రన్నింగ్ పోటీల విజేతలకు ఆయన తన కార్యాలయంలో శనివారం బహుమతులు అందజేశారు.ఈ సందర్భంగా డి.ఎస్.పి శివరామిరెడ్డి మాట్లాడుతూ సమాజంలో ప్రతి పౌరుడు శారీరక దారుణ్యం సంపూర్ణ ఆరోగ్యం కోసం ఆటల్లో పాల్గొనాలని కోరారు."శారీరక శ్రమనే ఆరోగ్యానికి మూలం. ఆరోగ్యమే మహాభాగ్యం కావున ప్రతి ఒక్కరూ ఆటలలో పాల్గొని నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలి" అని అన్నారు. జిల్లా క్రీడలు యువజన శాఖ ద్వారా జరుగుతున్న పోటీలు అభినందనీయమని తెలిపారు. జిల్లా కేంద్రంలోని అవుట్డోర్, ఇండోర్ స్టేడియాలు ప్రజలకు సౌకర్యవంతంగా ఉండటంతో అందరూ వాటిని ఉపయోగించుకోవాలని పిలుపునిచ్చారు.జిల్లా క్రీడల అధికారి ఎం.డి. యాకూబ్ అలీ మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థులకు ప్రభుత్వ పాఠశాలల్లో శిక్షణ ఇచ్చి జిల్లా, రాష్ట్ర, జాతీయస్థాయిల పోటీలకు సిద్ధం చేస్తామని తెలిపారు.

**విజేతలు:**

మొదటి బహుమతి: నాగరాజు మంగత నాయక్రెండవ బహుమతి: శ్రీనుమూడవ బహుమతి: కృష్ణలో గెలుపొందారు.ఈ కార్యక్రమంలో వాకర్స్ అసోసియేషన్ సభ్యులు పాలడుగు నాగార్జున, ప్రభాకర్ రెడ్డి, హనుమంతరావు, ప్రభాకర శర్మ, హరి తదితరులు పాల్గొన్నారు.

## లోక్ అదాలత్ లో కేసుల పరిష్కారానికి కృషి చేయాలి జూనియర్ సివిల్ జడ్జి కాసమల సాయి కిరణ్



లక్సట్టిపేట్:లోకల్ గైడ్:లక్షెట్టిపేట, ఆగష్టు 30: వచ్చే నెల13 న నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్ లో అధిక సంఖ్యలో రాజీకి అనుకూలమైన కేసుల పరిష్కారానికి న్యాయవాదులు, పోలీసులు తగినంత కృషి చేయాలని జూనియర్ సివిల్ జడ్జి సాయి కిరణ్ సూచించారు. శనివారం పట్టణంలోని న్యాయస్థానంలో న్యాయవాదులు, పోలీసులతో సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు.లోక్ అదాలత్ ద్వారా కక్షిదారులకు సమయంతో పాటు ఆర్థికంగా కూడా కలిసి వస్తుందని అంతే కాకుండా పెండింగ్ కేసులకు పరిష్కారం దొరుకుంతుందని అవగాహన కల్పించారు. న్యాయస్థానం పరిధిలోని కేసుల సత్వర పరిష్కారానికి అందరూ సహకరించాలని న్యాయమూర్తి కోరారు. ఈ సమావేశంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కోమిరెడ్డి సతన్న, గడికొప్పుల కిరణ్ కుమార్, కారుకూరి సురేందర్, అక్కల శ్రీధర్, ఏ జి పి సత్యం, భూమా రెడ్డి, జి పద్మ, సిహెచ్ సుమన్, సంతోష్, తిరుపతి స్వామి, లక్షెట్టిపేట సిఐ రమణమూర్తి,ఏఎస్ఐ రామయ్య, జన్నారం ఎస్సై గొల్లపల్లి అనూష, ఎక్సైజ్ ఎస్సై మౌనిక, దండేపల్లి ఎస్సై తాసిద్దిన్, హాజీపూర్ ఎస్సై స్వరూప్ రాజ్ పాల్గొన్నారు.

# ప్రేమించి పెళ్లి స్వాతి ని అతికిరాతకంగా చంపడం దారుణం

- మా బీసీ రాజ్యం వస్తది, అప్పుడు అక్రమార్కుల లెక్కలు తేలుస్తాం
- నిర్లక్ష్యంగా వ్యవహరించే చర్యలు తీసుకుంటాంపై చర్యలు తీసుకోమంటాం
- స్వాతి అని బిసి బిడ్డను కిరాతకంగా నరకడం దారుణ సంఘటన
- జరిగిన ఘటన గురించి శాసన మండలిలో మాట్లాడుతా
- కామారెడ్డి గూడలో బాధిత కుటుంబాలని పరామర్శించిన తీన్మార్ మల్లన్న



వికారాబాద్ లోకల్ గైడ్ తెలంగాణ: వికారాబాద్: మహేందర్ రెడ్డి అనే ఒక నరురూప రాక్షసుడు స్వాతి అనే మా బీసీ బిడ్డను నరికి చంపడం అమానుషమని ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న అన్నారు. శుక్రవారం వికారాబాద్ మండలం కామారెడ్డిగూడ గ్రామంలో ఇటీవల హత్యకు గురైన స్వాతి ఇంటికి వెళ్లి ఆవిడ కుటుంబ సభ్యులను పరామర్శించి, వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ప్రేమించి పెళ్లి చేసుకున్న బీసీ బిడ్డ స్వాతి ని మేడిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ఆమె భర్త మహేందర్ రెడ్డి అతి కిరాతకంగా హత్య చేయడం దారుణమన్నారు. హత్య జరిగిన రోజు ముందుగానే గ్రామం నుంచి మహేందర్ రెడ్డి తల్లిదండ్రులు వెళ్లారని తెలుస్తోందన్నారు. స్వాతి అనే మా బీసి బిడ్డను పైశాచికంగా ముక్కలుగా నరకడం అమానుషమని, మహేందర్ రెడ్డి కుటుంబం అంత కలిసి పక్కా ప్రణాళికతోనే చేసినట్లు ఉందని తెలిపారు. మేడిపల్లి సీఐ గోవింద రెడ్డి హంతకుడైన మహేందర్ రెడ్డి ఒక్కడినే అదుపులోకి తీసుకుని కుటుంబ సభ్యులను కాపాడడంపై అనుమానం వ్యక్తం చేస్తూ సీఐ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. హత్య కేసును తప్పుదోవ పట్టించే విధంగా పలు రెడ్డి పోలీసులు చూస్తున్నారని మండిపడ్డారు. అతి దారుణంగా చంపితే ఎన్కౌంటర్ చేయాల్సింది పోయి, రెడ్డి సామాజిక వర్గానికి చెందిన వాడు కావడంతో క్షేమంగా జైలుకు పంపిస్తున్నారన్నారు. వెంటనే మహేందర్ రెడ్డి కుటుంబాన్ని అరెస్ట్ చేయాలని పోలీసులను బాధ్యులను చేయాలని పేర్కొన్నారు. నమ్మించి మోసం చేసినా, తన భర్తతోనే ఉంటానని స్వాతి తెలిపినా, అతను దారుణంగా హత్య చేశాడంటే పరిస్థితి అర్థం చేసుకోవాలన్నారు. రాష్ట్రంలో బీసీ బిడ్డపై ఇలా జరుగుతుంటే ఇదేనా రెడ్డి పాలన అని ముఖ్యమంత్రిని ప్రశ్నించారు. ఒక బీసీ బిడ్డ అతిదారుణంగా హత్యకు గురతై ఒక మంత్రిని కూడా పంపలేదని, జరిగిన విషయాన్ని తెలుసుకోలేదన్నారు. ఖచ్చితంగా బీసీ సమాజం స్వాతి కుటుంబానికి అండగా ఉంటుందని, అధికారులపై చర్యల కోసం అవసరమైతే ఢిల్లీ వరకు వెళ్లేందుకు సిద్ధమని, శాసన మండలిలో సైతం ఈ అంశంపై మాట్లాడడం జరుగుతుందన్నారు. రాబోయేది బీసీ రాజ్యంమే నని, అప్పుడు అక్రమార్కుల లెక్కలు తేలుస్తామని హెచ్చరించారు. ఇప్పుడు నిర్లక్ష్యంగా వ్యవహరించే అధికారులపై తీవ్రమైన చర్యలు ఉంటాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న తో పాటు బిసి పొలిటికల్ జేఏసీ కోఆర్డినేషన్ కమిటీ చైర్మన్ సుధగాని హరిశంకర్ గౌడ్, బిసి పొలిటికల్ జేఏసీ సమన్వయకర్తలు వట్టే జానయ్య యాదవ్, ఎలబోయిన ఓదేలు యాదవ్, బిసి పొలిటికల్ జేఏసీ నాయకులు నాగరాజ్ గౌడ్, నరేష్ పటేల్, వెంకటేష్, విజయ్, సిద్ధగొని సుదర్శన్ గౌడ్, బొడ్డుపల్లి చంద్ర శేఖర్, రవీందర్, ప్రవీణ్, రంగయ్య, తదితరులు పాల్గొన్నారు

# మ్యాగ్నెట్ స్కూల్లో ఘనంగా ఫ్రూట్స్ డే సెలబ్రేషన్




( లోకల్ గైడ్ షాద్ నగర్ )షాద్నగర్ పట్టణంలోని మ్యాగ్నెట్ స్కూల్ ఆఫ్ ఎక్సెలెన్స్ లో ఫ్రూట్స్ డే ను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు వివిధ రకాల పండ్లు తీసుకుని రావడం జరిగింది. అనంతరం విద్యార్థులు ఉపాధ్యాయులు వివిధ రకాల పండ్లను ప్రదర్శించి, వాటి యొక్క ఉపయోగాలు విద్యార్థులకు వివరించడం జరిగింది. విద్యార్థులు జంక్ ఫుడ్ ను తీసుకోకుండా ప్రతిరోజు రకరకాల పండ్లను తీసుకోవాలని ఉపాధ్యాయులు వివరించారు. ఫ్రూట్స్ లో ఉండే విటమిన్స్ మరియు వాటి వల్ల విద్యార్థులకు కలిగే ఉపయోగాలను వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ వాజిద్, కరికులం డైరెక్టర్ వినోద్, ప్రిన్సిపాల్ ఆనంద్, వైస్ ప్రిన్సిపాల్ ఆసిఫ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి పర్యటనకు ముందస్తు ఏర్పాట్లు పరిశీలన జిల్లా ఎస్పి జానకి.,,



మహబూబ్ నగర్ జిల్లా ఆగస్టు 30 (లోకల్ గైడ్):(జిల్లా ప్రతినిధి ) సెప్టెంబర్ 3వ తేదీన మహబూబ్నగర్ జిల్లా ముసాపేట గ్రామం పరిధిలో గల ఎస్ జి డి ఫార్మా ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ 2వ యూనిట్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి పర్యటనను దృష్టిలో ఉంచుకొని,



జిల్లా ఎస్పీ డి. జానకి, శనివారం పర్యటన స్థలాలను స్వయంగా పరిశీలించారు. ఎస్పీతో పాటు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు మరియు దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి తో కలిసి బందోబస్తు ఏర్పాట్లపై చర్చించారు. భద్రతా చర్యలు, ట్రాఫిక్ నిర్వహణ, ప్రజా సౌకర్యాలపై సమగ్ర ప్రణాళికను రూపొందించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ వెంకటేశ్వర్లు, భూత్పూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రామకృష్ణ, మూసపేట ఎస్సై వేణుతో పాటు ఇతర పోలీసు అధికారులు, పాల్గొన్నారు.

# గణేష్ శోభాయాత్ర మార్గంలో జరుగుతున్న ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఎస్పీ డా. జానకి షర్మిల



నిర్మల్ : లోకల్ గైడ్ :నిర్మల్ పట్టణంలో జరగనున్న గణేష్ నిమజ్జన శోభాయాత్రకు సంబంధించి పోలీసు శాఖ సమగ్ర ఏర్పాట్లు చేపడుతోంది. ఈ క్రమంలో జిల్లా ఎస్పీ డా. జానకి షర్మిల శోభాయాత్ర సాగబోయే ప్రధాన రూట్‌ను,రహదారి మరమ్మతు పనులు,అలాగే బంగల్ పేట్ చెరువు వద్ద ఉన్న నిమజ్జన ఘాట్‌లను స్వయంగా పరిశీలించారు.శోభాయాత్ర దారిలో కాంట్రాక్టర్లు చేపడుతున్న బారికేడింగ్ పనులు, రహదారి మరమ్మతు పనులు, పటిష్టమైన సెక్యూరిటీ ఏర్పాట్లను పరిశీలించారు. భక్తుల రాకపోకలు సజావుగా సాగేందుకు బారికేడ్లు సరిగా ఏర్పాటు కావాలని, వర్షాల కారణంగా దెబ్బతిన్న రహదారులు వెంటనే మరమ్మతు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.అదే విధంగా,శోభాయాత్రలో భారీగా జనసమ్మర్థం ఏర్పడే ప్రాంతాల్లో ట్రాఫిక్‌ను సమర్ధవంతంగా నియంత్రించేలా ట్రాఫిక్ డైవర్షన్ ప్లాన్‌ను కఠినంగా అమలు చేయాలని, పలు కీలక జంక్షన్ల వద్ద ప్రత్యేక బృందాలను మోహరించాలని సూచించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ నిమజ్జన ఘాట్ వద్ద భక్తుల రద్దీ అధికంగా ఉంటుంది. కాబట్టి అక్కడ పటిష్టమైన బారికేడ్లు, లైటింగ్, డ్రౌన్ ప్రూఫ్ జాకెట్లు, రక్షణ బృందాలు సిద్ధంగా ఉంచాలని అధికారులను ఆదేశించారు.ఈ పరిశీలనలో జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిలతో పాటు,నిర్మల్ ఏఎస్పీ రాజేష్ మీన, పట్టణ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్, పోలీస్ సిబ్బంది ఉన్నారు

# ఈ రోజు షాద్ నగర్ లో శ్రీ లక్ష్మీ బాలాజీ టౌన్ షిప్ ప్రారంభం

ముఖ్యఅతిథిగా హాజరుకానున్న ఎమ్మెల్యేలు వీర్లపల్లి శంకర్, ప్రకాష్ గౌడ్

విశిష్ట అతిథిగా సినిమా నటి "రాశి" రాక




( లోకల్ గైడ్ షాద్ నగర్ )శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయం సమీపంలోని అభివృద్ధి చెందుతున్న షాద్ నగర్ పట్టణంలో ప్రతిష్టాత్మకంగా ప్రారంభించబోతున్న "శ్రీ లక్ష్మీ బాలాజీ టౌన్షిప్" వెంచర్ రేపు ఆదివారం ప్రారంభం కానుంది. ఈ టౌన్షిప్ లో డిటిసిపి మరియు రేరా అప్రూవల్ తో పాటు, భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా అన్ని ఆధునిక సౌకర్యాలతో రూపొందించబడిందనీ వెంచర్ నిర్వాహకులు పేర్కొన్నారు.ప్రాజెక్ట్‌లో విస్తృతమైన రోడ్లు, డ్రైనేజ్ సిస్టమ్, పార్కులు, అవెన్యూ ప్లాంటేషన్, క్లబ్ హౌస్, చిల్డ్రన్స్ ప్లే ఏరియా వంటి సౌకర్యాలు అందుబాటులో ఉండనున్నాయనీ, ప్రాజెక్ట్ ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి. ప్రకాశ్ గౌడ్ మరియు ప్రముఖ సినీ నటి రాశి హాజరై ఈ కార్యక్రమాన్ని శోభాయమానంగా చేయనున్నారనీ వారు పేర్కొన్నారు. "షాద్ నగర్ టౌన్ లో రియల్ ఎస్టేట్ రంగంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రాంతం. భవిష్యత్తులో మంచి రాబడి ఆశించే పెట్టుబడిదారులకు ఇది ఒక అద్భుతమైన అవకాశం" అని కంపెనీ ప్రతినిధులు మీడియాకు తెలిపారు.

# మహా ధర్నాకు ఉపాధ్యాయులు తరలి రావాలి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు లయన్ అశ్విని చంద్రశేఖర్



మహబూబ్నగర్ జిల్లాఆగస్టు 30(లోకల్ గైడ్)(దేవరకద్ర )ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయులకు ఆశని పాతంగా మారిన సి పి ఎస్ ను రద్దు చేసి ఓ పి ఎస్ ను పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ పి ఆర్ యు టి ఎస్ రాష్ట్ర శాఖ ఇచ్చిన పిలుపు మేరకు వచ్చే నెల సెప్టెంబర్ ఒకటిన హైదరాబాద్ లోని ఇందిరా పార్కు వద్ద నిర్వహిస్తున్న మహాధర్నా కు ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో తరలి రావాలని పి ఆర్ టి యు టి ఎస్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు లయన్ అశ్విని చంద్రశేఖర్ పిలుపు నిచ్చారు.మహా ధర్నాకు ఉపాధ్యాయులను సమాయత్తం చేస్తూ శనివారం దేవరకద్ర మండలం లక్ష్మీ పల్లిలోని ప్రాథమిక పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ల ఆవరణలో గోడ పత్రిక ను, నినాదాల కార్డులను ఉపాధ్యాయులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అశ్విని చంద్రశేఖర్ మాట్లాడుతూ పి ఆర్ టి యు టి ఎస్ ఉపాధ్యాయ శాసన మండలి సభ్యులు పింగళి శ్రీపాల్ రెడ్డి నేతృత్వంలోని పి ఆర్ టి యు టి ఎస్ రాష్ట్ర అధ్యకులు గుండు లక్ష్మణ్ , ప్రధాన కార్యదర్శి పులగం దామోదర్ రెడ్డి ల సారథ్యంలో నిర్వహిస్తున్న మహా ధర్నాకు జిల్లా అధ్యక్షులు మదన్ మోహన్ యాదవ్, ప్రధాన కార్యదర్శి జి.సుధాకర్ రెడ్డి, గౌరవ అధ్యక్షులు బుచ్చారెడ్డి ల ఆధ్వర్యంలో జిల్లా నుంచి ఉపాధ్యాయులు భారీ సంఖ్యలో తరలి వెళ్తున్నట్లు తెలిపారు. ఎన్నికల ప్రణాళికలో ఇచ్చిన హామీ మేరకు ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయుల సంక్షేమానికి తీవ్ర విఘాతం కలిగిస్తున్న సి పి ఎస్ ను రద్దు చేసి ఓ పి ఎస్ ను పునరుద్ధరించాల్సిన బాధ్యత ప్రభుత్వం పై ఉందని అన్నారు.సి పి ఎస్ ను రద్దు చేసేంత వరకు పి ఆర్ టి యు పోరాటం చేస్తుందని అన్నారు. సి పి ఎస్ రద్దుయే ప్రధాన లక్ష్యంగా మొదటి నుంచి పోరాటం చేస్తున్న సంఘం ఏదైనా ఉందంటే ఆ సంఘం పి ఆర్ టి యు టి ఎస్ ది మాత్రమేనని అన్నారు.పి ఆర్ టి యు టి ఎస్ సెప్టెంబర్ ఒకటిన నిర్వహించే మహా ధర్నాకు ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాల ఇంచార్జి హెచ్ యం అస్రఖాద్రి , ప్రాథమిక పాఠశాల హెచ్ యం ఎస్.కల్పన, ఉపాధ్యాయులు దోమ శంకర్, మదన్ మోహన్, తూడి నాగేశ్వర్ రెడ్డి, కావాలి సుజాత తదితరులు పాల్గొన్నారు.

# నిర్లక్ష్యంగా వ్యవహరించే పోలీసులపై చర్యలు తీసుకోమంటాం

- మా బీసీ రాజ్యం వస్తది, అప్పుడు అక్రమార్కుల లెక్కలు తేలుస్తాం..
- జరిగిన ఘటన గురించి శాసన మండలిలో మాట్లాడుతా

కామారెడ్డి గూడలో బాధిత కుటుంబాలని పరామర్శించిన తీన్మార్ మల్లన్న



వికారాబాద్ జిల్లా, లోకల్ గైడ్ తెలంగాణ :హైదరాబాద్ లోని మేడిపల్లి పీఎస్ పరిధిలో మహేందర్ రెడ్డి అనే ఒక నరురూప రాక్షసుడు స్వాతి అనే మా బీసీ బిడ్డను నరికి చంపడం అమానుషమన్నారు. స్వాతి అనే మా బీసి బిడ్డను ముక్కలు ముక్కలుగా నరికి పైశాచికంగా వాళ్ళ కుటుంబం ముందే కూడబలుక్కోని ఈ దారుణానికి పాల్పడినట్లు తెలుస్తుందన్నారు. వికారాబాద్ కుటుంబం అంత కలిసి పక్కా ప్రణాళికతోనే స్వాతిని అతి దారుణంగా హత్య చేశారని ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న పేర్కొన్నారు. శుక్రవారం వికారాబాద్ మండలం కామారెడ్డిగూడ గ్రామంలో స్వాతి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ. మేడిపల్లిలో మహేందర్ రెడ్డి ప్రేమించి పెళ్లి చేసుకున్న బీసీ బిడ్డ స్వాతిని అతి దారుణంగా హత్య చేయడం దారుణమన్నారు. హత్య జరిగిన రోజు ముందుగానే గ్రామం నుంచి మహేందర్ రెడ్డి తల్లిదండ్రులు వెళ్లారని తెలుస్తోందన్నారు. మేడిపల్లి సీఐ గోవర్ధన్ రెడ్డి హంతకుడు మహేందర్ రెడ్డి ఒక్కడినే అదుపులోకి తీసుకుని కుటుంబ సభ్యులను కాపాడడం జరిగిందని ఆయన పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. హత్య కే మసును తప్పుదోవ పట్టించే విధంగా రెడ్డి పోలీసులు చూస్తున్నారని మండి పడ్డారు. అతి దారుణంగా చంపితే ఎన్ కౌంటర్ చేయాల్సింది పోయి రెడ్డి సామాజిక వర్గానికి చెందిన వాడు కావడంతో క్షేమంగా జైలుకు పంపిస్తున్నారన్నారు. వెంటనే మహేందర్ రెడ్డి కుటుంబాన్ని అరెస్ట్ చేయాలని పోలీసులను బాధ్యులను చేయాలని పేర్కొన్నారు. నమ్మించి మోసం చేసిన నేను తన భర్తతోనే ఉంటానని స్వాతి తెలిపిన దారుణంగా హత్య చేశాడంటే పరిస్థితి అర్థం చేసుకోవాలన్నారు. రాష్ట్రంలో బీసీ బిడ్డపై ఇలా జరుగుతుంటే ఇదేనా రెడ్డి పాలన అని ముఖ్యమంత్రిని ప్రశ్నించారు. ఒక బీసీ బిడ్డ అతిదారుణంగా హత్యకు గురతై ఒక మంత్రిని కూడా పంపలేదని జరిగిన విషయాన్ని తెలుసుకోలేదన్నారు. ఖచ్చితంగా బీసీ సమాజం స్వాతి కుటుంబానికి అండగా ఉంటుందని, అధికారులపై చర్యల కోసం అవసరమై తే ఢిల్లీ వరకు వెళ్లేందుకు సిద్ధమని, శాసన మండలిలో సైతం ఈ అంశంపై మాట్లాడడం జరుగుతుందన్నారు.

# ఎల్లారెడ్డి నియోజక వర్గానికి ప్రత్యేక నిధులు

## ముఖ్యమంత్రికి విన్నవించిన ఎమ్మెల్యే

## అధిక వర్షాలతో అపార నష్టం



కామారెడ్డి ,లోకల్ గైడ్ :కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి నియోజకవర్గానికి స్పెషల్ ప్యాకేజీ కింద ప్రత్యేకంగా నిధులు కేటాయించాలని కోరుతూ ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు శనివారం రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ని కలిసి వినతిపత్రం అందజేశారు . అసెంబ్లీ సమావేశాల ప్రారంభ సందర్భంలో ఎల్లారెడ్డి నియోజకవర్గం ఎమ్మెల్యే మదన్ మోహన్ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారితోభేటీ అయ్యారు. ఈ సమావేశంలో ఎల్లారెడ్డి నియోజకవర్గాన్ని భారీ వర్షాలు, వరదలు తాకిన విధానం, వాటి కారణంగా వచ్చిన నష్టం %ఢ% ప్రస్తుత పరిస్థితులు గురుంచి సీఎం కు వివరించారు. వరదల వల్ల కల్గిన పంట నష్టం వివరాలు వివరించి, రైతులకు నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని కోరారు. అలాగే నియోజక వర్గం పరిధిలో రోడ్లు, బ్రిడ్జిలు, చెరువులు ధ్వంసమైన ప్రాంతాలకు పునర్నిర్మాణ పనుల కోసం ప్రత్యేక నిధులు విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు. సుమారు 103 సంవత్సరాల చరిత్ర కలిగిన పోచారం ప్రాజెక్ట్ మరమ్మతుల కోసం తగిన నిధుల్ని మంజూరు చేయాలని ఎమ్మెల్యే అభ్యర్థించారు. నియోజకవర్గంలో భారీ వర్షాలు , వరదల కారణంగా ధ్వంసమైన గృహాలకు 'ఇందిరమ్మ ఇల్లు' పథకం ద్వారా నూతన గృహాలు మంజూరు చేయాలని ముఖ్యమంత్రి ని కోరారు . ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించారని ఎమ్మెల్యే వెల్లడించారు . ఎల్లారెడ్డి నియోజకవర్గం వరదల వల్ల ఎదురైన పరిస్థితులపై ప్రభుత్వం పూర్తి స్థాయిలో స్పందిస్తుందని, అవసరమైన నిధులను త్వరితగతిన విడుదల చేస్తామని సి ఎం హామీ ఇచ్చారని తెలిపారు . అకాల భారీ వర్షాలు , వరదల పరిస్థితుల్లో ఎల్లారెడ్డి ప్రజల కోసం ఎప్పుడూ అందుబాటులో ఉంటూ, అధికారులు మరియు సహాయ బృందాలతో సమన్వయం కొనసాగించిన ఎమ్మెల్యే మదన్ మోహన్ కృషిని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రశంసించారు. వరదల్లో ఇరుక్కున్న ప్రజలను సురక్షితంగా బయటకు రప్పించడంలో ఆయన పాత్ర కీలకమైందని సీఎం పేర్కొన్నారు. ఈ కష్ట సమయంలో ప్రజలతోపాటు నిలిచిన ప్రభుత్వ అధికారులను మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులను సీఎం అభినందించినట్లు ఎల్లారెడ్డి నియోజకవర్గ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు .

# ఘనంగా కోనేరు నాగేశ్వరరావు 89వ జయంతి

కోనేరు విగ్రహానికి పూలమాలలు వేసి

నివాళులర్పించిన కుమారులు

జయంతి సందర్భంగా కొత్తగూడెంలో మహా అన్నదాన కార్యక్రమం



భద్రాద్రి కొత్తగూడెం(లోకల్ గైడ్ జిల్లా ప్రతినిధి ): దివంగత మాజీ మంత్రి కోనేరు నాగేశ్వరరావు 89వ జయంతి సందర్భంగా శనివారం వారి కుమారులు కోనేరు పూర్ణచంద్రరావు, కోనేరు సత్యనారాయణ(చిన్ని),పెనగడప గ్రామంలో ఉన్నటువంటి కోనేరు ఘాటు వద్ద స్మారక స్థూపానికి పూలమాలలు వేసి నివాళులర్పించరు. అనంతరం కొత్తగూడెం లోని సెవెన్ హిల్స్ సెంటర్లోనే కోనేరు నాగేశ్వరరావు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. అనంతరం కోనేరు అభిమానులతో కేక్ కట్ చేసి మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..నందమూరి తారక రామారావు పిలుపునందుకొని తెలుగుదేశం పార్టీలో చేరి,పోటీచేసిన మొదటి సారేశాసనసభ్యుడిగా ఎన్నికై, కొత్తగూడెం నియోజకవర్గాన్ని అభివృద్ధి పరిచి, భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవాలయం ట్రస్ట్ చైర్మన్ , పాల్వంచ లోని ప్రభుత్వ కర్మాగారం ఏపీ స్టీల్స్ చైర్మన్ , కొత్తగూడెం మున్సిపాలిటీ నోటిఫైడ్ ఏరియా కమిటీ చైర్మన్ , కొత్తగూడెం క్లబ్ చైర్మన్ ,ఖమ్మం జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడిగా, రాష్ట్ర మంత్రిగా లైన్స్ క్లబ్ గవర్నర్ గా ఎన్నో పదవులు అలంకరించిన స్వర్గీయ కోనేరు నాగేశ్వరరావు రాజకీయ దురందుడిగా, మితవాదిగా ,సౌమ్యుడుగా పేరు పొంది,కోనేరు ట్రస్టు ద్వారా ఎన్నో కార్యక్రమాలు , అన్నదానం, పేదలకు వస్త్రదానాలు చేస్తూఎందరో అభాగ్యులను అక్కున చేర్చుకొని ఎందరికో



రాజకీయ పాఠాలు నేర్పిన నాయకులుగా పేరు గడించారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ మోరిశెట్టి మోహన్ రావు, లగడపాటి రమేష్, సంగం చందర్, మండే వీర హనుమంతరావు, రావి రాంబాబు, మైనేని మోహన్, రవి గౌడ్, ఆవాల శ్రీను, గోపినేని శ్రీను, ఐత్ సత్యనారాయణ, కొల్లు పద్మ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్.డీ.ఆర్.ఎఫ్, ఎస్.డీ.ఆర్.ఎఫ్ సేవలు భేష్ ప్రశంసించిన కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి




నిజామాబాద్,లోకల్ గైడ్ : ఏకధాటిగా కురిసిన భారీ వర్షాలతో నిజామాబాద్ జిల్లాలో వరద ప్రభావానికి లోనైన ప్రాంతాలలో ఎన్.డీ.ఆర్.ఎఫ్, ఎస్.డీ.ఆర్.ఎఫ్ బృందాలు అందించిన సేవలు ప్రశంసనీయమని జిల్లా కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి అభినందించారు. జాతీయ, రాష్ట్ర విపత్తు ప్రతిస్పందన దళాలు కనబరచిన తెగువ, కృషి కారణంగా జిల్లాలో ఎక్కడ కూడా ప్రాణనష్టం వంటి సంఘటనలు చోటుచేసుకోకుండా నివారించగలిగామని అన్నారు. వరదల వల్ల జల దిగ్బంధంలో చిక్కుకుపోయిన ఆయా గ్రామాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించడంలో విపత్తు ప్రతిస్పందన దళాలు సాహసోపేతమైన కృషిని కనబర్చాయని అన్నారు. ఎప్పటికప్పుడు జిల్లా యంత్రాంగంతో సమన్వయం చేసుకుంటూ ఎన్.డీ.ఆర్.ఎఫ్, ఎస్.డీ.ఆర్.ఎఫ్ బృందాలు ఆధునిక పరికరాలతో రక్షణ చర్యలు చేపట్టాయని తెలిపారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో బోట్ల సహాయంతో పాటు ట్రాక్టర్లు, జేసీబీల ద్వారా ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించడంలో విపత్తు ప్రతిస్పందన దళాలు ఎంతో గొప్పగా సేవలు అందించాయని అన్నారు. ఎగువ ప్రాంతాల నుండి వరద పోటెత్తడంతో నిజామాబాద్ జిల్లాలోని మంజీరా పరీవాహక ప్రాంతాలు జల దిగ్బంధంలో చిక్కుకున్నాయని గుర్తు చేశారు. ఇతర ప్రాంతాల నుండి రాకపోకలు తెగిపోయి వరద నీరు



గ్రామాలలోకి వచ్చి చేరుతున్న క్రమంలో జిల్లా యంత్రాంగం తక్షణమే అప్రమత్తమై విపత్తు ప్రతిస్పందన దళాల సేవలను వినియోగించుకుందని కలెక్టర్ తెలిపారు. సమాచారం అందించిన వెంటనే విపత్తు ప్రతిస్పందన దళాలు వరద ప్రభావిత ప్రాంతాలకు చేరుకొని తక్షణ సహాయక చర్యల్లో నిమగ్నమయ్యాయని అన్నారు. జిల్లాలోని బోధన్ మండలం హంగర్గ గ్రామంలో వరదల్లో చిక్కుకున్న సుమారు 480 మందిని ఎన్.డీ.ఆర్.ఎఫ్ బృందాలు రెస్క్యూ చేశాయని అన్నారు. అదేవిధంగా రెంజల్ మండలం కందకుర్తి వద్ద సీతారాం త్యాగి మహారాజ్ ఆశ్రమంలో వరదలలో చిక్కుకున్న 8 మందిని విపత్తు సహాయక బృందాలు ప్రాణాలకు తెగించి కాపాడారని, ఆశ్రమంలోని మూగ జీవాలకు కూడా అవసరమైన మేత, నీటి వసతిని సమకూర్చారని కలెక్టర్ వివరించారు. సాలూర మండలంలోని మందర్న, హున్సా, ఖాజాపూర్ గ్రామాలలో జలదిగ్బంధంలో చిక్కుకున్న 120 మందిని బోట్ల ద్వారా ఎస్.డీ.ఆర్.ఎఫ్, 7వ పోలీస్ బెటాలియన్ బృందాలు రక్షించాయని తెలిపారు. సుమారు 12 అడుగుల ఎత్తుతో కొనసాగిన వరద ప్రవాహ ఉద్ధృతిని దాటుకుని ప్రజలను సురక్షిత ప్రదేశాలకు చేర్చారని అన్నారు. ముత్యాల చెరువు తెగడంతో దర్పల్లి మండలం వాడి గ్రామాన్ని వరద నీరు చుట్టుముట్టగా, ఎస్.డీ.ఆర్.ఎఫ్ బృందం హుటాహుటిన చేరుకొని సహాయక చర్యలు కొనసాగించిందని తెలిపారు. ఇదే రీతిలో జిల్లాలోని వివిధ ప్రాంతాలలో వరదలలో చిక్కుకున్న వారిని సురక్షిత ప్రాంతాలకు చేరవేసేందుకు ఎన్.డీ.ఆర్.ఎఫ్, ఎస్.డీ.ఆర్.ఎఫ్ బృందాలు సాహసోపేతమైన కృషిని కొనసాగించాయని కలెక్టర్ అభినందించారు.

# వినాయక మండపాల సందర్శించిన

## -కార్పొరేటర్ హమీద్ పటేల్



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి): కొండాపూర్ వినాయక చతుర్థి నవరాత్రుల సందర్భంగా కొండాపూర్ డివిజన్ కార్పొరేటర్ హమీద్ పటేల్ పలు వినాయక మండపాలను సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భక్తులతో కలిసి అన్నప్రసాద వితరణలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజలందరికీ గణనాథుడి ఆశీర్వాదాలు లభించాలని ఆకాంక్షించారు.శ్రీరాంనగర్ కాలనీ ఏ బ్లాక్, గోపాల్ రెడ్డి నగర్, ఓయూ కాలనీ, రాజా రాజేశ్వరి నగర్ పార్క్ అవెన్యూ మండపాలలో కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా డివిజన్ సీనియర్ నాయకులు ఆర్.జంగం గౌడ్, జే.బలరాం యాదవ్, రమేష్ యాదవ్, టీ.వెంకటేష్, మొహ్మద్, నాగరాజు, అశోక్, శ్రీనివాస్, హనుమంత్ రెడ్డి, నరసింహ రెడ్డి, యాదిరెడ్డి, గడ్డం ప్రశాంత్, ప్రవీణ్, రిటైర్డ్ జడ్జి గోవింద్ రెడ్డి, రజనీకాంత్, శివారెడ్డి, శ్రీకాంత్, జీ.వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగ విరమణ పొందిన పోలీస్ అధికారులను సన్మానించిన పోలీస్ కమిషనర్



ఖమ్మం: లోకల్ గైడ్ :ఉద్యోగ విరమణ పొందిన పోలీస్ అధికారులకు పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పూలమాలలు, శాలువలతో ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందజేశారు.పోలీస్ కమిషనర్ కార్యాలయంలో జరిగిన సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ..సుదీర్ఘ కాలంగా వివిధ విభాగాలలో భాద్యతయుతమైన విధులు నిర్వహించి.పోలీస్ శాఖ కు ఎనలేని సేవలతో పోలీస్ అధికారుల మన్ననలు పొందారని పోలీస్ కమీషనర్ కొనియాడారు.విధి నిర్వహణలో తోడ్పాటు అందించిన కుటుంబ సభ్యులను ఈ సందర్భంగా అభినందించారు.పదవి విరమణ చేసిన మీరు ఇకపై కుటుంబ సభ్యులతో అనందంగా వారి భావి జీవితం ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో గడపాలని ఆకాంక్షించారు....

### ఉద్యోగ విరమణ పొందిన వారు

1) ఇబ్రహీం, , ఖమ్మం.2) వెంకన్న, ఖమ్మం.3) ఎన్.వెంకట్ రెడ్డి, ఖమ్మం(ఖ).4) వీ%. సంగయ్య, )5) జి.శ్రీనివాసరావు,6) మాధవ రెడ్డి, అర్బన్ %ఈ కార్యక్రమంలో ఎస్బి ఏసీపీ మహేష్, సుశీల్ సింగ్, కామరాజు,సురేష్,పోలీస్ అసోసియేషన్ ఇంచార్జి అధ్యక్షుడు వేంకటేశ్వర్లు పాల్గొన్నారు...

## .భార్యాభర్తల మధ్య గొడవలో భర్తకు తీవ్రగాయాలు



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి మండలంలోని చిన్నభూద గ్రామంలో భార్యాభర్తల మధ్య జరిగిన గొడవలో భర్తకు తీవ్ర గాయాలు అయిన సంఘటన శనివారం మండలంలో కలకలం రేపింది.స్థానికుల వివరాల ప్రకారంభీమిని మండలం కేస్లాపూర్ గ్రామానికి చెందిన మాదాసు రాజేష్(30)అనే వ్యక్తి చిన్నభూద గ్రామానికి చెందిన తోట శైలజ అనే యువతని10సంవత్సరాల క్రితం వివాహం చేసుకుని ఇల్లరికంగా భారీ ఇంటి వద్దనే జీవిస్తున్నాడు.నిత్యం మద్యం సేవించి ఇంటికి వచ్చి భార్యతో గొడవ పడుతుండేవాడని భార్య బంధువులు తెలిపారు.భర్త మద్యం సేవించి బెదిరింపులు,చిత్రహింసలకు గురిచేసిన విషయమై



గతంలో భార్య పోలీస్ స్టేషన్లో పిర్యాదు కూడా చేసినట్లు పేర్కొన్నారు.శనివారం కూడా అతిగా మద్యం సేవించి తనను బూతులు తిడుతు ముఖంపై దాడి చేశాడని అంతేకాకుండా కర్రతో దాడి చేసి చంపేందుకు ప్రయత్నించాడని,అదే సమయంలో అక్కడున్న ఆమె తండ్రి తోటరాములు అడ్డుకున్నాడని శైలజ తెలిపింది.తన భర్త రాజేష్ తాగిన మత్తులో అదుపుతప్పి ఇంటి ఎదురుగా ఉన్న రోడ్డుపై పడడంతో తలకు తీవ్రగాయాలై రక్తస్రావమైనట్లు ఆమె తెలిపింది.గత 10సంవత్సరాల నుండి తన భర్త నిత్యం మద్యం తాగి వచ్చి నరకం చూపిస్తున్నాడని అతని భార్య తెలిపింది.గాయపడిన రాజేష్ ను స్థానికులు బెల్లంపల్లి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు.కాగా భార్య శైలజ భర్త పట్ల వ్యవహరించే తీరుపై గ్రామస్తులు పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.విషయం తెలుసుకున్న ఎఎస్ఐ అలీ ఆసుపత్రికి వెళ్లి బాధితుడి వద్ద వివరాలు సేకరించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు

## సీపీఆర్ తో ప్రాణాలను రక్షించవచ్చు

### కేఎంసి ప్రిన్సిపాల్ డా.సంధ్య



హనుమకొండ జిల్లా ప్రతినిధి(లోకల్ గైడ్):ఒత్తిడితో కూడిన జీవితంతో గుండె పోటుకు గురైన వ్యక్తుల ప్రాణాలను సిపిఆర్ ద్వారా నిలబెట్టవచ్చని కాకతీయ మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్, అడిషనల్ డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ డా. ఎస్.సంధ్య తెలిపారు. శనివారం రోజున హనుమకొండలోని కాకతీయ



మెడికల్ కాలేజీ "సేవార్థ్ క్లబ్" ఆధ్వర్యంలో ఎన్ ఆర్ ఐ ఆడిటోరియంలో ప్రాజెక్ట్ హార్ట్ ఇండియా ప్రారంభోత్సవం జరిగింది, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్రిన్సిపాల్ డా.సంధ్య మాట్లాడుతూ నేటి ఉరుకుల పరుగుల జీవితంలో అనేక రుగ్మతలకు గురికావాల్సి వస్తుందన్నారు. కార్డియోపల్మోనరీ రిససిటేషన్ (సీపీఆర్) అనేది ఒక అత్యవసర చికిత్స, ఇది ఎవరైనా శ్వాస తీసుకోవడం లేదా హృదయ స్పందన ఆగిపోయినప్పుడు చేయబడుతుందన్నారు. అమెరికా నుండి ఆన్లైన్లోప్రాజెక్ట్ హార్ట్ ఇండియా వ్యవస్థాపకులు నేషనల్ ఇండియా హబ్ కమ్యూనిటీ హెల్త్ అండ్ సీపీ ఆర్ ట్రైనింగ్ సెంటర్ వ్యవస్థాపకుడు డా. వేమూరి ఎస్ మూర్తి మాట్లాడుతూ గుండెపోటుకు గురైనస్థితిలో ఉన్నప్పుడు. సీపీఆర్ ఒక ప్రాణాన్ని కాపాడటానికి సహాయపడుతుందని వివరించారు. ఆకస్మిక గుండెపోటుకు గురైన వ్యక్తి జీవిత అవకాశాలను పెంచడానికి దోహదపడుతుందన్నారు. ఈ నైపుణ్యం సాధారణ ప్రజలకు క్లిష్టమైన క్షణాల్లో ప్రాణాలను రక్షించే సహాయాన్ని అందించడానికి, అత్యవసర పరిస్థితుల్లో విశ్వాసాన్ని పెంపొందించడానికి ఉపకరిస్తుందన్నారు. ప్రాజెక్టు హార్ట్ ఇండియా తెలంగాణ



బాధ్యులు డా. శ్రీనివాస్ రామక మాట్లాడుతూ గుండెపోటుకు గురైన వ్యక్తి యొక్క ప్రాణాన్ని సిపిఆర్ ద్వారా నిలబెట్టే ప్రయత్నాన్ని సమాజంలోని ప్రతి ఒక్కరు అవగాహన పెంపొందించుకోవాల న్నారు.ప్రాజెక్ట్ హార్ట్ ద్వారా చేపట్టిన కార్యక్రమ నిర్వాహకులు సేవార్థి క్లబ్ బాధ్యులను అతిథులు అభినందించారు. హడుప్సా ఆధ్వర్యంలో నగరంలోని 11 పాఠశాల విద్యార్థులకు సి పి ఆర్ పై అవగాహన కల్పించారు. సేవార్త్ క్లబ్ సోషల్ సర్వీస్ క్లబ్ ఆఫ్ కాకతీయ మెడికల్ కాలేజీ సహాయంతో జరిగిన ఈ కార్యక్రమంలో సేవర్థి క్లబ్ అధ్యక్షులు అబ్దుల్ రౌఫ్, ఉపాధ్యక్షులు జి. అనన్య, ప్రధాన కార్యదర్శి నాగిరెడ్డి సాయిసుధాంష్ రెడ్డి, బాధ్యులు రామకృష్ణ, హేమ, హడుప్సా అధ్యక్షులు టి.బుచ్చిబాబు, సలహాదారులు వి.జనార్ధన్ తో పాటు దాదాపు 700 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రీ ప్రైమరీ పాఠశాలల్లో ఇన్స్ట్రక్టర్ ఆయా పోస్టులకు దరఖాస్తులు

### జిల్లా విద్యాధికారి రేణుకాదేవి



వికారాబాద్ జిల్లా లోకల్ గైడ్ తెలంగాణ :వికారాబాద్ జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో ప్రీ ప్రైమరీ ఇన్స్ట్రక్టర్ పోస్టులకు కనీస అర్హత ఇంటర్ లేదా సమానమైన అర్హతను కలిగి ఉండాలన్నారు. శిశు విద్య లేదా ప్రైమరీ టీచింగ్లో అర్హత కలిగిన వారికి ప్రాధాన్యం ఇవ్వనున్నట్లు ఆమె స్పష్టం చేశారు. ఆయా పోస్టులకు కనీస అర్హత ఏడవ తరగతి ఉత్తీర్ణత కలిగి ఉండాలని ఆమె తెలిపారు. ఎంపికైన వారికి గౌరవ వేతనం ఒక విద్యా సంవత్సరానికి 10 నెలలు మాత్రమే చెల్లించబడుతుందని మరియు జిల్లాస్థాయి ఎంపిక కమిటీ ద్వారా అభ్యర్థుల ఎంపిక జరుగుతుందని అన్నారు. ఎంపికైన ప్రీ ప్రైమరీ ఇన్స్ట్రక్టర్కు తప్పనిసరిగా శిక్షణ ఇవ్వబడుతుందన్నారు. ఇన్స్ట్రక్టర్ మరియు ఆయా పోస్టులకు దరఖాస్తు చేసుకోబోయే అభ్యర్థులు కచ్చితంగా ఆ గ్రామానికి చెందిన అభ్యర్థులై ఉండాలని వారు నివాస ధ్రువీకరణ పత్రాన్ని సమర్పించాలని ఆమె తెలిపారు.దరఖాస్తులను జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో సెప్టెంబర్ 1 నుండి సెప్టెంబర్ 9 వరకు సమర్పించాలని ఆమె తెలిపారు.ఇన్స్ట్రక్టర్కు ఇంటర్మీడియట్, ఆయాకు ఏడవ తరగతి విద్య అర్హత జతపరచాలని , వయస్సు 18సం నుంచి 44 సంవత్సరాలలోపు ఉండాలని ఆమె తెలిపారు.

**ప్రీ ప్రైమరీ పాఠశాలలు ఈ క్రింది విధంగా ఉన్నాయి.**

1. బాస్వాపూర్ 2. నవాంద్గి 3. దామార్చెడ్ 4. సాలిమ్దాపూర్ 5. కనుమకల్వ 6. తత్రియ నాయక్ తాండ, 7. దోర్నల్ , 8 ఇలాబాద్ టాండా, 9. ఐనాపూర్, 10. అల్లాపూర్, 11. పోల్కాంపల్లి 12. గౌరారం,13. నాజ్ ఖాన్ పల్లి, 14. ఎ.కె. తాండ 15. అన్నాసాగర్, 16. గాకరామ్రేడి పల్లి, 17. కట్టెపహాడ్ తాండ , 18.మల్లికార్జునగిరి, 19. పిల్లిగండ్లా 20. షాపూర్ , 21. చక్రాంపల్లి 22.లచ్చినాయక్ తాండా, 23.ఎంకేపల్లి, 24. కేశవపల్లి,25రంగపూర్ 26.ఖుద్వాండపూర్ 27. రావులపల్లి, 28.మల్లెమోనిగూడ, 29. సయ్యద్ మాల్కాపూర్ 30. వోగిపూర్31. చెంగ్పూర్ 32. సాంగెంఖుర్దు 33.చెన్నరం పాఠశాలల్లో ఖాళీగా ఉన్నట్లు డీఈవో ఆ ప్రకటనలో తెలిపారుపోలీస్ కమిషనర్ కార్యాలయం ఖమ్మం ...

## భక్తి మార్గంలోనే శాంతి సౌభ్రాతృత్వం కలుగుతుంది....

### మంచిర్యాల ఆర్డీఓ శ్రీనివాసరావు....



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)భక్తి మార్గంలోనే సమాజంలో శాంతి,సౌభ్రాతృత్వం నెలకొంటుందని మంచిర్యాల ఆర్డీఓ శ్రీనివాసరావు అన్నారు.శనివారం జిల్లా కేంద్రంలోని వంద ఫీట్ల రోడ్డులో అంజనీపుత్ర సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన గణ నాథునికి మంచిర్యాల ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం 3వేల మందికి అన్నదాన కార్యక్రమం స్వయంగా వడ్డించి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆర్ డి ఓ మాట్లాడుతు సమాజంలో ప్రతీఒక్కరు భక్తిమార్గంలో పయనించి సమాజంలో మార్పు తీసుకు రావాలన్నారు అంజనీ పుత్ర సంస్థ చైర్మెన్ గుర్రాల శ్రీధర్,మేనేజింగ్ డైరెక్టర్ పిల్లి రవి లను ఆయన ప్రత్యేకంగా అభినందించారు.అంజనీ పుత్ర సంస్థ చైర్మెన్,మేనేజింగ్ డైరెక్టర్ లు మాట్లాడుతు సమాజసేవ కోసం శక్తి వంచన లేకుండా కృషి చేస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అంజనీ పుత్ర సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ లు సూరినేని కిషన్,కాసర్ల సదానందం,డైరెక్టర్ లు,సంస్థ సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.

## పట్టణంలో రోడ్డు వెడల్పు అందరికీ ఉపయోగకరంగా ఉండాలి...



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)బెల్లంపల్లి పట్టణంలో 100ఫీట్ల రోడ్డు వెడల్పు పనులు చేపట్టడం లాంటి అభివృద్ధి కార్యక్రమాలు స్వాగతిస్తున్నామని రైతు కార్మిక సంఘాల ఐక్యవేదిక నాయకులు అన్నారు.గతంలో రోడ్డు వెడల్పులో చిరువ్యాపారస్తులు ఉపాధి కోల్పోయారని,వారికి ప్రత్యామ్యాయం ఉపాధి చూపిస్తామని హామీ ఇచ్చిన గత పాలక ప్రభుత్వ హయాంలో పనిచేసిన అధికారులు ప్రజాప్రతినిధులు వారికి ప్రత్యామ్నాయం చూపించడంలో విఫలమయ్యారని ఆరోపించారు.ప్రస్తుతం సింగరేణి ఏరియా ఆసుపత్రి నుండి కొత్త బస్టాండ్ వరకు100ఫీట్ల రోడ్డు వెడల్పు పనులు చేస్తామని బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ శంకుస్థాపన చేశారని తెలిపారు.ఈ రోడ్డు వెడల్పు పనుల ద్వారా చాలామంది చిరు వ్యాపారస్తులు తమ ఉపాధిని కోల్పోతున్నారని వీరికి ఉపాధి కోల్పోకుండా ప్రత్యామ్నాయం చూపించిన తర్వాత రోడ్డు వెడల్పు కార్యక్రమాలు చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సింగరేణి కి సంబంధించిన 165వ్యాపార సముదాయాలను సింగరేణి యాజమాన్యం 2018లో స్థానిక రెవెన్యూ శాఖకు అప్పగించారని,2019సంవత్సరంలో మున్సిపల్ కౌన్సిల్ లో పురపాలక సంఘానికి అప్పజెప్పాలని కౌన్సిల్ తీర్మానం కూడా చేశారు.కానీ అప్పటినుండి ఇప్పటివరకు పురపాలక సంస్థకు అప్పజెప్పలేదు,కారణాలు ఏమైనప్పటికీ స్థానిక పురపాలక సంఘం కమిషనర్165 షాప్స్ కు సంబంధించి నోటీసులు జారీ చేశారని,అందులో పేర్కొన్న165 షాపులు వారి పేర్లపై నమోదు చేసుకున్నట్లు పేర్కొన్నారు.సింగరేణి యాజమాన్యం రెవెన్యూ శాఖకు అప్పగించిందని,రెవెన్యూశాఖ మున్సిపాలిటీకి అప్పగించాలి మరి ఇన్ని సంవత్సరాలుగా ఎందుకు అప్పగించలేదని ప్రశ్నించారు.పైగా ప్రభుత్వానికి సంబంధించిన ఈ వ్యాపార సముదాయాలకు మున్సిపాలిటీ నెంబర్లు కూడా ఇచ్చిందని తెలిపారు.నోటీసులలో తమ వద్ద ఆధారాలను 5రోజుల్లోగా తమకు సమర్పించాలని లేకపోతే స్వాధీనం చేసుకుంటామని పేర్కొన్నారని,ఆధారాలు సమర్పిస్తే వారికే సొంతం చేస్తారా అని ప్రశ్నించారు.రెవెన్యూ యంత్రాంగం పురపాలక సంఘం కమిషనర్ ఈ165 షాపుల విషయమై అసలు నిజాలు ప్రజల ముందు బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు.అభివృద్ధి అంటే రోడ్లు వెడల్పు చేయడం,రోజు చిరు వ్యాపారాలు చేసుకుని బ్రతికే వారి ఉపాధినుండి గెంటి వేయడం కాదని,వారి జీవన ప్రమాణాలు పెంచడం,వారికి ఉపాధి చూపించడం అని పేర్కొన్నారు.పెన్షన్లు,నిరుద్యోగ భృతి ఇస్తామని కాదు ఎన్నో వనరులున్న బెల్లంపల్లిని పారిశ్రామికంగా అభివృద్ధి చేసి వారి కొనుగోలు శక్తిని పెంచడం,తద్వారా వ్యాపారాలే కాదు పట్టణం కూడా అభివృద్ధి అవుతుందని అన్నారు.ఈ సమావేశంలో నాయకులు టీ మణిరాం సింగ్,ఎండి చాంద్ పాషా,అంబాల మహేందర్,గోగర్ల శంకర్,దుగుట తిరుపతి,రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో వినాయకుని నాలుగో రోజు పూజలు

### ప్రత్యేక పూజలు నిర్వహించిన కొందుర్గు మాజీ వైస్ ఎంపీపీ రాజేష్ పటేల్



( లోకల్ గైడ్ షాద్ నగర్ )రంగారెడ్డి జిల్లా కొందుర్గు మండల కేంద్రంలో వినాయకుని నవరాత్రుల పండుగలో భాగంగా ఈరోజు కొందూరు మాజీ వైస్ ఎంపీపీ రాజేష్ పటేల్ ఆధ్వర్యంలో నాలుగవ రోజు వినాయకుని పూజను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. మండల ప్రజలకు వినాయకుని అండ దండాలు మరియు వినాయకుని చూపు మండల ప్రజలపై ఉండాలని అన్నారు.. ఈ కార్యక్రమంలో రాజేష్ పటేల్ తో పాటు వినాయకుడి భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ముందుగానే సత్యపాల్ రావు గెలుపు ప్రచురించిన లోకల్ గైడ్..

### ఉత్కంఠంగా ఓరియంట్ సిమెంట్ కార్మిక సంఘం ఎన్నికలు...

### 25ఓట్ల మెజారిటీతో సత్యపాల్ రావు గెలుపు.

### 200మంది సిబ్బందితో పోలీసు భారీ బందోబస్తు.



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి నియోజకవర్గం కాసిపేట మండలంలోని దేవపూర్ ఆదాని ఓరియంట్ సిమెంట్ ఫ్యాక్టరీలో జరిగిన ఎన్నికలు ఉత్కంఠ భరితంగా కొనసాగాయి.శుక్రవారంఉదయం 7గంటలకే ప్రారంభమైన కార్మిక సంఘం ఎన్నికల్లో ఆద్యంతం క్యాంపులకు తరలి వెళ్లిన 2గ్రూపులకు చెందిన 266మంది ఓటర్లు ఎన్నికల సమయానికి ప్రైవేట్ సెక్యూరిటీ ఆధ్వర్యంలో ఫ్యాక్టరీలో జరుగుతున్న ఎన్నికల కార్యాలయానికి చేరుకున్నారు.మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేం సాగర్ రావు బలపరిచిన ఆయన సోదరుడు సత్యపాల్ రావు,అదేవిధంగా కార్మికశాఖ మంత్రి గడ్డం వివేక్,బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ లు బలపరిచిన సమీప ప్రత్యర్థి పూస్కూరి వినోద్ రావు 25ఓట్ల తేడాతో ఓడిపోయాడు.ఈ సందర్భంగా గెలుపొందిన అభ్యర్థి మాట్లాడుతు గత సంవత్సరం కాలంగా



కార్మికులు పట్టుదలతో తనను గెలిపించడానికి అహర్నిశలు కృషి చేశారని వారి సహాయ సహకారాలు ఎప్పటికీ మర్చిపోలేనని అన్నారు.తన విజయం కార్మికుల విజయమేనని ఆయన కార్మికులను అభినందించారు.కార్మికుల సంక్షేమం హక్కుల సాధన కోసం అహర్నిశలు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు.కాగా ఎన్నికల్లో 266మంది ఓటర్లకు గాను 265ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకుని ఎన్నికల్లో పాల్గొన్నారు.ఎన్నికలకు సజావుగా జరగడానికి మంచిర్యాల డిసిపి భాస్కర్,ఎసిపి రవికుమార్,సిఐలు,ఎస్సైలు సుమారు 200మంది పోలీసు సిబ్బందితో భారీ బందోబస్తు నిర్వహించారు.ఆద్యంతం ఉత్కంఠంగా సాగిన ఈ ఎన్నికలలో ఉదయం11గంటలకు మినీ వ్యాన్ లో సుమారు 90మంది ఓటర్లు రాగా వారు నేరుగా కార్యాలయం లోపలికి వెళ్లడానికి ప్రయత్నించడంతో సత్యపాల్ రావు అనుచరులు అడ్డుకొని వారు వాహనంలో వెళ్లడం ఏమిటని ప్రశ్నించడంతో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి.కార్మిక సంఘం ఎన్నికలు సజావుగా జరగడానికి సిఐలు శశిధర్ రెడ్డి,దేవయ్య,ఎస్ఐలు ఆంజనేయులు,రాకేష్,రాజశేఖర్,ప్రసాద్,భూమయ్య,భాస్కరరావు,రాజశేఖర్,గంగారాం,రామకృష్ణ,ప్రసాద్ ఎఎస్ఐ రజిత లు బందో బస్తు నిర్వహించారు.

## ఎడారిని తలపిస్తున్న కన్నాపూర్ చెరువు

### ఇసుకతోనిండిన పంట పొలాలు



కామారెడ్డి ,లోకల్ గైడ్ : గత మూడు రోజులుగా పాటు ఏకధాటిగా కురుస్తున్న భారీ వర్షానికి లింగంపేట్ మండలం కన్నాపూర్ గ్రామంలోని పెద్ద చెరువు కట్ట తెగిపోవడం జరిగింది. పంట పొలాలలోకి వరద నీరు ప్రవహించడంతో సుమారు ఐదు వందల ఎకరాల పంట భూములు పూర్తిగా ఇసుకతో కప్పబడి వాగును తలపిస్తున్నాయి. వరద దాటికి ప్రధాన రహదారి బ్రిడ్జి కూలిపోవడంతో ప్రజలు అరచేతుల ప్రాణాలు పెట్టుకుని బ్రతుకు జీవుడా అంటూ గడిపారు.వర్షం ప్రభావానికి గ్రామంలోని 15 ఇల్లు కూలిపోవడంతో తీవ్ర నష్టం జరిగిందని వాపోతున్నారు. అధికారులు తమ గ్రామాన్ని సందర్శించాలని కోరారు . గ్రామానికి వెళ్లే రహదారి మార్గంలో బ్రిడ్జి తెగిపోవడం వలన రాకపోకలు నిలిపోయాయి . తెగిపోయిన చెరువు కట్టను



వెంటనే నిర్మించాలని కోరారు . అధికారులు చెరువు కట్ట పనులు త్వరగా పూర్తిచేస్తే తప్ప రాబోవు వర్షాలకు తమ చెరువులో నీరు నిలువ ఉండదని అన్నారు . లేనియెడల రెండు కాలాల పంటలను నష్టపోతామని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు . అపార నష్టం వాటిల్లిన కన్నాపూర్ గ్రామానికి స్పెషల్ ప్యాకిజీ కింద ప్రకటటించి , సరిపడు నిధులను కేటాయించి పునరుద్ధరణ పనులు చేపట్టి గ్రామస్తులను ఆదు కోవాలని టిజెఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి డా:నిజ్జన రమేష్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు . ఈ మేరకు అయన తన అనుచరులతో కలిసి వర్షం వరదల వల్ల ధ్వంసం అయిన కన్నాపూర్ గ్రామ పరిసర ప్రాంతాలను శనివారం సందర్శించారు . ఈ కార్యక్రమం లో టీజెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు లక్ష్మణ్ యాదవ్,కాంగ్రెస్ నాయకులు నిజ్జన విట్టల్,స్థానికులు కాశీరం, వెంకట్ పాల్గొన్నారు

# నిమజ్జనం ఏర్పాట్లు పరిశీలించిన అధికారులు.



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)గణేశ్ నిమజ్జనోత్సవం సందర్భంగా పోచమ్మ చెరువు వద్ద నిమజ్జన కార్యక్రమం సజావుగా సాగేందుకు,ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు కమీషనర్ తన్నీరు రమేష్,ఎసిపి రవికుమార్,రూరల్ సిఐ హనూక్ లు శనివారం స్వయంగా పరిశీలించారు.ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతు గణేష్ నిమజ్జనోత్సవం శాంతియుతంగా,భద్రతగా ముగిసేలా అన్ని ఏర్పాట్లు పూర్తిస్థాయిలో సిద్ధంగా ఉన్నాయని ఆయన తెలిపారు.గణేష్ మండపాల నిర్వహకులు శాంతియుత వాతావరణంలో నిమజ్జనం జరిగేలా అధికారుల సూచనలు పాటించాలని కోరారు.

# నేషనల్ అకాడమీ లో కన్స్ స్ట్రక్షన్ గురించి శిక్షణా తరగతులు

-రాష్ట్ర మంత్రి, ఎన్ఏసి వైస్ చైర్మన్ కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి

-ఆదేశాల మేరకు ఎన్ఏసి ఆధ్వర్యంలో శిక్షణా కార్యక్రమాలు

-నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు బాట



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి): హైదరాబాద్ లో ఎన్ఏసి ఆధ్వర్యంలో శిక్షణ తరగతులు జరగనున్నాయి. కోర్సులు వివరాలు ఇలా ఉన్నాయి సూపర్వైజర్ (స్ట్రక్చర్), సర్వేయర్వయస్సు1835 సంవత్సరాలు, చదువు ఇంటర్, ఐటిఐ, డిప్లొమా,ఓపెన్ డిగ్రీ, శిక్షణ, క్రిస్టియన్ మైనారిటీ నిరుద్యోగులకు ఉచితంగా నేర్పబడును. తర్వాత ఉద్యోగావకాశం ఉంటుంది డాక్యుమెంట్స్, స్టడీ మెమోస్, ఆధార్, రేషన్, కులం, ఆదాయం, బాప్తీసిమ్, బ్యాంక్ పాస్బుక్, ఫోటోలు (5) సంప్రదించండి ఫోన్ నంబర్లకు 9989576865, 9676706414, 8008937800ఇంజనీరింగ్ గ్రాడ్యుయేట్లకు (చెల్లింపు)సివిల్ బిటెక్ ఫినిషింగ్ స్కూల్ 25,000 వేలు. మెకానికల్, ఎలక్ట్రికల్ బిటెక్ ఏంఈపి కోర్స్ 17,700 వేలు. 2025 సెప్టెంబర్ 8 నుండి ప్రారంభం.శిక్షణ అనంతరం ఉద్యోగావకాశం. ఉంటాయి.వి.భార్గవ చారి సంప్రదించ వలసిన ఫోన్ నెంబర్ 7097114947.

# పదవి విరమణ పొందిన ఎంపిడిఓ విజయ్ భాస్కర్ కు సన్మానం చేసిన నాయకులు



లోకల్ గైడ్ న్యూస్ ఆగస్టు 31 (కల్వకుర్తి) కల్వకుర్తి మండల పరిషత్ ఎంపిడిఓ విజయ్ భాస్కర్ శనివారం పదవీవిరమణ సందర్భంగా కార్యాలయం అయన చాంబర్లో అఖిలపక్ష రాజకీయ పార్టీల నాయకులు పాల్గొని శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ సింగం విజయ్ గౌడ్, కాంగ్రెస్ కాయతీ విజయ్ కుమార్ రెడ్డి, బిజెపి పార్టీ నాయకులు కృష్ణ గౌడ్,సురేందర్ గౌడ్, యువజన సంఘం అధ్యక్షులు బాలరాజు,పరశరములు,నిగోజీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బీసీలకు రిజర్వేషన్లపై తెలంగాణ కేబినెట్ తీసుకున్న నిర్ణయం హర్షణీయం :

మార్క అనిల్ గౌడ్,

కాంగ్రెస్ నాయకులు,బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి



సిద్దిపేట ,జిల్లా ప్రతినిధి: హుస్నాబాద్, ఆగస్ట్ 30, (. లోకల్ గైడ్ ): రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలతో పాటు విద్యా, ఉద్యోగాలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు వర్తించేలా, సామాజిక ఆర్థిక న్యాయం జరిగేలా అసెంబ్లీలో బిల్లు ప్రవేశపెట్టి గెజిట్ ఇవ్వాలని ఈరోజు అసెంబ్లీలో కేబినెట్ సమావేశం ద్వారా నిర్ణయం తీసుకోవడం చారిత్రాత్మక నిర్ణయమని హుస్నాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు,బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శిమార్క అనిల్ గౌడ్ అన్నారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ బలహీన వర్గాలకు ఇచ్చిన మాటకు కట్టుబడి ప్రజా ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందన్నారు.బలహీన వర్గాల ప్రజా ప్రభుత్వంగా చరిత్రలో నిలిచిందని, బలహీన వర్గాల రిజర్వేషన్ల కోసం శ్రమిస్తూ కృషి చేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి, బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ లకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.కేంద్రంలో బిజెపి ప్రభుత్వ నియంతృత్వ విధానాలతో బలహీన వర్గాలకు రిజర్వేషన్లు కల్పించడంలో విఫలమైందని ఆయన విమర్శించారు. ఇప్పటికైనా బిజెపిలో ఉన్న బలహీన వర్గాల నాయకులు ఆత్మ పరిశీలన చేసుకోవాలన్నారు.ఓబీసీలు ఉన్న ప్రతి రాజకీయ పార్టీ బిజెపి విధానాలకు, వ బలహీన వర్గాల పట్ల ఆ పార్టీ వ్యవహరిస్తున్న తీరుకు నిరసన తెలుపుతూ కేంద్రంలో బిజెపిని గద్దె దించే వరకు పోరాడాలన్నారు.ప్రజాస్వామ్య పద్ధతిలో స్వతంత్ర అధికారాలు ఉన్న రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలను అమలు చేయడం కేంద్ర ప్రభుత్వ బాధ్యత అని తెలిపారు.విచక్షణ అధికారాలు కలిగిన అత్యున్నతమైన పదవి దేశం లోనే ప్రథమ పౌరులు రాష్ట్రపతి అలాంటి గౌరవప్రదమైన పదవిని కూడా రాజకీయ స్వార్థ ప్రయోజనాలకు బిజెపి వాడుకుంటుం దని ఆయన విమర్శించారు.ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం తన విధానాలు మార్చుకొని రాజకీయ దురుద్దేశంతో కాకుండా, ప్రజల ప్రయోజనం కోసం వెనుకబడిన వర్గాల అభ్యున్నతి కోసం, ఆర్థిక అసమానతలు తొలగి సామాజిక న్యాయం జరిగేలా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని దేశవ్యాప్తంగా అమలు చేసేలా చట్టాలను రూపొందించి ఓబీసీలకు న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

# విజయవంతంగా మహా అన్నదాన కార్యక్రమం ముఖ్య అతిదులుగా పాల్గొన్న తహసీల్దార్ వివేక్ మరియు మురళీధర్ రాజ్.



లోకల్ గైడ్ తెలంగాణ ( కేసముద్రం మున్సిపాలిటీ) : కేసముద్రం మున్సిపాలిటీ లో శ్రీ సాక్షి గణపతి యూత్ ఆధ్వర్యంలో జరిగిన అన్నదాన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న కేసముద్రం వివేక్ మరియు మురళీధర్ రాజ్ గారు కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు తరాల విరేష్ యాదవ్ టౌన్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ప్రభు రాణి గారు మరియు కమిటీ సభ్యులు గడ్డం సంతోష్,తరాల నాగరాజు,తరాల శ్రీను, శ్రీరాంగిరి నాగవిరేందర్ తదితరులు పాల్గొన్నారు

# సింగరేణి లాభాలను యాజమాన్యం ఎప్పుడు ప్రకటించునో..?

## సంస్థకు ఈ ఆర్థిక సంవత్సరం వచ్చిన లాభాలను ప్రకటించాలని కార్మిక సంఘాల డిమాండ్

### 35 శాతంకు తగ్గకుండా లాభాల వాటాను ప్రకటించాలన్న సంఘాలుఅసెంబ్లీ సమావేశాల అనంతరం లాభాలను ప్రకటిస్తారా!



భద్రాద్రి కొత్తగూడెం(లోకల్ గైడ్ జిల్లా ప్రతినిధి):ప్రభుత్వ రంగ సంస్థ అయిన సింగరేణి యాజమాన్యం 20204- 25 ఆర్థిక సంవత్సరంలో కంపెనీకి వచ్చిన లాభాలను ఇప్పటికి ఇప్పుడు ప్రకటించే అవకాశాలు కనిపించడం లేదని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. లాభాలను ప్రకటించాలని జాతీయ కార్మిక సంఘాలతో పాటు విప్లవ కార్మిక సంఘాల సైతం గళం ఎత్తి డిమాండ్ చేస్తున్నాయి. అంతేగాక ఈ మేరకు బొగ్గు గనులు, డిపార్ట్మెంట్లలో గ్రూపు మీటింగ్ ఏర్పాటు చేసి యాజమాన్యంపై దుమ్మెత్తి పోయడమే కాకుండా రాద్ధాంతం చేస్తున్నాయి. గుర్తింపు సంఘమైన ఏఐటియుసి, ప్రాంతీయ గుర్తింపు సంఘమైన ఐఎన్టియుసి నాయకులు మాత్రం యాజమాన్యం లాభాలు బోనస్ ప్రకటించాలంటూ కార్మికుల కళ్ళ నీళ్లు తుడిచే విధంగా ప్రచారాలు కొనసాగిస్తున్నాయి తప్ప వారి ప్రచారాల్లో నిజాయితీ లేదని కార్మిక వర్గం వ్యాఖ్యానిస్తోంది. యాజమాన్యం మాత్రం ఇదిగో వస్తుంది అదిగో చెప్తాము ఇదిగో చెప్తాం అనుకుంటా కాలయాపన చేస్తోందన్న వినిపిస్తున్నాయి. బిఎంఎస్ సంస్థకు వచ్చిన లాభాలను తక్షణమే ప్రకటించాలని, కార్మికులకు ఉద్యోగులకు వచ్చిన లాభాల నుంచి శాతం ప్రకటించాలని డిమాండ్ చేస్తుంది. కాగా సింగరేణి గత ఆర్థిక సంవత్సరంలో సాధించిన లాభాలను అధికారులు అంచనా వేస్తున్నట్లు తెలుస్తోంది. అధికారికంగా ప్రకటించకపోయినా భారీ మొత్తంలోనే లాభాలు ఆర్జించినట్లు సమాచారం. కార్మికులకు వాటాను దసరా పండుగ ముందు పంపిణీ చేసేందుకు ఆలోచన చేస్తున్నారు. 2023-24 ఆర్థిక సంవత్స రంలో 69.01 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి, రవాణా ఎక్కువగా చేయడంతో వ్యాపారం బాగానే సాగింది. రూ.2412 కోట్ల ఆదాయం వచ్చింది. 2024-25లో బొగ్గు ఉత్పత్తి, సరఫరాపై జరిగిన వ్యాపారం ప్రకారం ఆడిట్ లెక్కలు తయారు చేశారు.లాభాలు రూ.3000 కోట్లపైనే ఉంటాయని భావిస్తున్నారు. అదనంగా రూ.600 కోట్ల ఆర్జించవచ్చని అంచనాకు వచ్చారు. వచ్చిన లాభాల నుంచికొంత పక్కన పెట్టి సింగరేణి కార్మికులకు లాభాల వాటాను దసరా ముందు పంపిణీ చేసే అవకాశం ఉంది. గత ఏడాది 33 శాతం అంటే రూ.726 కోట్ల వాటా పంపిణీ చేశారు. ఈసారి ఇదే శాతంతో పంపిణీ చేస్తే కార్మికులకు రూ.900 కోట్ల వరకు వస్తోంది. బొగ్గు ఉత్పత్తి, విద్యుత్తు సర ఫరా ఆదాయంలో కొంత సంస్థ అభి వృద్ధి, కొత్త గనులు, ప్రాజెక్టుల కోసం పక్కన పెట్టి మిగతా ఆదాయాన్నిలాభాల కింది లెక్కగట్టుతారు. 35 శాతం డిమాండ్.కార్మికులకు లాభాలపై 35 శాతం వాటా పంపిణీ చేయాలని గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాలు డిమాండ్ చేస్తు న్నాయి. సింగరేణిలో తొలిసారిగా 1999లో 10 శాతం లాభాల వాటాతో మొదలైంది. అప్పటి నుంచి ఏటా కొంత శాతాన్ని యాజమాన్యం పెంచుతూ వస్తోంది. ఈసారి వాటా శాతం పెంచుతారా? లేదా? అన్నది రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించాల్సి ఉంటుంది. ఏటా లాభాల వాటాను రాష్ట్ర ప్రభుత్వం ప్రకటిస్తోంది. కార్మిక సంఘాల డిమాండ్లతో పాటు ప్రభుత్వం తీసుకునే నిర్ణయంపైనే లాభాల వాటా శాతం ఆధారపడనున్నది

# వరద ప్రభావిత ప్రాంతాల్లో పునరుద్ధరణ చర్యలు

## జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ వెల్లడి

కామారెడ్డి,లోకల్ గైడ్ : గత మూడు రోజుల పాటు వరుసగా కురిసిన అధిక వర్షాలు ,వరదల వలన దెబ్బతిన్న ప్రాంతాల్లో పునరుద్దరణ చర్యలు చేపట్టినట్లు జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ తెలిపారు . భాదితులను ఆదుకొనుటను సత్వర సహాయం అందిస్తున్నట్లు తెలిపారు . వర్షాలతో ఇండ్లలోకి వరద ముంచెత్తిన కామారెడ్డి పట్టణంలోని గురు రాఘవేంద్ర కాలనీలో శనివారం జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ పర్యటించారు . వర్షం తదనంతరం కాలనీలో నిర్వహిస్తున్న పారిశుద్ధ్య కార్యక్రమాలు, త్రాగునీరు, విద్యుత్ సరఫరా పునరుద్దరణ కార్యక్రమాలను పరిశీలించారు . బాధితులతో మాట్లాడి వరద ప్రభావంతో పాక్షికంగా దెబ్బతిన్న జిఆర్ కాలనీలోని 48 ఇండ్లకు ప్రతి ఇంటికి తక్షణ సాయంగా కింద 11500 రూపాయల ఆర్థిక సాయాన్ని అందించారు .ఇతర నిత్యవసర వంట సరకులను, దుప్పట్లను అందించేందుకు ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు . ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కామారెడ్డి మున్సిపాలిటీలోని జిఆర్ కాలనీలో యుద్ధ ప్రాతిపదికన పునరుద్దరణ పనులు జరుగుతున్నాయని అన్నారు . ఈ కాలనిలో పక్షికంగా దెబ్బతిన్న 48 ఇండ్లకు ఒక్కొక్క ఇంటికి 11500 రూపాయల చొప్పున నష్టపరిహారం మరియు దుప్పట్లు నిత్యవసర సరుకులను పంపిణీ చేస్తున్నామని తెలిపారు . త్రాగునీరు, ఆహారం సరఫరా చేస్తున్నామని, ప్రతి ఇంటికి విద్యుత్ కనెక్షన్ చెక్ చేయడం జరిగిందని, వెంటనే విద్యుత్ పునరుద్ధరణ చేస్తామని తెలిపారు. మున్సిపల్, ఫైర్, పోలీస్, రెవెన్యూ, ఇరిగేషన్, విద్యుత్ శాఖల సమన్వయంతో పాటు వాలంటీర్ల ద్వారా పునరుద్దరణ పనులు వేగంగా జరుగుతున్నాయని అన్నారు . కాలనీలో త్వరలో సాధారణ పరిస్థితి నెలకొంటాయని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా దెబ్బతిన్నా రహదారులు, విద్యుత్, నీటిపారుదల వనరులు తదితరఅన్ని పనులను తాత్కాలికంగా మరియు పర్మనెంట్ పద్ధతిలో చేపట్టుతున్నామని వెల్లడించారు . పంట నష్టం వివరాలను వ్యవసాయ శాఖ అధికారుల ద్వారా సర్వే చేస్తున్నామని తెలిపారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా అదనపు కలెక్టర్ చందర్ నాయక్, మున్సిపల్ కమిషనర్ రాజేందర్, తహసిల్దార్ జనార్దన్, విద్యుత్, ఆర్ బి తదితర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరగాళ్ల పట్ల తస్మాత్ జాగ్రత్త..!!

## మహబూబాబాద్ టౌన్ సీఐ గట్ల మహేందర్ రెడ్డి..






లోకల్ గైడ్ తెలంగాణ (మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి): సైబర్ నేరగాళ్ల పట్ల తస్మాత్ జాగ్రత్తగా ఉండాలని మహబూబాబాద్ టౌన్ సీఐ గట్ల మహేందర్ రెడ్డి పిలుపునిచ్చారు.శనివారం మహబూబాబాద్ పట్టణం కంకర బోర్డు ప్రాంతంలోని జిల్లాపరిషత్ హైస్కూల్ లో జరిగిన సైబర్ నేరాల పై ఏర్పాటు చేసిన సైబర్ నేలపై అవగాహన కార్యక్రమంలో టౌన్ సీఐ గట్ల మహేందర్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ, ఈ మధ్యకాలంలో వ్యాపారవేత్తలు,ఉద్యోగస్తులు,విద్యావంతులు సైబర్ నేరగాళ్ల చేతిలో పడి లక్షల రూపాయలు నష్టపోవద్దని, ఒకవేళ ఏదైనా సైబర్ నేరం జరిగితే గోల్డెన్ అవర్ సమయంలోనే పిర్యాదు చెయ్యాలన్నారు.మనీ ట్రాన్జక్షన్ సమయంలో, ఇతర ఆన్లైన్ గేమ్స్, వాట్సాప్ వీడియో కాల్స్, ఆన్లైన్ అరెస్ట్ లు, ఓ ,టీ, పీ లు తదితర మార్గాల ద్వారా సైబర్ నేరగాళ్లు లక్షల రూపాయల్లో మోసం చేస్తున్నారని అట్టి నేరగాళ్లపట్ల జాగ్రత్తగా ఉండాలని, ఒకవేళ ఎవరైనా సైబర్ నేరానికి గురైతే గోల్డెన్ అవర్ టైంలోనే 1930 టోల్ ఫ్రీ నెంబర్ కి కాల్ చేసి స్థానిక పోలీస్ వారికి పిర్యాదు చెయ్యలన్నారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ టౌన్ ఎస్సైలు టి. ప్రశాంత్ బాబు, శివ, మౌనిక, సైబర్ క్రైమ్ ఎస్సై కరుణాకర్ పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# సమస్యల వలయంలో కేసముద్రం మున్సిపాలిటీ..

## వీధిలైట్లు లేక చిమ్మ చీకట్లో కాలనీలు..

గోడిశాల వెంకన్న సిపిఎం పార్టీ మండల కార్యదర్శి.



లోకల్ గైడ్ తెలంగాణ ( కేసముద్రం మున్సిపాలిటీ) : శనివారం రోజున కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలో నీ గిర్ని తండా, ఎన్టీఆర్ నగర్, ఎర్రగడ్డ ,కట్టు కాలువలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గోడిషాల వెంకన్న మండల కమిటీ సభ్యులు జల్లే జయరాజు పర్యటించిన అనంతరం సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గోడిషాల వెంకన్న మాట్లాడుతూ గత మూడు నెలల నుండి వివిధ కాలనీల్లో వీధిలైట్లు లేక చిమ్మ చీకట్లో ప్రజలు ఉంటున్నారని అన్నారు. వర్షాకాలం లో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా సైడ్ కాలువల వెంబడి దోమల మందు పిచికారి చేయాలని రోడ్లపై కాలనీల్లో మురికి నీరు నిలిచిన చోటల్లా బీజింగ్ పౌడర్ చల్లాలని అదేవిధంగా రోడ్ల పక్కన కార్మికులు తొలగించిన గడ్డి చెట్లను తొలగించకపోవడం వల్ల అందులో తేళ్లు పాములు చేరే అవకాశం ఉందని తక్షణమే గడ్డిని చెట్లను తొలగించాలని, ఆయా కాలనీల్లో ఖాళీ స్థలాల్లో విపరీతంగా చెట్లు పెరిగి పందులు పాములకు నివాసస్థలంగా మారిందన్నారు అట్టి స్థలాల యజమానులకు మునిసిపాలిటీ అధికారులు నోటీసులు ఇచ్చి యజమానులచే చెట్లను తొలగించాలని కోరారు.గతంలో ఎర్రగడ్డలో అధికారులు కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వల్ల కరెంటు స్తంభం నడి మధ్యలో నుండి సిసి రోడ్డు పోయడం వల్ల అక్కడి ప్రజలు రాకపోకలకు ఇబ్బందులకు గురవుతున్నారని తక్షణమే కరెంటు స్తంభాన్ని తొలగించాలని అన్నారు. మున్సిపాలిటి పరిధిలో మెయిన్ రోడ్ల వెంబడి వీధిలైట్లు లేక వాహనదారులు, ప్రయాణికులు, ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తక్షణమే మున్సిపాలిటీ పరిధిలోని వివిధ కాలనీలో రోడ్ల వెంబడి లైట్లు వేయాలని మునిసిపాలిటీ పరిధిలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని అధికారులను కోరడమైనది. ఈ కార్యక్రమంలో కాల్ మీ వాసులు ఆంగోత్ హేమ భద్రమ్మ తరుణ్. వెంకటేష్ రాజు లక్కు సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# గణనాథుడు సన్నిధిలో రాజేంద్రుడి ప్రత్యేక పూజ

## విఘ్నాలు తొలగించే వినాయకుడి

చల్లని చూపు అందరికీ ఉండాలని వేడుకున్న ఎమ్మెల్యే.





హనుమకొండ జిల్లా ప్రతినిధి(లోకల్ గైడ్):వరంగల్ పశ్చిమ నియోజకవర్గం,నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శనివారం రోజు వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి నగరంలోని 58 వ డివిజన్ స్నేహ నగర్,59 వ డివిజన్ ఇందిరా నగర్,63 వ డివిజన్ రహమత్ నగర్,సోమిడి లలో గల వినాయక మండపాలలో గణనాథులను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ గణనాథుడి ఆరాధనతో ప్రతి ఇంట సంతోషం, ఐశ్వర్యం, అభివృద్ధి నిండాలని కోరుకుంటున్నా అన్నారు. ఈ వినాయక చవితి పండుగ మనలో భక్తి, శక్తి మాత్రమే కాక ఐకమత్యం, స్నేహభావాన్ని పెంపొందిస్తుంది అన్నారు. పర్యావరణానికి హాని కలగకుండా మట్టి గణపతులను ప్రతిష్టించడం ఆనందదాయకం. యువత పూజలతో పాటు సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ సమాజానికి మార్గదర్శకంగా నిలవాలి. గణనాథుడి ఆశీస్సులతో వరంగల్ పశ్చిమ నగరం మరింత అభివృద్ధి సాధిస్తుంది అని అన్నారు.నవరాత్రి ఉత్సవాల్లో ప్రజలందరికీ పూజ ఫలితం కలగాలని ఆయన కోరుకున్నారు.ఈ పూజ కార్యక్రమాల్లో ఐ ఎన్ టి యు సి ఎక్స్ ప్రెసిడెంట్ కరాబు రాజేశ్వర్ రావు 58వ డివిజన్, తో పాటు స్థానిక ప్రజా ప్రతినిధులు,పార్టీ నాయకులు,భక్తులు పాల్గొన్నారు.

# మోత్కూల గూడ గ్రామంలో ఘనంగా విగ్నేశ్వరుని నవరాత్రి ఉత్సవాలు

## ఆ ఏకదంతునికి ఘనంగా నాలుగవ రోజు పూజ కార్యక్రమాలు

గణపతి పూజ నిర్వహించిన గ్రామ టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు

పాల్గొన గ్రామ శివాజీ యూత్ అభివృద్ధి కమిటీ సభ్యులు



( లోకల్ గైడ్ షాద్ నగర్ )వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని శనివారం నందిగామ మండలం మోత్కూల గూడ గ్రామంలో గల శివాజీ యూత్ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయక మండపం వద్ద గ్రామ టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బాలరాజు దంపతులు, మహేష్ దంపతులు ఘనంగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు. గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నాలుగవ రోజు పూజా కార్యక్రమాలు రాఘవ పంతులు ఆధ్వర్యంలో వేద మంత్రాలతో ఆ గణపయ్యను



స్మరిస్తూ ఎలాంటి విఘ్నాలు కలగకుండా ఆ ఏకదంతుని కరుణాకటాక్షాలు ఆయన చల్లని చూపులు ఎల్లవేళలా వారి కుటుంబం పై ఉండాలని. నవరాత్రి ఉత్సవాలను ఇలాంటి విగ్నాలు కలగకుండా ప్రశాంత వాతావరణంలో పూజలు జరగాలని అలాగే మంచి వర్షాలు కురుస్తున్న ఈ శుభ సందర్భంలో పచ్చని పాడిపంటలతో ప్రతి ఒక్కరికి ఆయురారోగ్యాలు సిద్ధించాలని కోరుకుంటూ ఆ భగవంతుని కృపకు పాత్రులు కావాలని మనసా వాచా కర్మణా శిరస్సు వంచి పాదాభివందనం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మోత్కూల గూడ శివాజీ యూత్ అభివృద్ధి కమిటీ సభ్యులు,సీనియర్ గ్రామ టిఆర్ఎస్ పార్టీ నేతలు రమేష్, నరసింహ, యాదగిరి,శంకర్, నాగేష్,మల్లయ్య, భక్తిశ్రద్ధలతో గణనాథుని పూజలో పాల్గొన్నారు

Edited, Printed, Published & Owned by CH.RAM REDDY Published from CRR publications, D.No.1-144/1, Near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Ranga Reddy Dist.Telangana State and printed at Gayatri Printers, near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Rangareddy Dist,Telangana state.RNI NO:APBIL/2013/50718 Editor CH.RAM REDDY EMAIL: Localguide9999@gmail.com web:www.localguidenews.com,contact:8977761499